ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. HVJ37

★★★★ Telephones : 74212, 74343

ఆంధ్రజ్యోతి

123631

సంపుటి 17 సంచిక 330 | విజయవాడ, జూన్ 5, 1977 ఆదివారం | 10 పేజీలు 40 పైసలు



అంధ విద్యార్థులకు గణితశాస్త్రం

బొంబాయి, జూన్ 4 — అంధ విద్యార్థులకు గణిత శాస్త్రాన్ని బోధించడానికి వీలుగా అంధ విద్యార్థుల జాతీయ సంస్థ ఇటీవల రూపొందించిన "బ్రెయిలీ" గణితశాస్త్ర సంకేతాలను గురించి ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడానికి ఉద్దేశించిన ఒక శిబిరానికి మహారాష్ట్ర విద్యా మంత్రి శ్రీమతి ప్రతిభా పాటిల్ నిన్న దాదర్‌లో ప్రారంభోత్సవం చేశారు.

మనదేశ పరిస్థితులకు అనుగుణంగా ఈ సంకేతాలను రూపొందించడం జరిగింది. దేశంలోని 13 రాష్ట్రాలలోని అంధవిద్యార్థుల పాఠశాలలకు చెందిన 150 మంది ఉపాధ్యాయులు ఈ శిక్షణ శిబిరానికి హాజరయ్యారు. ఈ సంకేతాలను ప్రభుత్వ గుర్తింపు పొందడానికై కృషిచేస్తున్నారు.

గోవా ఎన్నికలలో పాలక పక్షానికి తిరిగి ఆధిక్యత

రాజన్ కేసులో మరి ముగ్గురు పోలీసు అధికారుల అరెస్టు

కోజికోడ్, జూన్ 4 — రాజన్ కేసు సంబంధంగా, పనిచేయకుండా ఉండిన ముగ్గురు పోలీసు అధికారులు, సెంట్రల్ రేంజ్ డి.ఐ.జి. శ్రీ టి. మధుసూదనన్, పోలీసు సూపరింటెండెంట్లు శ్రీ లక్ష్మణ, శ్రీ మురళీకృష్ణదాస్‌లను నేటి ఉదయం అరెస్టుచేశారు.

అరెస్టయిన ఈ పోలీసు అధికారులను తర్వాత, పెరంబ్ర జుడిషియల్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా, అయిన వారిని జూన్ 18 వరకు జుడిషియల్ కస్టడీలో వుంచాలని ఆదేశించారు.

తర్వాత వారిని కోజికోడ్ తీసుకువచ్చి అక్కడి సబ్ జైలులో వుంచారు.

మరి ఇద్దరు పోలీసు ఆఫీసర్లు డి.ఐ.జి. శ్రీ జయరామ్ పడిక్కల్, సిఐ ఇన్స్పెక్టరు పుల్కిక్కోడిన్ నారాయణన్‌లను ఇదివరకే అరెస్టుచేశారు. వారిద్దరు జుడిషియల్ కస్టడీలో వున్నారు.

నిన్న జరిగిన గుర్తింపు పరేడ్‌లో శ్రీ మధుసూదనన్, శ్రీ లక్ష్మణలతోపాటు 200 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గత ఏడాది మార్చి రెండవ తేదీన ఇంజనీరింగ్ విద్యార్థి రాజన్‌ను దారుణంగా హింసించి చంపిన కక్కాయంలోని క్యాంప్ ప్రాంతంలో గల "నిర్బంధశిబిరం"లో వున్న పోలీసు అధికారులను కొందరు పాత్రులు గుర్తించినట్లు తెలుస్తున్నది.

పీఏయిరీ పోలీసు అధికారులను నేడు తెల్లవారుజామున అరెస్టు చేసినట్లు దిన్యాప్తు జరుపుతున్న అధికారులు తెలియజేశారు.

రాజన్ మృతదేహాన్ని ఏమి చేశారనే సమస్యపై ఇంకా దిన్యాప్తు జరుగుతున్నది.

ఉష్ణోగ్రత

విజయవాడ, జూన్ 4—

విజయవాడలో నేటి గరిష్ఠ ఉష్ణోగ్రత 116 డిగ్రీలు.

మొత్తం 30 స్థానాలలో ఎం. జి. పి. కి 15, కాంగ్రెస్‌కు 10, జనతాకు 3 లభ్యం

పనాజీ, జూన్ 4 — గోవా శాసనసభ ఎన్నికలలో మొత్తం 30 స్థానాల పరిధిలోని నేటి మధ్యాహ్నం ప్రకటించగా అధికార మహారాష్ట్రవాది గోమంతక్ పార్టీకి 15 స్థానాలు లభించాయి.

కాంగ్రెస్ పార్టీకి 10 స్థానాలు, జనతా పార్టీకి 3 స్థానాలు, ఇండిపెండెంట్లకు రెండు స్థానాలు లభించాయి.

విజయం సాధించిన ఇండిపెండెంట్లలో రద్దయిన శాసనసభ స్పీకర్ కూడా వున్నారు.

రద్దయిన శాసనసభ స్పీకర్ శ్రీ నారాయణ్ ఫ్యూగ్రో డియుసుంది ఇండిపెండెంటుగా ఎన్నికయ్యారు. డామన్‌మంది కూడా ఒక ఇండిపెండెంట్ ఎన్నికయ్యాడు.

నేటి ఉదయం ఎడు పరిశీలనా ప్రకటించగా నాలుగు స్థానాలు మహారాష్ట్రవాది గోమంతక్ పార్టీకి, మూడు స్థానాలు కాంగ్రెస్‌కు లభించాయి. నేడు ఒక్క స్థానం కూడా జనతా పార్టీకి లభించలేదు.

రద్దయిన శాసన సభ డిప్యూటీ స్పీకర్ ఉత్తమ్ బోడాంకర్ వియోగమ్ నియోజకవర్గం నుంచి తిరిగి ఎన్నికయ్యారు. బెనాలిమ్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఎ.ఎస్.పి. కాంటానో ఎన్నికయ్యారు. కొత్తగా ఏర్పాటు చేసిన కుంబర్జువా నియోజక వర్గంలో ఎం. జి. పి. అభ్యర్థి ఎన్నికయ్యారు.

మార్మగోవా నియోజక వర్గంలో అధికార గోమంతక్ పార్టీ అభ్యర్థిని ఓడించి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ సెకహాంప్సన్ ఎన్నికయ్యారు

26 ఓట్ల మెజారిటి

గురువారం — మహారాష్ట్ర సరిహద్దులో గల డామన్ & యోగనవర్గంలో ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ మకన్‌జీ మోరార్‌జీ భారీ విజయం పొందారు ఈ నియోజకవర్గంలో ఓట్లను తిరిగి లెక్కించిన తరువాత జనతా అభ్యర్థిపై ఆయన 26 ఓట్ల అధిక్యతతో గెల్చినట్లు ప్రకటించారు.

30 స్థానాలు గల గోవా శాసన సభలో యీ ఎన్నికలలో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటి లభించే మాదిరి కనిపించడం లేదు.

శాసనసభ ఎన్నికలలో మహారాష్ట్ర గోమంతక్ పార్టీ ప్రముఖులు యిద్దరు ఓడిపోయారు. వీరిలో ఒకరు అభివృద్ధి శాఖ మంత్రి అత్యుత్కటస్‌గాలెకర్, ఆయన పాలే నియోజక వర్గానికి 14 సంవత్సరాలుగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఎం. జి. పి. ఉపాధ్యక్షుడు శ్రీ రఘు వీర్ అంద్రే నియోజకవర్గంలో ఓడిపోయారు. వీరిద్దరు కాంగ్రెసు అభ్యర్థుల చేతులో పరాజయం పొందారు.

ప్రతిష్ఠాకరమైన పటారీ నియోజక వర్గంలో ఎం. జి. పి. అభ్యర్థి ఓడిపోయాడు. ఎం. జి. పి. నుంచి రాజీనామా చేసిన మాజీ మంత్రి శ్రీ ప్రతాపసింగ్ రాణే కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేసి విజయం పొందారు.

బిచోలిమ్ నియోజకవర్గంలో గోవా ముఖ్యమంత్రి, ఎం. జి. పి. అధ్యక్షురాలు శ్రీమతి శశికళా కాకోడ్కర్ తమ సమీప కాంగ్రెస్ అభ్యర్థిపై మూడు వేలకుపైగా ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

పనాజీలో ప్రముఖ స్వాతంత్ర్యయోధుడు శ్రీ మాధవీర్ జనతాపార్టీ అభ్యర్థిగా పోటీచేసి ఎం.జి.పి పై విజయం సాధించారు.

శాసనసభకు ఎన్నికైన ఇండిపెండెంట్లలో ఒకరైన రద్దయిన శాసనసభ స్పీకర్ శ్రీ నారాయణ్ ఫ్యూగ్రో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో ఎన్నికైనారు.

రద్దయిన శాసనసభలో ఎం. జి. పి. కి 18 స్థానాలుండేవి.

పోయినసారి ఎన్నికలలో కాంగ్రెస్ ఒక స్థానం మాత్రమే గెల్చుకున్నది. అయితే యునైటెడ్ గోవన్స్ పార్టీలో ఒక ప్రముఖ విభాగం కాంగ్రెస్‌లో విలీనం కావడంవల్ల ఈసారి కాంగ్రెస్‌కు ఎక్కువ స్థానాలు లభించినట్లు భావిస్తున్నారు.

పోయినసారి ఎన్నికలలో యునైటెడ్ గోవన్స్ పార్టీ 10 స్థానాలను గెల్చుకున్నది.

చంద్రశేఖర్ వ్యాఖ్య

కలకత్తా, జూన్ 4 — గోవా శాసనసభలో జనతా పార్టీకి ఎక్కువ సీట్లు రాకపోవడంపై జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ వ్యాఖ్యానిస్తూ దీని ప్రభావం ఇతర రాష్ట్రాలపై వుండదని, లోక్‌సభ ఎన్నికలలో విజయం పొందినట్లుగానే శాసనసభ ఎన్నికలలో కూడా తమ పార్టీ విజయం పొందగలదని అన్నారు.

గోవాలో గల ప్రత్యేక ప్రాంతీయ సమస్యలు ఈ ఎన్నికలలో ప్రధాన పాత్ర వహించాయని అయన అన్నారు.

లోకంతీరు

"ఈ రోజు నేనే కారు నడిపాను!"

"లేదండి, డ్రైవరు సీటులో కూర్చున్నారు. అంతే!"

ఏడవ తరగతి విద్యార్థులకు వచ్చే 20 నుంచి కామన్ పరీక్షలు

ఏప్రిల్‌లో హాజరుకాని వారికి మరొక అవకాశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ జూన్ 4 — అనారోగ్యం కాని, లేక ఇతర కారణాలవల్ల కాని గత ఏప్రిల్ మాసంలో జరిగిన ఏడవ తరగతి కామన్ పరీక్షలకు హాజరుకాని అభ్యర్థులకు ఈ నెలలో తిరిగి పరీక్షలు జరుగుతాయి. పరీక్షలు వచ్చే ఇరవై తేదీ నుంచి జరుగుతాయి.

మొత్తం పరీక్షలకు కాక, లేక ఒకటి, రెండు పేపర్లకు హాజరుకాని అభ్యర్థులు (రెగ్యులర్). అనారోగ్యం, తదితర కారణాల వల్ల ఒకటి లేదా అంతకంటె ఎక్కువ పేపర్లకు, లేదా మొత్తం పరీక్షలకు హాజరుకాని ప్రయివేట్ అభ్యర్థులు తిరిగి జూన్‌లో పరీక్షలు వ్రాయడానికి అర్హులు.

పైన పేర్కొన్న కారణాలుకాక ఇతర కారణాలవల్ల ఏ ప్రయివేట్ అభ్యర్థియైన ఏప్రిల్‌లో జరిగిన పరీక్షలకు హాజరుకాక పోయినట్లయితే జూన్‌లో జరిగే పరీక్షలకు అతను అనర్హుడు.

ఇతర వివరాలకు అభ్యర్థులు ఆయా జిల్లాల విద్యా శాఖాధికారులను సంప్రతించవచ్చు.

అమెరికాపై సోవియెట్ యూనియన్ తీవ్ర విమర్శ

మాస్కో, జూన్ 4— సోవియట్ యూనియన్‌లో అరెస్టయిన యూదు శ్రీ అంటోలీ స్కారాన్‌స్కీ విషయమై అమెరికా ప్రభుత్వం వెలిబుచ్చిన ఆందోళన సోవియెట్ ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోవడమేనని సోవియెట్ యూనియన్ నిన్న విమర్శించింది.

కొత్త సోవియెట్ రాజ్యాంగంలో కార్మిక వర్గ నియంతృత్వానికి స్వస్తి

మాస్కో, జూన్ 4 — వర్గాలు అంతరించడంతో, శ్రామికవర్గ నియంతృత్వ దశను అధిగమించి యావత్ప్రజానీక సోషలిస్టు రాజ్యవ్యవస్థ ఎర్పాటుకు సోవియెట్ నూతన రాజ్యాంగం మసాయిదా శాసన ప్రాతినిధికను కల్పిస్తున్నది.

ఈ నూతన రాజ్యాంగం జాతీయ జీవనం సకల రంగాలలో, కమ్యూనిస్టుపార్టీ మార్గదర్శకత్వానికి ఇతోధిక ప్రాముఖ్యం ఇస్తున్నది. పౌరుల హక్కులను విస్తృతపరిచే విధానాన్నికూడా అది స్థిరంగా, అవిచ్ఛిన్నంగా కొనసాగడానికి రాజ్యాంగంలోని ప్రాతినిధికను కల్పించడం జరిగింది.

అయితే, ఈ ముసాయిదాలో రాజ్యవ్యవస్థ స్వరూపాన్ని వివరించే అంశాలు లేవు. పార్టీ పోలిట్‌బ్యూరో నుంచి రాజ్యాధినేత హోదాలో వున్న బొరిస్ గోర్బచెవ్ తొలగించడానికి దీనికి సంబంధం వుంటవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు. నూతన ముసాయిదాలో కొన్ని సంబంధాలు అయన వ్యతిరేకించినట్లు భావించడం జరుగుతున్నది. నూతన ముసాయిదాను ఆమోదించిన పార్టీ కేంద్ర కమిటీ సమావేశంలో నే. పోలిట్ బ్యూరోనుంచి బోరిస్ గోర్బచెవ్ తొలగించినట్లు ప్రకటించడం జరిగింది.

రాజ్యాంగం ముసాయిదా వంగ్రహపాఠాన్ని మాత్రమే ప్రకటించారు.

వచ్చే అక్టోబరులో సుప్రీమ్ సోవియెట్ దానిని ఆమోదించేవరకు జాతీయ స్థాయిలో దానిపై చర్చ జరుగుతుంది.

యావత్ప్రజా రాజ్యవ్యవస్థ సర్వస్వ మాత్రానికి అనుగుణంగా, ప్రస్తుతం, శ్రామిక వర్గ పార్టీగావున్న కమ్యూనిస్టుపార్టీ యావత్ప్రజల పార్టీ అయింది. జాతీయ ప్రాతినిధికపై కమ్యూనిజానికి పెరుగుతున్న మద్దతుతో అన్నిరంగాలలో జరిగే కృషికి కమ్యూనిస్టుపార్టీ మార్గదర్శకత్వం వహిస్తుంది. పార్టీకిగల ఈ పాత్రనే రాజ్యాంగంలో నిర్వచించడం జరిగింది.

ఈ ముసాయిదా రూపొందించడానికి 20 సంవత్సరాలు పట్టింది. దీనిలో ఉపక్రమణిక కాక, రెండు అధ్యాయాలు వున్నాయి. దీనిలో 173 క్లాజులున్నాయి. 1936లో స్టాలిన్ హయాములో రూపొందిన ప్రస్తుతదాకా అమలులో వున్న రాజ్యాంగంలో 13, అధ్యాయాలు 146 క్లాజులున్నాయి.

ఈ ముసాయిదా ఉపనోపాది హక్కులు, పనిచేసే హక్కు, వృత్తిని నెన్నుకొనే స్వేచ్ఛను, పేదరికం హక్కును, విద్యాభ్యాసం, ఆరోగ్య పరిరక్షణకు హక్కులను పేర్కొనడమే కాక వ్యక్తిగత ఆస్తికి కూడా హక్కు కల్పిస్తున్నది.

దానుకొన్న ఇల్లు, ఇల్లు, ఇంటి అవరణ స్థలం, గృహోపకరణాలు, ప్రభుత్వ సమస్థి వ్యవసాయ క్షేత్రాలు కేటాయించిన టూమి వ్యక్తి గత ఆస్తిగా పరిగణింపబడుతుంది. దానికి వారసత్వ హక్కు కూడా కల్పించాడు.

సొంత ఇల్లును కలిగి వుండడం సోవియెట్ పౌరుని హక్కుగా ముసాయిదా పేర్కొంటుంది.

వ్యక్తికి అతని ఇంటికి రక్షణ. వాక్స్వాతంత్ర్యం, పత్రికా స్వాతంత్ర్యం, సభా స్వాతంత్ర్యం, పీఠంలో ప్రదర్శనలు, ఊరేగింపులు జరుపుకొనే స్వేచ్ఛను ఈ ముసాయిదా పౌరులకు సంక్రమింపచేస్తున్నది. మత స్వాతంత్ర్యాన్ని కూడా ఇది ప్రసాదిస్తున్నది.

ఈ ముసాయిదా తొలిసారిగా, సోవియెట్ పౌరులకి, వివిధ ప్రభుత్వ సంస్థలకు సూచనలు చేయడానికి, ఫిర్యాదు చేయడానికి హక్కును, పౌర హక్కులను అర్హులనుంది. అధికారులు చేసే అక్రమ చర్యలపై వ్యాయస్థానానికి అపీలు చేసుకొనే హక్కును ప్రసాదించింది.

ప్రముఖ పుట్బాల్ క్రీడాకారుడు శ్రీ శేఖవన్ వాయిరీ కొలది రోజులపాటు అస్వస్థతగా వున్న తర్వాత జూన్ 3 మూడవ తేదీన మరణించినట్లు కోజికోడ్ వార్త.

జూన్ 14 నుంచి యు.పి. ఎన్నికల ఫలితాలు

లక్నో, జూన్ 4— యు. పి. అసెంబ్లీ ఎన్నికల పరిణామాలు రాష్ట్రంలో రెండవ రోజు పోలింగ్ పూర్తయిన తర్వాత ఎన్నికల పరిణామాలు వెలువడడం ప్రారంభమవుతుంది.

14 వ తేదీ ఉదయం 63 విధాన సభ నియోజకవర్గాలలో ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. ఆ రోజు పోలింగ్ పూర్తయిన తర్వాత ఎన్నికల పరిణామాలు వెలువడడం ప్రారంభమవుతుంది.

ఆ మరుసటి రోజు అనగా 15 వ తేదీన పరిణామాలు పెద్ద సంఖ్యలో వెలువడతాయి. ఆ రోజున 29 జిల్లాలలోని 296 స్థానాలలో ఓట్లులెక్కింపు పూర్తిగాను, 14 జిల్లాలలో పాక్షికంగాను పూర్తవుతుంది.

దిదిహల్, అనూస్య నియోజక వర్గాలు మినహా, మిగిలిన 64 నియోజక వర్గాల పరిణామాలు జూన్ 16న ప్రకటిస్తారు. వీటితో మొత్తం రాష్ట్రంలోని పరిణామాలు తెలిసిపోతాయి.

జె.పి. జైలుజీవితంపై మరాఠీలో నాటకం

బొంబాయి, జూన్ 4— జైలులో వుండగా శ్రీ జయప్రకాశ్ నారాయణ్ వ్రాసిన డైరీ ఆధారంగా ఈ ఏడాది జూలైలో బొంబాయిలో మరాఠీ నాటకాన్ని ప్రదర్శిస్తారు.

ప్వాగత్ అనే పేరుగల ఈ నాటకం అత్యయికస్థితి కాలంలో శ్రీ జయప్రకాశ్ నారాయణ్ అనుభవించిన జైలు జీవితం ప్రాతిపదికగా రూపొందించారు.

ఈ ప్రయత్నానికి జె. పి. తన ఆశీస్సులను నాటకం నిర్వాహకులకు తెలియజేశారు.

ప్రభుత్వంలో పొదుపు నిర్ణయంవల్ల సిబ్బంది తొలగింపు జరగదు : ప్రధాని స్పష్టీకరణ

మదురై, జూన్ 4—ప్రభుత్వ శాఖలలో పొదుపు తగ్గించాలని ప్రభుత్వం చేసిన నిర్ణయంవల్ల సిబ్బందిని తగ్గించడం జరగదని ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు స్పష్టం చేశారు.

కీర్తిశేషులు శ్రీ కామరాజ్ జన్మస్థలమైన విరుదునగర్‌లో జనతా పార్టీ ఎన్నికల సభలో ప్రధాని ప్రసంగిస్తూ కొత్తగా ఎర్పడే పాలనను మటుకు భర్తీచేయడం జరగదని పేర్కొన్నారు.

ప్రభుత్వ శాఖలలో పొదుపు చేయాలన్న నిర్ణయానికి ప్రతిపక్షాలు వ్యతిరేకత చెబుతున్నందుకు అయిన విమర్శించారు. ప్రభుత్వం నిర్ణయించిన తగ్గించడానికి కొందరిని ఉద్యోగాల నుంచి తొలగించబోతున్నట్లు పత్రికలు ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నారని ప్రధాని విమర్శించారు.

ఉద్యోగావకాశాలను ప్రభుత్వం పెంపొందించగలదని అయన చెబుతూ, ప్రజలు ప్రయోజనకారిగా వుద్యోగాలలో నియుక్తులయ్యేట్లు ప్రభుత్వం శ్రద్ధ వహిస్తుందని పేర్కొన్నారు.

తన అప్త సహచరుడైన కామరాజ్ జన్మస్థలానికి వచ్చినందుకు ఎనలేంతో ఆనందంగా వున్నదని శ్రీమొరార్జీ చెబుతూ, శ్రీ కామరాజ్ తమ జీవితాంతం పేదలకు మిత్రుడుగా వుండి పేదలకు సేవచేశారని కొనియాడారు.

శ్రీ కామరాజ్ నిజమైన కాంగ్రెసువాది అని శ్రీ దేశాయ్ చెబుతూ, జనతా పార్టీ ఇప్పుడు దేశంలో తిరిగి గాంధి సిద్ధాంతాలను అనుసరించడానికి కృషిచేస్తున్నదని అన్నారు. గడిచిన అరేడు సంవత్సరాల కాంగ్రెసు పరిపాలనలో దేశం దారుణంగా నష్టపోయిందనీ, ఇప్పుడు తిరిగి దేశంలో గాంధేయ పద్ధతులు అమలు జరపవలసి వచ్చిందని ప్రధాని అన్నారు.

కాంగ్రెస్ పరిపాలనలో పేదరికం మటుకు ప్రజాస్వామ్యం అమలులో వుండేదనీ, ఒక వ్యక్తి పూటకూలిగా పెరిగిపోవడం, దేశంలో ఉత్పత్తి తగ్గడం రెండు పెరగడం జరిగిందని ప్రధాని పేర్కొన్నారు.

కాంగ్రెస్ పరిపాలనలో దేశంలో 70 శాతం ప్రజలు దినదినానికి పేదరికానికి పోగా, 30 శాతం ప్రజలు ఐశ్వర్యవంతులు సంపన్నులుగా వర్ధిల్లారని ప్రధాని తన ప్రసంగంలో అన్నారు

దేశ ప్రజలలో అసమానతను తొలగించడానికి జనతా ప్రభుత్వం కృషిచేస్తుందనీ, దానికై దిగువ స్థాయి ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచడానికి, సాంఘిక వ్యవస్థలో మార్పులు చేయడానికి కృషి జరుగుతుందని ప్రధాని వివరించారు.

గ్రామీణ ప్రజలకు పూర్తి ఉపాధి సౌకర్యాలను కల్పించాలని, వారు పట్టణాలకు తరలి వెళ్ళకుండా చేయాలని తమ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ప్రధాని పేర్కొన్నారు.

బహిరంగ సభ తరువాత శ్రీ దేశాయ్ కామరాజ్ గృహానికి వెళ్ళారు. కామరాజ్ స్మృతి చిహ్నంగా అ గృహాన్ని తొలగిస్తే ఒక మ్యూజియంగా మార్చారు.

కనీస వేతనం, బోనసు సమస్యల పరిష్కారానికి వ్యవధి అవసరం

శ్రీ జార్జి ఫెర్నాండెజ్ వివరణ

న్యూఢిల్లీ, జూన్ 4 — కనీస వేతనాలు, బోనస్ సమస్యలు పరిష్కరించడానికి ఎక్కడకక్కడ వివరాలు చేసిన మొత్తాలు తిరిగి చెల్లించడం సమస్యలు వాస్తవికమైన, ఆమోదయోగ్యమైన పరిష్కార రూపాలు కనుగొనడానికై ప్రభుత్వానికి కొంత వ్యవధి ఇచ్చి ప్రజాస్వామ్యంగా వుండవలసిందిగా కేంద్ర కమ్యూనికేషన్ శాఖ మంత్రి శ్రీ జార్జ్ ఫెర్నాండెజ్ శ్రామిక వర్గానికి విజ్ఞప్తిచేశారు.

శ్రీ ఫెర్నాండెజ్ మొన్న ఇక్కడి ఒక పత్రికల సమావేశంలో ప్రసంగిస్తూ పర్సంటి రిపోర్ట్ ఎక్కడకక్కడ వసూలు చేసిన మొత్తాలను ఇంతకుముందు అధికారంలో వున్న ప్రభుత్వం రిజర్వేషన్లకిలో దీనిపై చర్చ జరిపి పరిష్కరించాలని అన్నారు ఈ విషయమై కార్మిక సంఘాల నాయకులతోను, ఉద్యోగుల ప్రతినిధులతోను సమగ్రమైన చర్చలు జరిపిన అనంతరం ప్రభుత్వం నిర్ణయం తీసుకొనడం జరుగుతుందని అయన అన్నారు.

శ్రీశైలం, విజయవాడ విద్యుత్ కేంద్రాలకు అదనపు నిధులు

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 4 — విజయవాడ, శ్రీశైలం విద్యుత్కేంద్రాల నిర్మాణాన్ని త్వరితం చేయడానికి గాను ప్రస్తుత సంవత్సరంలో వాటికి అదనపు నిధులు లభించనున్నాయి.

బడ్జెట్‌లో కేటాయించిన విధంగా కాక శ్రీశైలం జలవిద్యుత్కేంద్రానికి నలభయి కోట్ల రూపాయలను కేటాయించారు. ఈ కేంద్రానికి బడ్జెట్‌లో కేటాయించిన మొత్తం 32 కోట్ల రూపాయలు మాత్రమే. దాని ఆలేమియా బుణసహాయం చేస్తున్న రష్యా ఈ అదనపు కేటాయింపు సాధ్యపరిచింది.

విజయవాడ థర్మల్ విద్యుత్కేంద్రానికి నలభై కోట్ల రూపాయలు కేటాయించారు. ఈ ప్రాజెక్టుకు బడ్జెట్‌లో కేటాయించిన మొత్తం ముప్పై కోట్ల రూపాయలు మాత్రమే.

విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ టి. రాజారావు ఈ విషయాన్ని నే డిక్కడ పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

శ్రీశైలం జల విద్యుత్కేంద్రంలో మొదటి విభాగం 1979 అక్టోబర్ మాసంలో ఉత్పత్తి ప్రారంభిస్తుందని, విజయవాడ థర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రం మొదటి విభాగం 1978 డిసెంబర్‌లో ప్రారంభమవుతుందని శ్రీ రాజారావు వివరించారు.

కేంద్ర విద్యుచ్ఛక్తిశాఖమంత్రితో తాను ఢిల్లీలో జరిపిన చర్చల గురించి మంత్రి ప్రస్తావిస్తూ, నాటి ఆలేమియా చేసే 90 కోట్ల రూపాయల సహాయం మొత్తాన్ని శ్రీశైలం, నాగార్జున సాగర్ విద్యుత్కేంద్రాలకు సమానంగా పంచవలసిందిగా తాను కేంద్ర లోక్‌సభ మంత్రికి, ప్రణాళికా సంఘం అధికారులకు విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు.

విజయవాడ థర్మల్ స్టేషన్ నిర్మాణంలో పురోగతి గురించి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, దాదాపు ఇదివరకే జరిగిందని అదనపు నిధులు కేటాయిస్తున్నందున అక్కడ నిర్మాణ కార్యక్రమం మరింత చురుకుగా జరగగలదని అయన చెప్పారు.

COLLEGE OF TECHNOLOGY & ENGINEERING
Behind Modern Cafe, Governorpet, VIJAYAWADA. 2

110, S D. Road, Paradise X Roads, SECUNDERABAD. 3

Opp II Town Police Stn. Daba Gardens VISAKHAPATNAM. 4

ఈ దిగువ ఇంజనీరింగ్ డిప్లమాలకు మరియు డిగ్రీలకు

ఉద్యోగులకు, నిరుద్యోగులకు, Postal/Personal శిక్షణ పొందుటకు బాలబాలికలకు ప్రవేశము కలదు.

ప్రాస్పెక్టస్ వెల రు. 4/- నగదు లేక M. O. ద్వారా

1. A. M. I. E. :- స్టూడెంటుషిప్, సెక్షన్ 'A', & 'B'
2. A.M.I.E T.E. (ఎలక్ట్రానిక్స్):- స్టూడెంట్‌షిప్, సెక్షన్ 'A' & 'B'
3. A.M.Ae.S.I. (ఏరోనాటికల్):- స్టూడెంట్‌షిప్, సెక్షన్ 'A' & 'B'
4. A.M.I.I.ChemE. (కెమికల్)

ఈ కైకోర్సులన్ని B. E. డిగ్రీకి సమానము.

5. A. M. I. A. E. (ఆటోమొబైల్):- స్టూడెంట్‌షిప్, సెక్షన్ 'A' & 'B'
6. L.C.E., L.M.E., L.E.E & L.E.C.E. :- (ఎన్‌ట్రన్స్ & ఫైనల్)
7. A. M. I. M. I (మోటార్ ఇండస్ట్రీ)

ప్రవేశ అర్హత:- మెట్రిక్, ఇంటర్‌మీడియట్, బి. యస్ సి.

ఇంజనీరింగ్ డిప్లొమా, మెట్రిక్ కానివారు దిగువ కోర్సులకు అర్హులు.

8. Automobile Mechanic 9. Refrigeration & Air-Conditioning 10. Draughtsman 11. I.T.I. Standard (a) ఆటోసర్వీసింగ్ (b) కార్పెంటరీ (c) వెల్డింగ్ (d) ఎంట్రిక్ వైరింగ్

సౌకర్యములు:- ఉదయం/సాయంకాలం తరగతులు హాస్టల్ వసతి.

ఆఫీసు వేళలు: 9 A.M. to 2 P.M. & 5 P.M. to 8 P.M.
ఆదివారము: 9 A.M. to 2 P.M.

గమనిక : ప్రవేశమునకు చివరి తేదీ : 10-6-1977

ప్రిన్సిపాల్

సింగరేణి కార్మిక సంఘం
కమ్యూనిస్టు అప్‌లిఫ్ట్‌మెంట్ అసోసియేషన్
(తెలంగాణా ఏరియా) రిజిస్టర్డ్. పి. ఓ. రామవరం
కొత్తగూడెం తాలూకా—ఖమ్మం జిల్లా

ఈ సంఘం 1965లో స్థాపించబడి 1977లో రిజిస్టరు చేయబడినది.

ఈ క్రింద వారు కార్యనిర్వాహకవర్గంగా ఎన్నికయినారు — శ్రీ కుడుపూడి సూర్యనారాయణ, అధ్యక్షులు, శ్రీ కటా వెంకన్న, శ్రీ రెడ్డి శ్రీరాములు, ఉపాధ్యక్షులు, శ్రీ వానంజెట్టి దుర్గారావు, ప్రధాన కార్యదర్శి, శ్రీ గుర్రాల రామకృష్ణ, శ్రీ అక్కరంజెట్టి వేంకటస్వామి, సహాయ కార్యదర్శులు, శ్రీ కడలి తాతారావు, శ్రీ గుర్రాల జనార్దనరావు, అర్గనైజింగ్ కార్యదర్శులు, శ్రీ కడలి పళ్ళంజెట్టి, కోశాధికారి, శ్రీ దొంగ వెంకటరావు, సహాయకుడు.

శ్రీయుతులు కొప్పుశెట్టి వెంకటరత్నం, కడలి భూషణం, గుత్తల రంగనాయకులు, రాయుడు పళ్ళంజెట్టి, కొప్పుశెట్టి చినవీరంజెట్టి, వనపర్తి నరసింహమూర్తి, గుర్రాల సుబ్బారావు, దూనబోయిన కాశయ్య, పైరిశెట్టి వెంకటరెడ్డి, దొక్కా ప్రభాకరం, దొక్కా సత్యం, బండారు వెంకటేశ్వరరావు, గుత్తుల రామస్వామి, ముసిన సూరన్న, గుత్తుల ఆదినారాయణ, దొమ్మేటి వీరంజెట్టి, దొంగ వెంకటరత్నం, దొక్కా పిచ్చయ్య, వనపర్తి సాహెబ్, ఎలిపెల భూషణం, రాయుడు శ్రీరామమూర్తి, పెద్దెట్టి సత్యనారాయణ, కడలి రాంబాబు, పిత్తుగ వెంకన్న, పిత్తనాల తాతారావు, గుర్రాల అనందరావు, కంకణాల వెంకన్న, గుత్తుల సూర్యనారాయణ, కుడుపూడి పుల్లంజెట్టి కార్యనిర్వాహక సభ్యులు.

తెలుగు చలన చిత్ర పత్రికా రచయితలు
పంచలింగం!
శ్రీనివాస్
ఎడిటర్ మిళితమైన పత్రికా రచయితలు
జూన్ పంచికలు
నైజాం నాటకవిదానాయకులు
కుమారి జయలలిత
నాటకాలు తమిళ తిరుపతి
నాటకాలు తెలుగు అజాతశత్రు
నాటకాలు తెలుగు ఆదిత్య
నాటకాలు తెలుగు ఆదిత్య
నాటకాలు తెలుగు ఆదిత్య

ఆంధ్రజ్యోతి

"తమసోమాజ్యోతిర్గమయ"

సోవియెట్ రాజ్యాంగం

వచ్చే అక్టోబరు నాటికి సోవియెట్ యూనియన్ అవతరించి అరవై ఏళ్లు కాబోతున్నది. ఈ చారిత్రక ఘట్టానికి చిహ్నంగా ఆనాటికి సోవియెట్ ప్రజలు ఒక నూతన రాజ్యాంగాన్ని ఆమోదించబోతున్నారు.

సోవియెట్ యూనియన్‌లో ఇప్పుడు అమలులోవున్న రాజ్యాంగం 1936 లో స్టాలిన్ రూపొందించి ప్రవేశపెట్టినట్టిది. 1953 లో స్టాలిన్ మరణం తర్వాత సోవియెట్ యూనియన్ సిద్ధాంతపరంగా, పథకాల రీత్యా చాలా దూరం ప్రయాణించింది. ముఖ్యంగా అది స్టాలినిజమ్‌ను భూస్థాపితం చేసింది. ప్రస్తుతం వెల్లడైన కొద్ది వివరాలనుబట్టి సోవియెట్ నూతన రాజ్యాంగం ఈ మార్పులను ప్రతిబింబించే విధంగా రూపొందినట్టు భావించవచ్చు.

నూతన రాజ్యాంగంలో కొట్టవచ్చేట్టు కానవచ్చే ముఖ్యమైన ఒక మార్పు కార్మిక వర్గ నియంత్రిత్వం రద్దు. ఈ మార్పు సోవియెట్ యూనియన్ చరిత్రలో ఒక కీలక ఘట్టాన్ని సూచిస్తున్నది.

మార్క్స్, ఎంగెల్స్ 130 ఏళ్ళనాడు ప్రకటించిన కమ్యూనిస్టు మ్యానిఫెస్టోలో వారు కార్మికవర్గ నియంత్రిత్వాన్ని ప్రస్తావించారు. కమ్యూనిస్టు సమాజంలో వర్గాలుండవు అయితే అట్టి వర్గరహిత సమాజంపైన ఆసక్తి కలిగినది ఒక్క కార్మిక వర్గమే. అందువల్ల, కమ్యూనిజం క్రింద వర్గరహిత సమాజ స్థాపన జరిగేలోగా, అందుకు ముఖ్యమైన పరిణామ దశగా కార్మికవర్గ నియంత్రిత్వం ఏర్పడాలని మార్క్స్, ఎంగెల్స్ ప్రవచించారు.

ఇది మొత్తం ప్రపంచంలో కమ్యూనిస్టులందరికీ వేదవాక్యంవలె శిరోధార్యమైన ప్రవచనం. దీనికి ఇప్పుడు సోవియెట్ యూనియన్ వ్యస్తిచెప్పబోతున్నది. నిజానికి ఇంతకు ముందే ఎక్కువ యూరప్‌లోని ఫ్రాన్సు, ఇటలీ మొదలైన దేశాల కమ్యూనిస్టు పార్టీలు కార్మికవర్గ నియంత్రత్వ సిద్ధాంతాన్ని పరిత్యజించాయి. అయితే, ఇందుకు కారణం ఆ సిద్ధాంతం ఆయా కమ్యూనిస్టు పార్టీలు పనిచేస్తున్న ప్రజాస్వామిక వాతావరణానికి విరుద్ధంగా వుండడం. కాగా, సోవియెట్ యూనియన్ అలా కాదు. తమ సమాజం ఆరవై ఏళ్ళ తర్వాత నేడు సోషలిస్టు దశనుంచి కమ్యూనిస్టు సమాజం దిశగా, వర్గరహిత సమాజ స్థాపన వైపుగా ఒక పెద్ద అంగ వేయడానికి సర్వసన్నద్ధంగా వున్నదన్న అభిప్రాయానికి సోవియెట్ అధినేతలు వచ్చారు. అందువల్ల కార్మికవర్గ నియంత్రిత్వంతో మరి ప్రమేయంలేదని భావించి ఇకపై తమ ప్రభుత్వం మొత్తం ప్రజలందరికీ చెందినదిగా వుంటుందన్న విషయాన్ని వారు తమ కొత్త రాజ్యాంగంలో పొందుపరచారు. ఇది చాలా ముఖ్యమైన మార్పు అనడంలో సందేహం లేదు.

అయితే, ఈ మార్పువల్ల సోవియెట్ సమాజంలో ఆచరణరీత్యా ఎటువంటి మార్పులు రానున్నాయి? సోవియెట్ ప్రజలకు ఇప్పటికంటె స్వేచ్ఛాయుతమైన జీవనం లభించనున్నదా? ఒక రాజ్యాంగం ఎంత అభ్యుదయ ప్రాతిపదిక కలిగినదైనా కావచ్చు. కాని, ఆచరణలో అది ఎందుకు కొరగానిదిగా మిగిలిపోవచ్చు. ఉదాహరణకు, స్టాలిన్ కాలంలో సోవియెట్ యూనియన్‌లో కార్మికవర్గ నియంత్రిత్వం ఏకవ్యక్తి నియంత్రిత్వంగా పరిణమించి సోవియెట్ ప్రజలు ఎన్నో ఇడుములకు లోనైనారు. స్టాలిన్ తర్వాత సోవియెట్ ప్రభుత్వం కొంత లిబరల్ వాదాన్ని సంతరించుకున్న మాట నిజమే అయినా, అధికారం ఒక వ్యక్తి చేతిలో బయలు కొందరు వ్యక్తుల చేతిలో కేంద్రీకృతం అయ్యే వుంటున్నది. అసమ్మతి పట్ల ప్రభుత్వపు అసహనం పూర్వమంత రాక్షసంగా లేకపోయినా, మొత్తంపై తీవ్రంగానే కొనసాగుతున్నది. ఇందుకు ప్రసిద్ధమైన ఉదాహరణ సఖారోవ్ ప్రభృతుల ఉదంతం.

ఈ పరిస్థితిలో కొత్త రాజ్యాంగం పెద్దగా మార్పు తీసుకురానున్నట్టు భావించలేము. కొత్త రాజ్యాంగంలో ప్రజలకు వాక్స్వాతంత్ర్యం, పత్రికా స్వాతంత్ర్యం, సమావేశ స్వాతంత్ర్యం మొదలైన వాటిని ప్రసాదించినమాట నిజమే. కాని ఈ హక్కులలో వేటిని ప్రజలు తమ దేశంలోని సాంఘిక వ్యవస్థకు వ్యతిరేకంగా వినియోగించుకో గూడదని రాజ్యాంగం నిర్దేశిస్తున్నది. అంటే పైన పేర్కొన్న స్వాతంత్ర్యాలను ఒక చేతితో ఇచ్చి మరొక చేతితో లాగివేసుకున్నట్టే! అవతున్నది. అదే విధంగా కమ్యూనిస్టుపార్టీ ఇదివరకువలెనే అన్ని విషయాలలోను ప్రధాన పాత్ర వహిస్తుందని కూడా కొత్త రాజ్యాంగం నిర్దేశిస్తున్నది.

పాత రాజ్యాంగంలోవలె కొత్త రాజ్యాంగంలో కూడా ఇటువంటి కొన్ని పరిమితులున్నప్పటికి, మొత్తంపై సోవియెట్ సమాజం, ఒకనాటి భయంకర నియంత్రిత్వంతో పోల్చితే – ఇప్పుడు లిబరలిజంవైపు పురోగమిస్తున్నదనే చెప్పాలి. కాలం గడుస్తున్నకొద్దీ అది తన ప్రజలకు మరింతగా ప్రజాస్వామిక స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను నిర్భయంగా, నిస్సంకోచంగా ప్రసాదించగల స్థితిని అందుకోగలదని కూడా ఆశించవచ్చు.

నివాస పరిసరాల పారిశుద్ధ్య పరిరక్షణావశ్యకత

(నేడు ప్రపంచంలో పరిసరాల పరిరక్షణ దినోత్సవంగా జరిగజేయబడుతున్న సందర్భంగా ఈ వ్యాసాన్ని ప్రచురిస్తున్నాము — ఎడిటర్)

నేటి జూన్ 5 వ తేదీ – ప్రపంచమంతటా పరిసరాల దినంగా జరిగజేయబడుతున్నది.

అభివృద్ధి చెందిన దేశాలలో ముఖ్యంగా పట్టణాలలో, పారిశ్రామిక రేగు దాడివల్ల మోటారు వాహనాలు పెరగడం వల్ల, పరిసరాలలోని వాతావరణం దాగా కలుషితమై మానవ, మృగ, వృక్షజాతులకు తీవ్ర నష్టం కలుగుతున్నది. ఇది ఒక సమస్యగా తయారై దీని పరిష్కారానికి అనేక పరిశోధనలు జరుపుతున్నారు.

మన దేశంలో కూడా నాగపూర్‌లో "నీరీ" NEERI (National Environmental Engineering Institute) జాతీయ పరిసరాల పరిశోధన సంస్థ తీవ్ర కృషిచేస్తున్నది. అయితే ఆ కృషి పరిణామం, వారి సూచనలు మన రాష్ట్ర లేక పట్టణాలలో అధికారుల దృష్టికి రావడం లేదు. పరిసరాల వాతావరణ కాలుష్యం గురించి ఎవరూ పెద్దగా పట్టించుకున్నట్టు కనిపించదు.

పురాతన పంథా పట్టాలు, అందులో పారిశ్రామికవాదులు, పరిశ్రమలోకలకలదారులు, పార్కుల ఏర్పాటు మొదలైన వాటికి సంబంధించిన విషయాలు పరిసరి వాతావరణ కలుషిత నివారణ కోసం ఏర్పరచబడినవి అయినప్పటికీ మన అధికారులు తమ పదవులను, అధికారాలను దుర్వినియోగం చేస్తూ పరిసరాలవాతావరణం కలుషితానికి ఎలా దోహదం చేస్తున్నారో, ఒక్కసారి వాడ ఎ. దొన్నా గమనిస్తే తెలుస్తుంది.

పట్టణాలలో పార్కులు, మానవ శరీరంలో ఊపిరితిత్తుల వంటివి. చెట్లు వాతావరణంలోని కాలుష్యాన్ని ఎవిధంగా తీసివేస్తాయో అందరికి తెలుసు.

1) విజయవాడలో పైపర్ సర్వీస్ వారి ఆఫీసు (శ్రీ రంగారావు ప్రాంతం) ఎదురుగా పార్కు కోసంకన తీర్మానం ద్వారా ప్రత్యేకించబడిన స్థలంలో పోలీస్ కంట్రోల్ రూమ్ కట్టబడుతున్నది. దీనికి పురపాలకసంఘం అనుమతికూడా తీసుకోలేదు.

2) రద్దీపార్కుగా పేరొందిన కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు పార్కులో ఎంతో ముఖ్యమైన స్థలంలో పోలీసు గెస్టుహౌస్ నిర్మింపబడింది. దీనికి కూడా మునిసిపాలిటీ అనుమతి ప్రభుత్వం తీసుకోలేదు.

3) అదే పార్కులో రోటరీక్లబ్ ఇంకా అనేక సంస్థలకు స్థలం ఇవ్వబడింది. అద్భుతపరకాత్తు, పార్కుగావున్న కొద్దిస్థలాన్ని రోటరీ క్లబ్‌వాడు చక్కగా వాడుగా వుంచుతున్నారు.

4) తివనాకింగ్ పోయిన పార్కు స్థలానికి ప్రత్యామ్నాయంగా కాలువ పరక్కపాత్రను విస్తరిస్తామని ఆ స్థలం ఇస్తిరంతమని రోటరీ క్లబ్ చేసిన అభ్యర్థనను ఇంకా పరిసర అధికారులు మన్నించలేదు.

ఈ సందర్భంలో పడుదలయిన తపాలా బిళ్ళ

5) భారత మహిళా మండలి వెనుక, పశ్చిమ పాఎయ్యేడతో ఏర్పరచబడినప్పటికి పార్కు స్థలంలో మురికివాడలు వెలిస్తే వాటిని గురించి ఎవరూ పట్టించుకోవడం లేదు.

6) పాత పోలీసువాడలో వున్న ఒకేఒక గాంధి పార్కు, ఎంతో దౌర్భాగ్య స్థితిలో వుంది. దాని వంతి ఎవరూ చూడరు.

7) గవర్నరుపేటలో వున్న కవలపిల్లల వంటి రెండు పార్కులలో ప్రస్తుతం ఒకటాన్ని (వెలిశెండ హనుమంతరావు పార్కు) కొట్టుగా మునిసిపాలిటీ వారు మారుస్తున్నారు.

8) అరండల్ పట్రంలోగల విశాలమైనస్థలంలో మునిసిపాలిటీ వారు కొట్టుకట్టబోతున్నారు. (ఈ పై రెండుసమస్యలవల్ల ఆ ప్రాంతంలో పిల్లలు ఆడుకొనడానికి, మంచి గాలి పీల్చడానికి వీలులేకుండా చేస్తున్నారు.)

9) దాదాపు రోజుకు 500 బస్సులు వచ్చే ఆర్. టి. సి. బస్సుస్టాండుకు, రింగురోడు ప్రక్కన గల విశాలమైన రాజీగారి తోటలోకి మారిస్తే, పట్టణ వాతావరణ కాలుష్యం సగం పైగా తగ్గుతుంది. కాని, స్వార్థపరుల ప్రయత్నాలవల్ల, ఎన్నో సంవత్సరాలుగావున్న ఈ ప్రతిపాదన అమలులోకి రాకుండా పోతున్నది. దీని వెంగతి చూసేవారు కనిపించడం లేదు.

10) మొగల్రాజపురం కొండవద్ద పార్కుల కోసం, ఇతర ప్రజోపయోగ కార్యక్రమాలకోసం రిజర్వు చేయబడిన స్థలంలో మురికివాడలు ఏర్పడుతుంటే చూస్తూ చూడకోవడమేకాక, వాటిని ప్రోత్సహించడం జరుగుతున్నది.

11) మానిడ ఫ్లాములో, ప్రజోపయోగ కార్యక్రమాల కోసం రిజర్వు చేయబడిన స్థలాలను, మురికివాడలుగాని, ప్రభుత్వంగాని స్వాధీనపరచుకోకపోవడంవల్ల, ఆ స్థలాలను అక్రమ ఎద్దుతులలో విక్రయించడానికి ప్రయత్నాలు చేయడంవల్ల మాచవరం ప్రాంతంలో విప్రతిహత కార్యక్రమాలకోసం ఏర్పాటుచేయబడిన స్థలాలు తగ్గిపోతున్నాయి. ఇది దారుణమైన విషయం.

అభివృద్ధి చెందుతున్న విజయవాడలో పరిసరాల వాతావరణ కాలుష్యం తీవ్రంగా జరిగి, ప్రజారోగ్య రంగం పరిగే ప్రమాదానికి అధికారులు చేస్తున్న దోహదంలో కొన్నింటిని మాత్రమే పేర్కొనడం జరిగింది.

దీనికి మాదు: పరిసరాల వాతావరణ కాలుష్యం, దాని నివారణకు మానవుని యత్నం మారించే తక్కువ తపాలాబిళ్ళను విడుదల చేసిన తపాలాశాఖ వారు అభినందనీయులు.

— శ్రీ జంధ్యాల శంకర్.

అవినీతి ఆరోపణల దర్యాప్తుకై రాష్ట్ర ప్రభుత్వాల బర్తరఫ్ జరగదు

ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ ప్రకటన

పుదుక్కోట్టాయి, జూన్ 4— రాష్ట్ర ప్రభుత్వంపై గల అవినీతి ఆరోపణల దర్యాప్తు జరపడం, ఆ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయడానికి సమర్థన కాజాలదని ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ విన్న ఇక్కడి అన్నారు.

ప్రహ్మాండమైన బహిరంగ సభలో ప్రసంగిస్తూ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలపైగల అవినీతి ఆరోపణల దర్యాప్తుకు జనతా ప్రభుత్వం ఆదేశించింది. "అయితే మేము ఆ మంత్రివర్గాలను బర్తరఫ్ చేయలేదు. ఆ పెండింగు రద్దు చేయనూలేదని" శ్రీ దేశాయ్ అన్నారు.

శ్రీమతి ఇందిరా గాంధి వాయిదాలవున్న పూర్వపు ప్రభుత్వం, తమిళనాడు లోక్ డి. ఎం. కె ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలపై దర్యాప్తుకు పర్మిషన్ ఇచ్చి ఆ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసిందని అయన అన్నారు.

తమిళనాడులో ఎన్నికల ప్రచారానికై రెండవ పర్యాయం వచ్చిన శ్రీ దేశాయ్ తొలుత తంజావూరులో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు.

పదేళ్ళలోగా నిరుద్యోగాన్ని నిర్మూలించాలనే ధ్యేయాన్ని సాధించడానికై ఈ అసెంబ్లీ ఎన్నికలలో జనతా పార్టీకి గెలిపించవలసిందిగా అయన తమిళనాడు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ప్రజల మనసులలో నుంచి భయాన్ని తొలగించడం అవసరమని పేర్కొంటూ, ప్రభుత్వాధికారులు అక్రమంగా ప్రవర్తించినందుకు అడిగిన లేక విధించిన పెత్తనాలకు ప్రయత్నించకూడదు. తన దృష్టికి తీసుకువచ్చినందిని" అట్టి అధికారులపై మేము తగు తర్యాత గైకొంటాం" అని అయన అన్నారు.

గత లోక్‌సభ ఎన్నికల తదుపరి అయిదు పార్టీల విలీనంవల్ల జనతా పార్టీ అవిర్భావం జరిగింది సమైక్యతకు దోహదకరమైన వాతావరణం కల్పించినదని అయన అన్నారు. "ఇకపై పేర్పాటు గురించిన ప్రస్తావనే ఉండబోదని ఆశిస్తున్నాం" అని అయన అన్నారు.

అదుపరి శ్రీ దేశాయ్ కరైకుడి పట్టణంలో ప్రసంగించారు.

సుప్రీం కోర్టులో వాక్ ప్రభుత్వానికి చుక్కెదురు

లాహోర్, జూన్ 4— వాక్స్వేచ్ఛకు సైనిక కాలం విధించిన రాజ్యాంగ విరుద్ధమంటూ లాహోర్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై అప్పీలు చేయడానికి సుప్రీంకోర్టు విన్న తిరస్కరించింది.

లాహోర్ హైకోర్టు తీర్పుపై అప్పీలు చేసుకోవడానికి మరుక సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది.

లాహోర్ హైకోర్టు తీర్పు ప్రకారం ఇప్పుడు పాకిస్తాన్ ప్రభుత్వం దేశంలో సైనిక కాలాన్ని తొలగించడమన్నదని ప్రముఖ న్యాయవాదులు కొందరు పేర్కొన్నారు. ప్రతిఎజిటేషనలు రాజకీయ ఆందోళనలను దృష్టిలో పెట్టుకొని ఏప్రిల్ 22 న లాహోర్, కరాచీ, హైదరాబాద్ ఎడ్డణాలలో పాకిస్తాన్ ప్రభుత్వం సైనిక కాలాన్ని విధించింది.

లాహోర్ హైకోర్టు తీర్పుపై ప్రభుత్వం దాఖలు చేసిన దరఖాస్తును సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి అధ్యక్షతన ముగ్గురు న్యాయమూర్తుల బెంచ్ విన్న విచారించింది.

పత్రికలపై సెన్సార్‌షిప్ తొలగింపు

ప్రతిపక్షాలు ఆదివారాలపాటు అందోళన జరిపిన తరువాత పాకిస్తాన్ ప్రభుత్వం విన్న పత్రికలపై సెన్సార్ నిబంధనలను తొలగించారు.

పాకిస్తాన్ ప్రభుత్వం ప్రతిపక్షాల ఉద్యమన్న తొలిదశ సమావేశం జరిగిన తరువాత ఈ ప్రకటన వెలువడింది. ఏప్రిల్ 28న పాకిస్తాన్‌లో పత్రికలపై సెన్సార్ ఉపసంహరణలను ఎదిరించారు

మొంత్రాయిలో విద్యుచ్ఛక్తి సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 4 — తదనంతర 29 వ తేదీన మొంత్రాయిలో విద్యుచ్ఛక్తి సబ్ స్టేషన్‌కు విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ నాన్ తాతారావు శంకుస్థాపన చేశారు.

ఈ సబ్‌స్టేషన్ నిర్మాణానికి కోటిన్నర రూపాయల మంజూరు 25 లక్షల రూపాయలను కేటాయించారు.

మారుతీ వ్యవహారాల దర్యాప్తు సంఘం

మారుతీ వ్యవహారాలపై దర్యాప్తు జరపడానికి నియమించబడిన న్యాయమూర్తి శ్రీ జె. ఎస్. మదుర్ అధ్యక్షతన గల సంఘానికి శ్రీ జె. ఎల్. లాల్‌తాపీని కార్యదర్శిగా నియమించబోతున్నారు రాజ్యసభ సభ్యుడు కార్యదర్శిగా నియమించబడుతున్నారు. ఇదివరకు స్టాన్ రెనిమ్యూబోర్డు అధ్యక్షుడు, హోం శాఖలో అధికారి అయిన శ్రీ లాల్ తాపీ తమ సంఘం కార్యదర్శిగా వుండాలని న్యాయమూర్తి శ్రీ మాధుర్ నిర్ణయించారని తెలుస్తున్నది.

దర్యాప్తు జరపడానికి ఈ సంఘానికి ఒక డైరెక్టరును, కంపెనీ వ్యవహారాలు తెలిసిన ఒక సీనియర్ అధికారినికూడా నియమించగలరని కూడా అనుకొంటున్నారు.

సా సంఘం పనిచేసి, మారుతీ సంఘం కూడా విశేషమైన సమాచారాన్ని దర్యాప్తు చేయవలసి వుంటుంది.

సా సంఘం విచారించవలసిన విస్తృత అంశాలను ఒక క్రమంలో రూపొందించడానికి హోం శాఖలో ఒక ప్రత్యేక విభాగాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఉక్కుమనిషి గేట్. జుమ్మాక పీడు సంఘటనల గురించి దర్యాప్తు జరుపుతున్న సంఘాలు తమ నివేదికలను సా సంఘానికి సమర్పిస్తాయి. అలాగే ఇతర ప్రాంతాలలో జరిగిన ఘోరమైన అత్యాచారాలను దర్యాప్తు జరపడానికి ప్రత్యేకం ఏ ఘటనమ నియమించారు ఈ సంఘాలు నివేదికలను సా సంఘానికి పంపిస్తాయి.

జన వాక్యం

ప్రధాని నిరాడంబరత్వం

గాంధేయవాది అయిన శ్రీ మొరార్జీదేశాయ్ మాటలలో గాక చేతలలో ఆదర్శాల నాచరించి చూపిస్తూ ప్రజాహృదయాలు వాకట్టుకొంటున్నారు. ఆయన పర్యటనకు వెళ్ళినప్పుడు ప్రత్యేక విమానాలు నుపయోగించక సామాన్య ప్రయాణికుల విమానాన్నే వినియోగించడం, వాడు ప్రవర్తించే బహిరంగ సభలలో తన అభిమానులు పోటీపడి బందోబస్తును తగ్గించేయడం, ఇట్టివి వారి నిరాడంబరత్వాన్ని వెల్లడిస్తున్నవి—ఇది వారి సహచర మంత్రివర్గానికి కూడా ఆదర్శమై వున్నవి మరి గుణశాలియైన మొరార్జీ ప్రజా సమస్యలను అత్యధిక సంఖ్యలో ఎదుర్కొనగలరని దీంలో సందేహం లేదు.

తురగా వెంకట సుబ్బారావు
మోడు కూడు

ఫొటోగ్రాఫర్ల సమస్యలు

సంఘటిత సంఘాలు కలిగివుండి కూడా సమస్యలతో సతమతమవుతున్న వారిలో విశ్వసనీయ ఛాయా చిత్రకారులు ఒక వర్గం వారు. వీరిలో "ఎదుగు బొదుగు" లేకపోవడానికి కారణం వారి సమస్యలే.

పిల్లలు, పేదలు, కరువునాలు అట్టలు పొడవు ప్రధానమైన ముడి సరుకులు వీటి ధరలు పంపకపరాలకి రెండు, మూడు సార్లు పెరుగుతున్నవి. ఒకవైపు ఉత్పత్తి దాడులు ధరలు పెంచకపోయినా అమ్మకం దాడులు వారి ఇష్టం వచ్చినట్టు ధరలు పెంచుతారు. ఇది తప్పనివరి పరిస్థితి

పి. కృష్ణమూర్తిరాజు, పాత్రికేయుడు,
తూర్పుగోదావరి జిల్లా

పంచాయతీ ఆదర్శనిర్ణయం

26 వ తేదీ "ఆంధ్రజ్యోతి" లో ఆహార వస్తువుల సమూనా సేకరణ వివిధ పేర్ల గురించి కర్నూలు జిల్లా అళ్ళగడ్డ పంచాయితీ ఇటీవల తీర్మానం గురించి తదిని చాలా సంతోషించాం.

ప్రభుత్వం ఈ కృషిని ఆమోదించి ఈ పద్ధతిని దేశమంతటా అమలుపరిచి ముఖ్యంగా వినియోగదారులకు, తయారుదారులయిన చిన్న పరిశ్రమలు, వారి బజారులు వారు సుఖపడగలరు, జీవించ గలరు.

నేరం చేసేది ఒకరయితే శిక్షను చిల్లర వర్తకులు, వినియోగదారులు అనుభవిస్తున్నారు.

కల్తీకు విరోధించారి తప్పు చేసిన వారే శిక్షను అనుభవించాలి

ఉత్పత్తి కాకుండా ఎరిక్షను జరిపించి మంచి ఆహార వస్తువులనే చిల్లర వర్తకులకు, వినియోగదారులకు అందచేసేటట్టు ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేయవలసిందిగా ప్రార్థిస్తున్నాను.

గాదంశెట్టి జాంయ్య, ఒంగోలు

వెంకటాపురం పంచాయతీ సమితిలో మంచినీటి కొరత

వెంకటాపురం పంచాయితీ సమితికి చెందిన అనేక గ్రామాలలో పంచనీరు లభ్యంకాక ప్రజలు ఇక్కట్లకు లోనగుతున్నారు.

సమితి పరిధిలో అనేక కొత్త చెరువులను త్రవ్వవలసివున్నది. కొట్టి గుర్తుపడిన చెరువులకు మరమ్మతులను కొనసాగించవలసివున్నది వాటి నీటియం ఎవ్వరూ పట్టించుకోవడం లేదు.

చెరువుల త్రవ్వడం, మరమ్మతుల నిమయం అధికారులతో ప్రస్తావిస్తే, ప్రభుత్వంతో ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుతున్నామని చెబుతూకాలయాపన చేస్తున్నారు.

నీటి కొరతను తీర్చడానికి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నూతనమ ప్రత్యేకంగా డబ్బుతోపాటు, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులను చేపట్టి ప్రజల ఇబ్బందులను తీర్చవలసివుంది.

ఎస్. ఆర్. ఆర్. కె. వి. వి ఆర్.
కృష్ణంరాజు వెంకటాపురం

ఆత్యయిక పరిస్థితిలో అత్యాచారాలపై దర్యాప్తు: జె.సి.షా సంఘం పనిప్రారంభం

న్యూఢిల్లీ, జూన్ 4— అత్యయిక స్థితి సమయంలో దేశంలో జరిగిన అత్యాచారాలపై దర్యాప్తు చేయడానికి ప్రభుత్వం నియమించిన న్యాయమూర్తి శ్రీ జె. సి. షా అధ్యక్షతన గల ఏకసభ్య విచారణ సంఘానికి పరిహద్దు భద్రతాదళం ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ పి. ఆర్. రాజగోపాల్ కార్యదర్శిగా పనిచేస్తారని తెలుస్తున్నది.

న్యాయమూర్తి శ్రీ షా ఇక్కడకు వచ్చారు విచారణ సంఘం పని ప్రారంభించింది. ఇదివరకటి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాల హయాములో జరిగిన అత్యాచారాలను గురించి ఈ సంఘానికి వ్యక్తులు సంఘాలు సమాచారాన్ని అందజేయడానికి ఎలుగా సవివరమైన ఒకప్రశ్నావళి త్వరలో తయారుచేస్తారని భావిస్తున్నారు.

సా సంఘం దర్యాప్తు విభాగం అధిపతిగా నియుక్తుడైన శ్రీ ఎన్. ఎస్ పన్నేవాకు అదనపు బాధ్యతలు అధికారిని నియమించలేదు. ప్రస్తుతానికి ఈ విధంగానే నివిని హోం శాఖ అదనపు కార్యదర్శి శ్రీ మహేష్ ప్రసాద్ చూస్తున్నారు.

బన్సీలాల్, నగర్‌వాలా విచారణ సంఘాలు

అప్పీలాలో తర్యాత, నగరీవాలా ఉదంతంపై విచారణకు దర్యాప్తు సంఘాన్ని నియమించకూడదని హోం మంత్రి చేసిన వాగ్దానం ప్రకారం ఈ విచారణ సంఘాన్ని త్వరలో నియమించడం జరుగుతుందని అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది.

ప్రధాని జూన్ 7 వ తేదీన లండన్‌కు బయలుదేరేముందే ఈ సంఘాన్ని అధికారికంగా నియమించగలరని అనుకొంటున్నాను

నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్ విద్యుత్తు ఉత్పత్తి ఈ సంవత్సరం మే నెలలో 3,360 లక్షల యూనిట్లకు పైగా జరిగి, కొత్త ప్రమాణాన్ని నెలకొల్పిందని మద్రాసు వార్త.

నివేదిక

నెమలి ఎన్‌సైక్లోపీడియా

నెమలి చాలా అందమైన ఎత్తి విశేషమే. అది మన జాతీయ చిహ్నంగా కూడా

అయినా దాన్ని గురించి ఒకటో, రెండో వ్యాసాలు వ్రాయడమే లేదా ఒక చిన్న పుస్తకం వ్రాయవచ్చు. కాని, దాన్ని గురించి ఇంగ్లీషులో 340 పేజీల ఉద్గ్రంథం వ్రాయడం సాధ్యమా అవసరమా అది దాదాపు కాదా అని ఎవరికైనా అనుమానం కలగవచ్చు

అవసరమేకాదో, దాదాపుమేకాదో, మొత్తంపై అర్థం మహోద్గ్రంథం వ్రాయడం సాధ్యమేనని శ్రీ ఏ. తంకప్పన్ నాయర్ నిరూపించారు "ది పీకాక్—ది నేషనల్ బర్డ్ ఆఫ్ ఇండియా" అనే పేరుతో ఆయన వ్రాసిన పుస్తకం నెమలిని గురించి మరి వ్రాయవలసిందేలేదని, మరి తెలుసుకోవలసింది లేదని నిరూపిస్తున్నది కూడా. (ప్రచురణ: పర్మా కె ఎల్. ముఖోపాధ్యాయ ప్రయివేట్ లిమిటెడ్ 257-బి. బిపిన్ బిహారీ గంగూలీ స్ట్రీట్. కలకత్తా-700012 వెల అరవై రూపాయలు).

నెమలి పుట్టుక ఎక్కడ? ఇండియాలోనా? అయితే ఏ ప్రాంతంలో? నెమలి జననం గురించి, నెమలి కన్నుల గురించి, నెమలి నాట్యం గురించి నెమలి శృంగారం గురించి ప్రపంచంలో వివిధ దేశాలలో, వివిధ జాతులలో ఏమేమి కథలున్నాయి? సంస్కృతసాహిత్యంలో నెమలిని గురించి వ్యాస, వాల్మీకి, కాళిదాసాది మహాకవులు ఏమని వర్ణించారు? నెమలి మాంసం రుచిగా వుంటుందంటారు నిజమేనా? ఆశోకుడు రోజుకొక నెమలిని అరగించేవాడట నిజమేనా? నెమలి మాంసం ఔషధంగా ఉపయోగపడుతుందట. నిజమేనా? ఋగ్వేదంలో నెమలి ప్రస్తావన వుందా? నెమలిని వివాహాలలో ఏమని పిలుస్తారు? మయూరం అంటే ఏమిటి? షాహాన్ నెమలి సింహాసనం ఎందుకు చేయించాడు? ఇలాగే వందలాది ప్రశ్నలకు తనకు తాను వేసుకుని వాటికి సమాధానాలకోసం ప్రపంచ వాఙ్మయమంతా ఎరిశీలించి, పరిశోధించి శ్రీనివాసన్ ఈ గ్రంథం వ్రాశారు అయిన ఓర్పును, నేర్పును కృషిని ఎంత ప్రశంసించినా తీరదు.

కొత్త ఇంగ్లీషు పుస్తకం

నగర్వాలా ఉదంతం

నగర్వాలా ఉదంతం ఇప్పటికప్పుడే అందరి చెవులకు సోకింది. కేంద్ర ప్రభుత్వం ఒక విచారణ సంఘాన్నికూడా నియమించింది. అది తేలేవరకు లోగుట్టు అర్థం కాదు.

ఈ లోపుగా జరిగిన పత్రికా వార్తలను ఆధారంగా శ్రీ జి. వి. కొండయ్య "ద్యాంక్ దోపిడీ" అనే శీర్షికతో 46 పేజీల పుస్తకంగా ప్రచురించారు.

ఇదివ్యక్తం నగర్వాలా ఉదంతమేగాని. కారణాంతరాలచే పేర్లు మార్చి రచించి వ్రాశారు. ఈ పుస్తకం వ్రాసిన తరువాతే అత్యయిక పరిస్థితి రావడంతో ఇది గాఢాంధకారంలోకి పోయి, ఇప్పుడు తిరిగి వెలుగు చూస్తున్నది.

నవయుగం పబ్లికేషన్స్, నెల్లూరు వారి వద్ద రెండు రూపాయలకు లభించే ఈ చిన్న పుస్తకం నగర్వాలా గాథను జ్ఞాపకం తెచ్చుకొనడానికి భూమికగా ఉపకరిస్తుంది.

నీతి సత్యాలు

ఏ విద్యార్థిలో ఉత్తమ మంచిమాటను మాట్లాడినా, అది ఒక దొంగ. క్రీస్తు వాడి మంచితనాన్ని స్వీకరించి, దొంగతనాన్ని క్షమించాడు.

—రాబర్ట్ బ్రౌనింగ్

ఇన్‌స్పెక్టర్ విక్రమ్

రచన : రామ్‌వాయిర్కర్



ఆంధ్రజ్యోతి వారపత్రిక

పట్టుపురుగుల పెంపకంతో దీటైన కొంగుబంగారం

తేనె పట్టు పరిశ్రమ ప్రయోజనాలు



గుడ్లతోపాటు, తేనె, పుప్పొడి వుండే తుట్టె

ప్రకృతిలోని శక్తులను స్వాధీనం చేసుకోవడానికి మానవుడు చేసిన కృషిలో తేనె, తేనెటీగల ప్రయోజనం గమనించడంతో మానవ చరిత్రలో ఒక నూతన అధ్యాయం ప్రారంభమైందని చెప్పవచ్చు.

ఆదిమానవుడు రూపొందాల్సిన ముందే భూమిపై తేనెటీగలు వున్నట్టు తెలుస్తుంది. వాయవ్య స్పెయిన్‌లోని వాలెన్సియా సమీపంలోని కొండలలోవున్న చిన్న గ్రామం వైకార్స్ సమీపంలో 1919 లో ఒక గుహను కనుగొన్నారు. ఆ గుహ గోడలపై ఎర్రని రంగులో అదిమ మానవుడు తేనె సంపాయిస్తున్న చిత్రం ఒకటి చిత్రించి వుంది. అప్పటి నుంచి మానవుడు తేనెటీగలను పెంచడం తెలియకపోయినా తేనె ఉపయోగాన్ని తెలుసుకున్నాడు. ఈనాడు దానిని ఒక పరిశ్రమగా అభివృద్ధి చేశాడు.

శ్రీ
కొల్లి సత్యనారాయణ



పుష్పంనుంచి మకరందాన్ని సేకరిస్తున్న తేటి

ప్రపంచంలో 10 లక్షలకు పైగా కీటకాలు వున్నాయని కీటక శాస్త్రవేత్తలు తెలియజేస్తున్నారు. వీటిలో మానవునికి చెడుపు కలిగించేవి మంచి కలిగించేవి వున్నాయి. మంచి కలిగించే వాటిలో తేనెటీగలు, పట్టు పురుగులు ప్రముఖంగా చెప్పుకోవచ్చు. వీటిలో తేనెటీగలపట్ల పూర్వీకులకు ఎక్కువ గౌరవం వున్నట్టు కనిపిస్తున్నది. అయితే వేల సంవత్సరాల క్రితం దిగువ ఈజిప్టుకు తేనెటీగ చిహ్నంగా వుండేది దాదాపు 5 24,000 టన్నులదాకా వున్న రకరకాల పుష్పాలు సమృద్ధిగా లభిస్తాయి. అందు కూరగాయల తోటలు ఎక్కువగా వున్నాయి అదనంగా ఎంతో భూమి సాగులోకి తీసుకురాబోతున్నారు. ఈ వనరులను ఉపయోగించుకుంటే మన రాష్ట్రంలో తేనెటీగల పరిశ్రమను ఎంతో అభివృద్ధి చేయవచ్చు.

అయితే, ఇప్పుడు వంట పొలాలపైన, పండ్లు, కూరగాయల తోటలపైన సమగ్ర రక్షణ కొరకు శక్తివంతమైన క్రిమిసంహారక మందులను ఎక్కువగా వాడుతున్నారు. ఇందువల్ల అందులను వాళనంచేసే కీటకాలు చనిపోవడంతో పాటు అదికోత్పత్తికోల్పోయే తేనెటీగల వంటి కీటకాలుకూడా చనిపోయే ప్రమాదం ఏర్పడింది. ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోకపోతే, అసలు అందులు దెబ్బతినే ప్రమాదం వుంది.

ఈ మందుల వాడకంవల్ల, తేనెటీగలు ఎక్కువగా చనిపోయే ప్రమాదం ఏర్పడిందని, అందువల్ల ఎఐంధంలో అహారపరవరాలకు ప్రమాదం ఏర్పడివచ్చునని అమెరికన్ పత్రిక 'న్యూస్‌వీక్' గత సంవత్సరం నవంబరు నెలలో ప్రచురించిన వ్యాసంలో హెచ్చరించింది.

రైతు భాంధవుడు

తేనెటీగ రైతుబాంధవుడని చెప్పవచ్చు. అని కనపడి మనకు ఎంతో విలువైన తేనె సంపాదించి పెట్టడంవల్ల ఆర్థికంగా రైతుకు లాభం కలుగుతుంది. బలవర్ధకమైన ఆహారాన్ని కూడా సంపాయించి పెడుతున్నాయి.

అంతేకాదు తేనెటీగలు మకరందాన్ని సేకరించేది పుష్పాల నుంచి అన్నవిషయం అందరికీ తెలిసిందే. మకరందాన్ని సేకరించడంతోపాటు తేనెటీగ పుష్పాలతో పరపరాగసంపర్కం కలగడానికి హామీ ఏర్పడుతున్నాయి. మిగిలిన కీటకాలకు తేనెటీగలకు ఈ విషయంలో చెప్పుకోదగిన తేడా వుంది. మిగిలిన కీటకాలు తమ ఆహారాన్వేషణలో పుష్పాలదిగ్గరకు పోతాయి. ఆ సమయానికి ఆ పుష్పం వికసించివుంటే సరేసరి లేకపోతే తనదారిన తానుపోతుంది. అంతేకాకుండా ఆ కీటకాలు పేటికపై మకరంద సంపాదనకు కృషిచేస్తాయి గాని, ఒకే పుష్పంలోని పక్కులుగా కలనికట్టుగా చేయవు. పైగా మకరందం సేకరించేటప్పుడు మొరటుగా ప్రవర్తిస్తాయి. అందువల్ల అవలు పువ్వుకే మోసంచేసే ప్రమాదం వుంది.

కాని, తేనెటీగలు అలా కాదు. ఒకే రోజున ఒకేపువ్వుం దగ్గరకు తేనెటీగ పదుల సార్లు వెడుతుంది. ఒకసారి ఎక్కువ పుష్పాలు వుండి మకరందం ఎక్కువగా లభ్యమయ్యే అవకాశం వుంటే, తన కుటుంబంలోని మిగిలిన సహోదరులను కూడా వెంటపెట్టుకు వెళుతుంది. మకరందం సేకరించేటప్పుడు, పుష్పానికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా అని జాగ్రత్త తీసుకుంటాయి. ఇందువల్ల పరపరాగ సంపర్కానికి హామీఏర్పడి అధికోత్పత్తికి తోడ్పడుతుంది. అంతేకాదు, ఒక పుష్పానికి తెగులు సోకితే తేనెటీగ ఆ పువ్వుం వద్దకు వెళ్ళదు. తద్వారా ఆ చెట్టుకు తెగులు అంటుకోకుండా రైతుకు ముందుగానె హెచ్చరిక చేస్తాయి. అందువల్ల రైతు తగు రక్షణ చర్యలు తీసుకోవడానికి వీలుకలుగుతుంది.

అంతేకాకుండా కొమ్మ అంటు కట్టేటప్పుడు. కోసిన కొమ్మను కొసిన చివరి తేనెలో ముంచి నాటినట్టయితే వేరు తొందరగా పూస్తుందని సోవియెట్ శాస్త్రజ్ఞులు చేసిన పరిశోధనలో వెల్లడైంది.

ఇప్పుడు పంటకరతాతి విత్తనాల ఉత్పత్తి ఎక్కువగా జరుగుతున్నది. ఈ కృషిలో తేనెటీగలు ఎంతగానో తోడ్పడుతాయి. తేనెటీగలను కావలసిన చోటుకు మనం తీసుకెళ్ళవచ్చు. అంతేకాదు, పలానా మొక్కల దగ్గరకు వెళ్ళేటట్టు కూడా చేయవచ్చు. అందువల్ల పరపరాగ సంపర్కానికి మంచిహామీ ఏర్పడడమేకాకుండా, పుష్కలమైన, నాణ్యమైన విత్తనాలను కూడా తయారుచేయించుకోవచ్చు.

బలవర్ధక ఆహారం

తేనె పేరు చెబితే ప్రతివారి నోరూ ఊరుతుంది. అది తియ్యగా వుండడమే అందుకు కారణం. కాని, తేనె గుణాలను తెలుసుకుంటే దానికోసం మరింత ఎగబడకతనడంలో సందేహంలేదు.

ప్రకృతిలో సహజసిద్ధంగా లభ్యమయ్యే పుష్కలమైన ఆహారాలు అన్నిటికంటే ప్రధానమైనది తేనె అని చెప్పడం అతిశయోక్తికాదు. మానవ శరీరపోషణకు అవసరమైన పదార్థాలన్నీ సమపాళ్ళలో తేనెలో వున్నాయి. విటమిన్లు ఖనిజ లవణాలు వుండడంవల్ల తేనె తీసుకునేవారికి వ్యాధి నిరోధక శక్తి పెరగడమే కాకుండా శరీరంలో అరిగిపోయిన టిష్యూలను పునరుత్పత్తి చేయడంలో తేనె ఎంతగానో తోడ్పడుతుంది. అందువల్లనే తేనె గుణగణాలను కీర్తిస్తూ పోమరీ గేయాలు రచించారు. తేనె మానవుని ఆయుఃప్రమాణాన్ని పెంచుతుంది. నేడు ప్రపంచంలో వందసంవత్సరాలకుపైగా జీవించినవారు, తమ నిత్య ఆహారంతోపాటు తేనె కూడా తీసుకుంటారని పరిశోధనలో వెల్లడైంది "పైథాగరస్" శాస్త్రవేత్త ఇబన్‌సినా. ఫిజియన్ హిప్పో క్రేట్స్, ప్రకృతి శాస్త్రవేత్త అరిస్టోటిల్ వంటి పెక్కుమంది ప్రముఖులు తేనె గుణగణాలను గురించి ఎంతగానో కొనియాడారు. తేనె త్రాగడం వల్లనే తమ దేవతలు అమరులయ్యారని గ్రీకులు భావించేవారు. అందువల్లనే దేవతలకు తేనె పూసిన పళ్ళను సమర్పించేవారు. రష్యన్ తేనెటీగల పెంపకందారు ఇకరోవ్ మాసెడ్ బిగుయిరో ఓర్లి 143 సంవత్సరాలు జీవించారు.

ఆయన పేర స్మారక తపాలా బిళ్లను కూడా ఆ దేశ ప్రభుత్వం ప్రచురించింది. ఎవరెస్టు విజేత ఎడ్మండ్ హిల్లరీ "తేనె త్రాగడంవల్ల నాకు ఈ శక్తి వచ్చింది" అని చెప్పుకున్నారు. ఆయన తేనెటీగలను కూడా పెంచేవారు.

ఔషధంగా

తేనె బలవర్ధక ఆహారమే కాకుండా దివ్య ఔషధంకూడా. జీవకణాలకు తేనె ప్రాణంపోస్తుందని ఇటీవల సోవియెట్ శాస్త్రజ్ఞులు జరిపిన పరిశోధనలో వెల్లడైంది. ఎముకలు, టిష్యూలు, పేగులు ఇతర కీలక మైన భాగాలలోని జీవకణాలకు తేనె సజీవంగా విలువగల శక్తి తేనెకు వుందని కూడా ఆ పరిశోధనలలో రుజువైంది.

జీవకణాలను సజీవంగా వుంచడమే కాకుండా ఇండుల శరీరాలలోకి జొప్పించి నప్పుడు సులభగా పట్టుకుపోతాయని కూడా ఆ పరిశోధనలలో వెల్లడైంది.

అంతేకాకుండా తేనె పెక్కు గాయాల నివారణకు కూడా ఉపయోగపడుతుంది. పక్షవాతం వచ్చినవారికి తేనె ఇచ్చే విషయం మనకు తెలిసిందే. రాత్రసవుండు, పేడు ఉబ్బసం, గుండెజబ్బువంటి పెక్కు రోగాలకు ఔషధంగా పనిచేస్తుంది లాపు తగ్గడానికి, నిద్రపట్టడానికి కూడా పుష్కలంగా వుపయోగపడుతుంది అనారేషన్ చేసిన తరువాత వుండు నయంకావడానికి, కాలిన వుండు నయం కావడానికి, గాయాలకు దివ్యఔషధంగా పనిచేస్తుందని పరిశోధనలలో తేలింది

మన ఆయుర్వేదంలోకూడా తేనెకు అధిక ప్రాధాన్యం ఇచ్చారు. ఆయుర్వేదం మందును తేనె అనుపానంగా తీసుకోమని చెప్పడం అందరికీ తెలిసిందే. చేదుగా వున్నవని తీసుకోవడం వల్లనేకాదు, రక్తంలోకి త్వరగా జీర్ణం అయ్యేది తేనె కంటె మరొకటిలేదు. రెండవది మందు శక్తిని అనేక రెట్లు పెంచుతుంది. తేనె త్వరగా జీర్ణం అవుతుంది పదుపేహం వ్యాధి వున్నవారు కూడా తేనె వాడవచ్చునని డాక్టర్లు చెబుతున్నారు. శరీరాన్ని మృదువుగా అట్టిపెడుతుంది.

ఇక కొన్ని రకాల తలనొప్పులు దీర్ఘకాలం పీడిస్తాయి. ఈ తలనొప్పికి నిర్దిష్టమైన శారీరక వ్యాధి ఏదీ కారణం కాకపోవచ్చు. కారణం తెలియని తలనొప్పులలో "మిగ్రేన్" ప్రధానమైనది. వార్మ్యపునొప్పి, పిచ్చితలకాయనొప్పి అని దీనిని వాడారణంగా వ్యవహరిస్తూవుంటారు. బాలాపొద్దు వంశపారంపర్యంగాను. మేధావులు, సున్నిత మనస్కులు, కళాకారులలోను. ఈ రకం తలనొప్పి హెచ్చుగా కనిపిస్తుంది. సాధారణంగా ఇది ఉదయం పూట మొదలై, సాయంత్రానికి తగ్గుతూ ఉంటుంది. నొప్పి తీవ్రంగాను వాంతులు, చెమట్లు పోయడంవంటి విపరీత లక్షణాలతోను వుంటుంది కొందరిలో తాత్కాలికంగా చూపు మందగించడం, శరీరం వైపు తిమ్మిరిలో బలహీనపడినట్టు అనిపించడం జరగవచ్చు ఈ తలనొప్పి తరచు సంభవిస్తూ తగ్గినప్పుడల్లా కొద్ది రోజులు మనిషిని బాధిస్తూ వుంటుంది. శాశ్వతనివారణకు అర్థవంతమైన వైద్యం లేని నొప్పి ఇది

తలనొప్పికి గల అనేక కారణాలలో పైన వర్ణించినవి కొన్ని మాత్రమే. వ్యాధి నిర్ధారణ జరగాలంటే, రక్తపుపోటు రికార్డు చేయడం, కన్ను, ముక్కు, చెవి, గొంతు పరీక్షించడం. మూత్రం, రక్తానికి సంబంధించిన సామాన్య పరీక్షలు జరిపించడం, వెన్నుపాము నుంచి నీరు తీసి పరీక్షించడం, ఎక్సారే పరీక్షలు అవసరమవుతాయి. ఇన్ని పరీక్షల తర్వాత కూడాఒక్కొక్కసారితలనొప్పికిగల అసలు కారణం తెలియకపోతుంది. ఇంకా దాఖలాలను సమకూర్చుకోవాలి. అన్ని దాఖలాలు మా దగ్గరలేవు" అని అన్నారు.

అంగారక లోకంలో జీవరాశి వున్నదో లేదా అనే విషయాన్ని ఇంకా ఎరిపక్కరించలేకపోవడానికి కారణం వైకింగ్ వరిశాలు పరస్పర విరుద్ధంగా వుండడం. జీవరాశి క్రమోపరిణామాలు అంగారకగోళం మట్టిలో ఉపయోగపడేమూలు (జీవప్రక్రియలు) వున్నట్టు. పదార్థం పరిణతి చెందుతున్నట్టు తెలుపుతున్నాయి వాతావరణంలో అంగారకమీద జీవపదార్థం వున్నదనడానికి సూచన ఇది. అయితే, వర్తమానంలో జీవరాశి వుంటే గతంలో ఎప్పుడో ఒకప్పుడు అక్కడ అది వుండితీరాలి ఇది నిజమైతే గతంలో జీవరాశి వున్నదనడానికి ఆధారాలు లభించితీరాలి.

భూగోళంలో జీవరాశి వున్నదని మనకు తెలుసు. మన చుట్టూ గతంలో వున్న జీవరాశికి సంబంధించిన ఆధారాలు కోట్లాదిగా కనిపిస్తున్నాయి ఇవి అర్థానికి మిశ్రమాల రూపంలో వున్నాయి ఈ మిశ్రమాలు అవ్విటిలోను బొగ్గు వున్నది. అదే బొగ్గును వైకింగు అంగారక లోకంలో కనిపెట్టలేక పోయింది. జీవి ప్రక్రియలవల్ల ఉత్పత్తి అయ్యేది ఒక్క అర్థానికి మిశ్రమాలు మాత్రమే కావని, బొగ్గు ఉదజని అమ్లజని, నత్రజని, గంధకంవంటి మూలకాలతో కూడిన మిశ్రమాలుకూడా ఈ ప్రక్రియద్వారా ఇత్పత్తి అవుతాయని. జీవ ప్రక్రియలో ఇవి ప్రధాన మూలకాలని వైకింగ్ జీవ రసాయనాల పరిశోధనల బృందం పాయకుడు డాక్టర్ క్లాస్ బైమన్ చెప్పారు.

బయోకెమిస్ట్రీ అంటే అర్థానికి మిశ్రమాలతో కూడినట్టిది. అయితే, అర్థానికి మిశ్రమాలు జీవ ప్రక్రియల ద్వారా మాత్రమే ఉత్పత్తి అవుతాయి. నాన్-బయోలాజికల్ ప్రక్రియల ద్వారా కూడా అవి ఉత్పత్తి అవుతాయి. అని అయన చెప్పారు.

అయితే, అంగారక లోకంలో అసలు అర్థానికి మిశ్రమాలు ఉన్నట్లా లేనట్లా జీవపదార్థాలు ఉన్నంత మాత్రాన ఆ గ్రహంలో జీవరాశి ఉన్నట్టు చెప్పలేము దానితోపాటు మెటాబాలిక్ ప్రక్రియలు కూడా కనపడాలి. ఈ రెండూ వున్నప్పుడు ఆ లోకంలో జీవరాశి ఉన్నట్టు గట్టిగా చెప్పవచ్చు.

—లెజ్లో రాజేంద్ర

అంగారక లోకం వాతావరణం

[1 వ పేజీ తరువాయి)

ఈ గ్రహపు వాతావరణ నమూనా నమూనాలను రవపెట్టడానికి వీలుకలిగింది

భూగోళపు వాతావరణంలో ఏయే వాయువు, నాయో అంగారక వాతావరణంలో కూడా దాదాపు అదే వాయువులున్నాయి. అయితే, ఈ వాయువుల ప్రమాణాలలో మాత్రం రెండు గ్రహాల మధ్య, తేడా లున్నాయి. అంగారకుడపై గాలి భూగోళంలో కంటె పలచగా వున్నది. ఈ పోలికలు అంతటిలో ఆగిపోలేదు. అంతకు ముందు చేసిన పరిశీలనలను బట్టి, అంగారక లోకపు పల్చని వాతావరణంలో తీవ్రమైన గాలిదుమారాలు పుడే అవకాశమున్నవని. ఈ దుమారాలు వారాలతరబడి అలాగే వీస్తుంటాయని తెలుసుకోవడం జరిగినది.

అయితే, అత్యధిక ఆకర్షణలో జరిపిన ఒక ప్రయోగం-అంగారకలోకంలో ప్రాణికోటిని అన్వేషించడం గతంలో కాని, ఇప్పుడుకాని అంగారక లోకంలో ప్రాణికోటి వున్నదా అదే ఇప్పుడు విరాళ కలిగిస్తున్న అంశం. ఇతర్థానికి, ఆర్థానికి రసాయనాలపై పరిశోధనలు జరిపి ఎరక రాలు. అంగారక మన్ను గురించి బయోలాజికల్ పరిశీలనలు జరిపే పరికరాలను రెండు వైకింగ్ నౌకలలోను అమర్చి పంపడం జరిగింది.

ఈ రెండు నౌకలను బాడవైన చేతులను అమర్చారు. ఇవి మన చేతులను మూడు మీటర్ల పొడవు దాని చిన్న చిన్న రాళ్ళను, మన్నును, రాతి ముక్కలను త్రవ్వి తీసి, నౌకలోని లేబరేటరీలోకి పంపగలవు. వైకింగ్ లేబరేటరీలో ఈ మన్నులో న్యూట్రియంటు, నీరు కలిపి, కృత్రిమ సూర్యరశ్మిని దీనిలోకి ప్రసరింపజేసి, ఆ పరంగా ఈ మట్టిని పండి, కాల్చి, పరిశీలించి ఫలితాలను భూమిపై కేంద్రాలకు ప్రసారం చేశాయి.

వైకింగ్ లైఫ్ సైన్సెస్ గురించి పరిశోధనలు జరుపుతున్న శాస్త్రజ్ఞుల బృందం నాయకుడు డాక్టర్ హరోల్డ్ క్లైన్. కోట్లాది మైళ్ళ దూరంనుంచి వచ్చి ఈ సమాచారాన్ని గురించి ఇలా చెప్పాడు.

"ఈ సమాచారాన్ని ఎలా విశ్లేషించడమనేది ఇక్కడ పెద్ద సమస్య. ఈ సమాచారం కొంతవరకు వివాదాస్పదమైనదనే చెప్పాలి ఈ సమాచార పరిజ్ఞానాన్ని తెలుసుకొనడానికి ఎంతోమంది ఆత్రంతో ఎదురు చూస్తున్నారనికూడా తెలుసు. అంగారక గ్రహం ప్రాణికోటి సంగతేమిటని వీరు అడుగుతున్నారు. వీరు అడిగేది మా అభిప్రాయం ఏమిటని కాదు. అసలు విషయం ఏమిటని."

వైకింగు బయాలజీ లేబరేటరీలో చేసిన విషయంఏమిటంటే-అంగారకగోళపు మన్ను నీటిలో కలిపిన వెంటనే అమ్లజని వదలబడుతుందని. కాగా ఈ మన్నును చక్కెర చుక్కల వంటి న్యూట్రియంట్స్‌లో కలిపినప్పుడు, ఇది బొగ్గుపులను వాయువును ఉత్పత్తి చేస్తుంది అయితే. ఇవి ప్రాణులు వదిలే వాయువును మాత్రం ఉత్పత్తి చేయడం లేదు.

మరికొన్ని ప్రయోగాలలో, అంగారక గ్రహపు మన్ను అర్థానిక్ న్యూట్రియంట్స్‌ని వెంటనే తుళ్ళిపోయేట్లు చేస్తుందని తేలింది కాని. అంగారక మన్ను మధ్యలోనూ దాగా వేడిచేసి, స్టెరిలైజ్ చేసి, దానితో అర్థానిక్ న్యూట్రియంట్స్‌ని కలిపినప్పుడు అవి చెడిపోవడం జరగలేదు.

మేము ఆశిస్తున్నది జీవ పదార్థం చెడిపోవడం కాక అది వృద్ధికావడం. ఈ ప్రయోగాన్ని పలుసార్లు చేశాము. వైకింగ్ నౌకలు దిగిన రెండుచోట్ల నుంచి మన్ను మచ్చులు తీసి వాటితో ప్రయోగాలు చేశాము. ఈ మచ్చులలో పైనుంచి తీసిన మన్ను వున్నది. లోపలి నుంచి త్రవ్వి తీసిన మన్ను వున్నది". అని డాక్టర్ క్లైన్ చెప్పాడు

వైకింగ్ దిగినచోట్ల అరడజను రసాయనాలతో ఈ ప్రయోగాలు చేయడం జరిగింది ఈ ప్రయోగాలలో కొంతకి జీవ పదార్థపు సృష్టి జరిగింది. అయితే ఎంత జీవపదార్థం సృష్టి అయింది అనేది అక్కడి ఉష్ణోగ్రత, వెలుతురు, తేమ పరిస్థితులను బట్టి వ్యత్యాసాలు కనబడుతున్నాయి. దీని ఫలితాలు మాత్రం అన్ని ప్రయోగాలలోనూ అనుకూలంగానే ఉన్నాయి భూమి మీద అయినట్టయితే ఈ ప్రయోగాల ఫలితాలు ప్రాణి ఉన్నట్లు ఖచ్చితంగా సూచించి ఉండేవి. కాని. ఇతర గోళంలో అయితే ఈ సమాచారాన్ని బట్టి నిర్దిష్టంగా చెప్పలేమని డాక్టర్ క్లైన్ అన్నారు.

ఇప్పటికి మా దగ్గర ఉన్న విజ్ఞానాలు ఇవి: ఈ సమాచారాన్ని సమ్మిళితం చేసి సమన్వయపరచి చూచినప్పుడు ప్రాణి వున్నదని గట్టిగా చెప్పలేకుండా ఉన్నాము. అయితే అంగారక గ్రహంమీద ప్రాణికోటి అసలు లేదని తేల్చి చెప్పలేకపోతున్నాము. ఇంకా దాఖలాలను సమకూర్చుకోవాలి. అన్ని దాఖలాలు మా దగ్గరలేవు" అని అన్నారు.

అంగారక లోకంలో జీవరాశి వున్నదో లేదా అనే విషయాన్ని ఇంకా ఎరిపక్కరించలేకపోవడానికి కారణం వైకింగ్ వరిశాలు పరస్పర విరుద్ధంగా వుండడం. జీవరాశి క్రమోపరిణామాలు అంగారకగోళం మట్టిలో ఉపయోగపడేమూలు (జీవప్రక్రియలు) వున్నట్టు. పదార్థం పరిణతి చెందుతున్నట్టు తెలుపుతున్నాయి వాతావరణంలో అంగారకమీద జీవపదార్థం వున్నదనడానికి సూచన ఇది. అయితే, వర్తమానంలో జీవరాశి వుంటే గతంలో ఎప్పుడో ఒకప్పుడు అక్కడ అది వుండితీరాలి ఇది నిజమైతే గతంలో జీవరాశి వున్నదనడానికి ఆధారాలు లభించితీరాలి.

భూగోళంలో జీవరాశి వున్నదని మనకు తెలుసు. మన చుట్టూ గతంలో వున్న జీవరాశికి సంబంధించిన ఆధారాలు కోట్లాదిగా కనిపిస్తున్నాయి ఇవి అర్థానికి మిశ్రమాల రూపంలో వున్నాయి ఈ మిశ్రమాలు అవ్విటిలోను బొగ్గు వున్నది. అదే బొగ్గును వైకింగు అంగారక లోకంలో కనిపెట్టలేక పోయింది. జీవి ప్రక్రియలవల్ల ఉత్పత్తి అయ్యేది ఒక్క అర్థానిక్ మిశ్రమాలు మాత్రమే కావని, బొగ్గు ఉదజని అమ్లజని, నత్రజని, గంధకంవంటి మూలకాలతో కూడిన మిశ్రమాలుకూడా ఈ ప్రక్రియద్వారా ఇత్పత్తి అవుతాయని. జీవ ప్రక్రియలో ఇవి ప్రధాన మూలకాలని వైకింగ్ జీవ రసాయనాల పరిశోధనల బృందం పాయకుడు డాక్టర్ క్లాస్ బైమన్ చెప్పాడు.

బయోకెమిస్ట్రీ అంటే అర్థానిక్ మిశ్రమాలతో కూడినట్టిది. అయితే, అర్థానిక్ మిశ్రమాలు జీవ ప్రక్రియల ద్వారా మాత్రమే ఉత్పత్తి అవుతాయి. నాన్-బయోలాజికల్ ప్రక్రియల ద్వారా కూడా అవి ఉత్పత్తి అవుతాయి. అని అయన చెప్పారు.

అయితే, అంగారక లోకంలో అసలు అర్థానిక్ మిశ్రమాలు ఉన్నట్లా లేనట్లా జీవపదార్థాలు ఉన్నంత మాత్రాన ఆ గ్రహంలో జీవరాశి ఉన్నట్టు చెప్పలేము దానితోపాటు మెటాబాలిక్ ప్రక్రియలు కూడా కనపడాలి. ఈ రెండూ వున్నప్పుడు ఆ లోకంలో జీవరాశి ఉన్నట్టు గట్టిగా చెప్పవచ్చు.

—లెజ్లో రాజేంద్ర



కారణం? స్పిక్ యు.ఏ.పి. 28:28:0 లో

- మీ పంటకు కావలసిన ముఖ్య పోషక పదార్థాలు అవసరమైన పాళ్ళలో- నత్రజని 28%, ఫాస్ఫేట్ 28% చేర్చబడియున్నవి. మొక్కలు త్వరితంగా ఆహారించుకునేందుకు అనుగుణంగా, నీటిలో పూర్తిగా కరిగిపోయేవిధంగా తయారుచేయబడింది.
- పోషక పదార్థాలు సరిగా పంపిణీ కావడానికి అనువుగా చిన్న పలుకుల రూపంలో ఒకే ప్రమాణంలో ఉంటుంది.

ఇంతేకాదు. స్పిక్ యు.ఏ.పి. 28:28:0 వాడకం చాలా లాభదాయకరం.

ధాన్యాభివృద్ధికి, లాభాభివృద్ధికి - స్పిక్ ఎరువులు

సదర్న్ పెట్రోకెమికల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్
38-39 మౌంట్ రోడ్, మద్రాసు 600 032

ప్రాంతీయ కార్యాలయాలు: 3-6-291/2 (ఫస్ట్ ఫ్లోర్) హిమయత్ నగర్, హైదరాబాదు 500 029
"మధ

"అనురోధ్" లో రాజేష్‌ఖన్నా

త్వరలో "చిలకమ్మ చెప్పింది"

గోపీ కృష్ణా ఇంటర్నేషనల్ వారు మాలు పూర్తి అయింది ఈ చిత్రానికి విడుదలకు సిద్ధమవుతున్న "చిలకమ్మ చెప్పింది" చిత్ర నిర్మాణం పూర్తి అయింది. ఈ చిత్రానికి సంబంధించిన వివరాలు షెడ్యూలు ఇటీవల పాలకొల్లులోను, ఆ చుట్టుప్రక్కల గ్రామాలలోను జరిగింది.

ఈ షెడ్యూల్‌లో ఈచిత్రంలోని ముఖ్య నటీనటులు శ్రీప్రియ, సంగీత, నారాయణ రావు, రజనీకాంత్, లక్ష్మీకాంత్, పి. ఎల్ నారాయణ, సీతాలత మున్నగువారు పాల్గొన్నారు.

పూర్తిగా అవుట్‌డోర్‌లో నిర్మింపబడిన ఈ చిత్రం తాలూకు డబ్బింగ్ కార్యక్రమం పూర్తి అయింది. ఈ చిత్రానికి సంబంధించిన వివరాలు షెడ్యూలు ఇటీవల పాలకొల్లులోను, ఆ చుట్టుప్రక్కల గ్రామాలలోను జరిగింది.

ఈ చిత్రానికి కథ: అత్రేయ, సంగీతం: ఎం. ఎస్. విశ్వనాథ్, కెమెరా: బి. యస్. లోకనాథ్, సమర్పణ: చేగొండి హరిబాబు దర్శకత్వం: ఈరంకి శర్మ, నిర్మాత: పురిపండా గోపి.

లక్ష్మీ కంబైన్స్‌వారు సోల్ డిస్ట్రిబ్యూటర్స్‌గా వున్న ఈ చిత్రం త్వరలో లక్ష్మీ పిలింస్ ద్వారా ఆంధ్రప్రదేశ్ అంతటా విడుదల కానున్నది

గుంటూరులో హీరో కృష్ణ జన్మదినోత్సవం

తగిన వాతావరణంలో తగు ప్రమాణం గల చిత్రాలు విడుదలయ్యే సమయంలో "దత్తపుత్రుడు శివాజీ" చిత్రాన్ని తమ రంగుల కలగా నిర్మించబడుతుని ప్రఖ్యాతి పొందిన హీరో కృష్ణ మొన్న గుంటూరు అలంకార్ థియేటర్‌లో జరిగిన తమ 50వ జన్మదినోత్సవ సభలో అన్నాడు.

ఈ జన్మదినోత్సవసభ శ్రీ ఎస్. కిశోర్ బాబు ఆధ్వర్యంలో జరిగింది

జన్మదినోత్సవ సభకు శ్రీ తుర్లపాటి కుటుంబరావు అధ్యక్షత వహించారు హీరో కృష్ణను దాసింగ్ హీరోగా వర్ణించారు.

నటి విజయనిర్మల ప్రసంగిస్తూ జన్మదినోత్సవం జరిపిన అభిమానులకు కృతజ్ఞతలు తెలియచేశారు.

సినీ నటుడు శ్రీ చంద్రమోహన్ హీరో కృష్ణ, నట విజయనిర్మలతో తమ ఎరి చయాన్ని వివరించారు.

కరుణశ్రీ శ్రీ శంఖవరం పానయ్యశాస్త్రి కృష్ణ దంపతులను ఆశీర్వదించారు.

శ్రీ సాంబశివరావు వందన సమర్పణ చేశారు.

గుంటూరులో లేడీస్‌క్లబ్, ఫిల్మింగ్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన జరిగిన సభలో శ్రీ జి మంగరాజు పూర్ణాకిక్స్‌కు మెమెంటోను అందజేస్తున్న సినీనటి కుమారి జయప్రద. మధ్యన బి. టి సి రీజనల్ మేనేజర్ శ్రీ హెచ్. వేణుగోపాల్ ఫొటో లో చూడవచ్చు

"సావాసగాళ్ళు" శతదినోత్సవం వేడుకలు

విజయవాడ గుంటూరు, కాకినాడ, విశాఖపట్నాలలో నూరురోజులు నడిచిన "సావాసగాళ్ళు" శతదినోత్సవం వేడుకలు చెలివంగా మద్రాసు విజయా గార్డెన్స్‌లో జరిగాయి ప్రముఖ నిర్మాత శ్రీ. వాగిరెడ్డి ఈ సభకు అధ్యక్షత వహించారు. నవయుగ పిక్చర్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కాట్రగడ్డ శ్రీనివాసరావు, ప్రముఖ నటులు ఎస్.వి శ్రీ శివాజీగణేశన్, శోభన్ బాబు, కృష్ణంరాజు, రంగనాథ్, తరం, నటీనటులు శ్రీమతి జానకి, మంజుల, జయసుధ, జయలక్ష్మి, సూర్యకాంతం వేదికను అలంకరించారు. ప్రముఖ తమిళ గాయకుడు టి. ఎం. సౌందరరాజన్ ప్రార్థనతో ప్రారంభమైంది.

ఒక చిత్రం విజయవంతమైతే అందరు కలసి ఆనందిస్తారని, అదే చిత్రం ఫ్లాప్ అయితే ఎవరికివారే కృంగిపోతారని చెప్పాడు. నిర్మాతల శ్రేయస్సుకు దినదినగండం నూరేళ్ళాయువని. జయాపజయాలు దైవాధీనాలని చిత్రం హిట్ అయితే పొంగిపోనవసరం లేదని, లేకపోతే కృంగిపోనక్కరలేదని చెప్పాడు. కృషితోనాస్తి దుర్భిక్షం కలసివచ్చినప్పుడు అది రాబోయేదని చెబుతూ శ్రీ రామానాయుడు ఇంతగా హిట్ కావడానికి కారణం అదేనని త్రివారి రెడ్డి చెప్పాడు,

బహుమతి ప్రదాత శ్రీమతి జానకి మాట్లాడుతూ చిత్ర సరిత్రము చాలా గడ్డు స్థితిలో వుందని, వెనుకటి రోజులు చాలా మందిరోజులని చెప్పాడు.

ఇప్పుడు గ్లామర్ లాంటివి ఏవేవో అందర్యమైన పదాలు, స్టార్ వేల్యూలాంటి కొత్త కొత్త పదాలు చిత్రమని చెప్పాడు, రాజమండ్రి, తిరుపతి రామానాయుడు అదృష్టవంతుడని చెప్పి



జానకినుంచి షీల్డును అందుకుంటున్న నిర్మాత శ్రీరామానాయుడు

వింటున్నానని అని ఎందుకు వచ్చాయో తనకు అర్థంకావడంలేదని శ్రీమతి జానకి విశదీకరించారు. చిత్రం విజయవంతంకావడానికి మాటల రచయిత, పాటల రచయిత కథకుడు, సంగీత దర్శకుడు, దర్శకుడు ముఖ్య కారకులు అని ఆమైన నటీనటుల వల్ల చిత్రవిజయానికి కొంతవరకే దోహదపడుతుందనే సత్యాన్ని శ్రీమతి జానకి నిర్భయంగా చెప్పారు.

"సావాసగాళ్ళు" చిత్రకథా నాయకుడు హీరో కృష్ణ మాట్లాడుతూ సావాసగాళ్ళు చిత్రం నడిపించిన చిత్రం కాదని, నడిచిన చిత్రమని చెప్పాడు, రామానాయుడు అదృష్టవంతుడని చెప్పి తనకు అవకాశ మిచ్చినందుకు కృతజ్ఞతలు తెలియచేశారు.

అనంతరం బహుమతి ప్రదానం జరిగింది. విజేతకి బహుమతి ప్రదాత శ్రీమతి జానకి అయినా వేదిక మీద నూతన పద్ధతి అవలంబించి శ్రీమతి జానకికి క్రమ లగ్గించారు హీరో కృష్ణ శివాజీ నుంచి షీల్డు అందుకున్నారు ఇతనాయిక కుమారి జయచిత్ర శ్రీ శోభన్ నుంచి షీల్డు తీసుకున్నారు. అలాగే బహుమతి ప్రదాతలుగా శ్రీ కృష్ణంరాజు, రంగనాథ్, మురళీమోహన్, కుమారి మంజుల, జయసుధ, జయలక్ష్మి, సూర్యకాంతం ఇచ్చారు. చిత్రంలో నటించినటులు, సాంకేతిక నిపుణులు షీల్డులు పుచ్చుకున్నారు'

దర్శకుడు శ్రీ బోయిన సుబ్బారావు మాట్లాడుతూ, తనకు అవకాశమిచ్చిన నిర్మాత రామానాయుడుకు ఇతర నటీనటులకు టెక్నీషియన్లకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈయువదర్శకుడు వృద్ధదర్శకుడు శ్రీ పి పుల్లయ్యనుండి షీల్డు తీసుకున్నారు. వారిద్దరు కలిసినప్పుడు ప్రేక్షకులు కరతాళధ్వనులు చేశారు.

అనంతరం శ్రీ రామానాయుడు చిత్ర విజయంలో అందరికి భాగస్వాములు కావడం నమ్మేవాళ్ళలో తాను ఒకడ్నని చెప్పి "సావాసగాళ్ళు" చిత్రాన్ని ఆదరించిన ప్రేక్షకులకు, నటీనటులకు, టెక్నీషియన్లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

శ్రీ కాట్రగడ్డ నరసయ్య వందన సమర్పణతో "సావాసగాళ్ళు" శత దినోత్సవ సభ ముగిసింది.

—శివకుమార్

"మనసున్న మనిషి" లో కె. ఆర్. విజయ, శివాజి



చిత్ర జ్యోతి

వరంగల్లులో "మంచికి స్థానం లేదు" పూర్తి

పాలకుర్తి సోమేశ్వర ప్రొడక్షన్స్ పేరిట నిర్మాత అర్రూరు శంకరాచారి వరంగల్లులో 46 రోజులలో వర్ధమాన తారలతో "మంచికి స్థానంలేదు" చిత్రాన్ని పూర్తి చేశాడు.

చిత్రం ఇప్పుడు వాసు సూడియోస్ (మద్రాస్)లో డబ్బింగ్ జరుపుకొంటూంది. డబ్బింగ్ పూర్తికాగానే, రీరికార్డింగ్ కూడా పూర్తిచేసి జూలై మాసంలో విడుదలచేయడానికి సర్వసన్నాహాలు చేస్తున్నట్లు నిర్మాత తెలిపాడు.

యువదర్శకులు కె. ఎల్. నరసింహారావు దర్శకత్వంలో రూపురేఖలు దిద్దుకున్న ఈ చిత్రంలో — విజయకుమార్, ఎం. ఎస్. చారి, ఎ. పి. రాజు, ప్రకాష్, రాజేష్, నారాయణ యాదో, నర్సయ్య, శ్రీనివాస్, వరసాగేస్, జనార్దన్‌గౌడ్, అశోక్ రెడ్డి, కృష్ణమూర్తి, రేణుమండ్ల, కోటి, లింగమూర్తి, ముత్యాలబాబు, శంకరయ్య, చంద్రం, మణిభూషణ్, తోనెస్ పైల్వాన్, అంజన్న, పంజన్న, దూదిన్ నటించారు.

"భద్రకాళి" లో జయప్రద, గుమ్మడి

ప్రేక్షక హృదయాలను కదిలించే వెంటపెంట్ కథాంశంతో ఈచిత్రానికి కథ: పి శేషాచారి సంగీతం: బి. వసంత, దాయ: బి. బాబు. స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: కె ఎల్. నరసింహారావు.

చిత్రసమీక్ష :

ఆప్ బీతి

ఉన్నవారికి — లేనివారికి, మానవత్వానికి—అమానవత్వానికి, దయకు—నిర్దయకు, ప్రేమకు—ద్వేషానికి, ఆశకు — నిరాశకు సంఘర్షణే ఎమ్. కె. ఫిల్మ్స్ చిత్రం 'ఆప్ బీతి'.

తక్క చదువుని లక్ష్యపెట్టకుండా అన్న చదువుకొనడం కను ఉద్యోగం చేసి ఆ వచ్చిన జీతంతో, తండ్రి జీతంతో ఇల్లు గడిపి అన్నను విదేశాలకు పంపుతుంది గీత. కోటీశ్వరుడు మాయాదాసు కుమారుడు రంజిత్ గీతని ప్రేమిస్తాడు.

అన్న విదేశాల నుంచి తిరిగి వచ్చి కుటుంబబాధ్యతను స్వీకరించాక వివాహం చేసుకుందామని అంటుంది గీత. ఒక సామాన్య యువతి తన కోడలుగా రావడం మాయాదాసుకు ఇష్టం వుండదు. అందుకని రంజిత్ ఇంటినుంచి వచ్చేస్తాడు. గీత అన్న విదేశాలనుంచివచ్చాక తనబాధ్యతను విస్మరించి భార్యతో వేరుకాపురం పెడ్తాడు. ఆ కుటుంబానికి ఒకదానిపై మరొకటిగా కష్టాలు వచ్చిపడతాయి. ఈ కష్టాలన్నింటి ని విరంగా వాళ్ళు తట్టుకొన్నదే చిత్రం ముగింపు.

చిత్రంలో హీరోకు పెద్ద ప్రాముఖ్యం లేదు. అంతా హీరోయిన్‌దే. రంజిత్‌గా శశికపూర్ వున్నంతవరకు పాత్రను రక్తి కట్టించాడు. గీతగా హేమమాలిని చక్కగా నటించింది. నెపాలియన్ పాత్రలో ప్రేమ్‌నాథ్. ఇతర పాత్రలలో అశోక్ కుమార్, మదన్‌పురి, సుధీర్ కుమార్, ఆ స్రా జి నిరూపరాయ్, హెలెన్, అడుగా ఇరాని, మొహమ్మద్ జానీయర్ నటించారు.

రాజశ్రీ ఎక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ విడుదల.

"లవ్ మేరేజ్" లో రంగనాథ్, జయచిత్ర

చిత్రసమీక్ష :

"బాలికా బధు"

మనదేశానికి స్వాతంత్ర్యంరాకపూర్వం అంటే 60 సంవత్సరాలకిందట బెంగాలీలో బాల్యవివాహం జరిగిన ఒక బాల దంపతుల కథ శక్తిపిలింస్ సమర్పించిన "బాలికా బధు" హిందీ చిత్రం.

యుక్తవయసులోకి అడుగుపెడుతున్న ఒక అమ్మాయికి, ఒక అబ్బాయికి పెద్దలు వివాహం చేస్తారు. ఆ అమ్మాయికి దంపతుల మధ్య వుండే ఆప్యాయత అనురాగం గురించి ఏమి తెలియదు భార్య తన కళ్ళముందు తుండాలని తన మాటలు వినాలని ఆ అబ్బాయి కోరిక. అయితే ఆ అమ్మాయికి ఇవేవి నచ్చవు. పుస్తకాలు చదువుకుంటే అతను తిట్టిరాంతాస్తే ఎప్పుడూ రాయవద్దని జవాబు రాస్తుంది. భార్యాభర్తలమధ్యవుండే అనురాగాన్ని ఆ అమ్మాయి ఎలా తెలుసుకున్నది అనేదే ఏకాక సన్నివేశం.

స్వాతంత్ర్య పోరాటంలో వందేమాతరం, విదేశీవస్తు బహిష్కరణ రోజులు ఈ చిత్రంలో చక్కగా వాడిని పంచడానుసారంగా చిత్రంలో చూపించిన పద్ధతి బాగుంది.

సినీ కొత్తనటి కరుణ హీరో హీరోయిన్లుగా చక్కగా నటించారు ఇతర పాత్రలలో అమ్రాపాలి, ఓం శివపురి, పెయింటాల్, ఉర్మిళాభట్, ప్రేమనారాయణ్ నటించారు.

అపర్యాప్తకు ఎమాత్రం తావులేకుండా కుటుంబ సమేతంగా చూడదగ్గ ఈ చక్కని చిత్రానికి తరుణ్ మజుందార్ దర్శకుడు. సంగీతం ఆర్. డి బర్మన్. శక్తిసామంత నిర్మాత, సుగుణా పిలింస్ విడుదల.

—కృష్ణ

"ఓ మనిషి తిరిగిచూడు" లో విశ్వేశ్వరరావు, కె. విజయ

పిల్లలాగానే మీ పైర్లుకూడా ఆరోగ్యంగా పెరగాలంటే సరియైన పోషణ అవసరం. అందుకై విజయ్ కాంప్లెక్స్ ఎరువుల్ని విజయ్ యూరియాలను వాడి మీ లాభాలను ఎక్కువ చేసుకోండి.

ఆంధ్ర ప్రాంతంలోని ఎక్కువ భూములు. ముఖ్యంగా నాగార్జున సాగర్ ఆయకట్టు ప్రాంతం, కోస్తా జిల్లాలలోని నల్లరేగడి భూముల్లో పొటాష్ ఎక్కువగా వున్నదని, భాస్వరం తక్కువగా వుందని ఋజువయింది. అందుకై ఈ ప్రాంతాల్లో పండించే వరి, చిఱుధాన్యాపు పంటలకు విజయ్ 24-24-0 వాడి ఎక్కువ లాభాలు పొందండి.

నాణ్యమైన, నమ్మకమైన విజయ్ ఎరువులు ఆసియాలో పెద్ద, ఆధునాతనమైన వాటిలో ఒకటైన మద్రాస్ ఫర్టిలైజర్స్ కర్మాగారంలో తయారవుతున్నాయి.

విజయ్ ఎరువులనుగురించి పూర్తి వివరాలకు ఈ క్రింది వారిని సంప్రదించండి.

సేలస్ మేనేజర్
మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
44, శాంతి నగర్ కాలనీ
హైదరాబాద్ - 500 028

VIJAY
MADRAS FERTILIZERS

కాంచనగంగ అధిరోహణ

గ్రీన్‌లాక్‌పేస్ క్యాంప్ (సిక్కిం) జూన్ 4— భారత సైనిక దళానికి చెందిన ఇద్దరు పర్వతారోహకులు హిమాలయాలలోని కాంచనగంగ శిఖరాన్ని అధిరోహించి, హిమాలయ పర్వతారోహణ చరిత్రలో నూతనాధ్యాయాన్ని సృష్టించారు.

కాంచనగంగ శిఖరారోహణ అత్యంత క్లిష్టమైంది. 8585 మీటర్ల ఎత్తుగల ఈ శిఖరం ప్రపంచంలోని అత్యంత ఉన్నతమైన శిఖరాలలో మూడవది.

ఈ శిఖరాన్ని అధిరోహించిన మేజర్ ప్రేమ్‌చంద్, వాయు సేనకు చెందిన పర్వతం తూర్పు అంచు మార్గం గుండా ప్రయాణం చేసి శిఖరాన్ని కదిపిన నెల 31వ తేదీ మధ్యాహ్నం అధిరోహించారు.

ఈ శిఖరారోహణ దాలా "థియోత్సాహమైన అనుభవ"మని అయితే, తమ కష్టాలకు తగిన ఫలితం లభించినట్లు మేజర్ ప్రేమ్‌చంద్ పేర్కొన్నారు.

వీరు తాము 'కాంచన గంగ' అధిరోహించినందుకు చిహ్నంగా శిఖరం పైభాగాన జాతీయ పతాకాన్ని, సైనిక పతాకాన్ని ప్రతిష్ఠించారు.

ఆరు గ్రామాల ఓటర్లచే ఎన్నికల బహిష్కరణ

మద్రాసు జూన్ 4— తమిళనాడు శాసనసభకు జరుగనున్న ఎన్నికలను బహిష్కరించాలని మదురై జిల్లా బోడి నాయకనూర్ నియోజక వర్గంలోని ఆరు గ్రామాలకు చెందిన మొత్తం 6500 మంది ఓటర్లు నిర్ణయించుకున్నారు.

కొత్త కుడినీటిపై రెండు వంతెనలు నిర్మించాలని, తమ గ్రామాలకు సరియైన రోడ్డు సౌకర్యం కల్పించాలని 30 సంవత్సరాలుగా తాము కోరుతున్నప్పటికీ ప్రభుత్వం వాటిని నెరవేర్చనందుకు నిరసనగా తాము ఈ నిర్ణయం గైకొన్నట్లు కుడియాపురం పంచాయతి అధ్యక్షుడు శ్రీ వి. లోకయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కృత్రిమావయవాల తయారీలో ఇండియా ప్రతిభ

న్యూయార్క్, జూన్ 4— మొన్న ఇక్కడ ముగిసిన అంతర్జాతీయ కృత్రిమావయవాల ప్రదర్శనలో వర్తమాన దేశాల తరపున పాల్గొన్న ఏకైక దేశం ఇండియా మాత్రమే.

కాన్పూరులోని భారతీయ కృత్రిమావయవాల తయారీ సంస్థ ఈ ప్రదర్శనలో మన దేశపు ప్రదర్శన విభాగాన్ని నిర్వహించింది.

ఈ ప్రదర్శనలో పాల్గొన్న ఇతర దేశాలలో అమెరికా, పశ్చిమ జర్మనీ, బ్రిటన్‌లు ఉన్నాయి.

రైతుల ఇబ్బందులను తీర్చడానికి ప్రత్యేక విభాగం ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 3— ఎరువులు, ఋణం, సాగుకు పెట్టుబడి వంటి వాటిలో పొందడంలో ఎదుర్కొనే సమస్యలు తీర్చడానికి ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తానని ఆయన తెలిపారు.

తీర్థయాత్రలకు వచ్చే యాత్రికులు తమ అమూల్యమైన సలహాలు నిర్మాణాత్మకమైన సూచనలు లిఖితపూర్వకంగా తెలియచేయడానికి వీలుగా ప్రతి మత సంస్థలవద్ద, యాత్రా కేంద్రాలవద్ద సజెషన్ పెట్టెలను (సజెషన్ బాక్సులు) ఉంచడం జరుగుతుందని మంత్రి శ్రీ చొక్కారావు నేడు ప్రకటించారు.

ఆయన నేడు ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తమకు వివిధ వర్గాలద్వారా అందిన సమాచారాన్నిబట్టి తమ పార్టికి ప్రజల మద్దతు పూర్తిగా లభించినట్టు తెలుస్తున్నదన్నారు.

రెండు నెలల జనతా పార్టీ ప్రభుత్వ పాలనలో, ప్రజలు ప్రభుత్వంపై పెట్టుకొన్న అన్ని ఆశలు, కన్నకలలు కల్లలు కావడం అందుకు కారణం అని ఆయన అన్నారు.

దేశంలో శాంతి భద్రతల పరిస్థితి క్షీణిస్తున్నట్టు కనపడుతున్నదని జీవితావసర వస్తువుల ధరలు బాగా పెరిగి పోయాయని అంతేకాకుండా కొరత కూడా ఏర్పడిందని, జనతా ప్రభుత్వం చేసిన వాగ్దానాలు ఇచ్చిన హామీలు కార్యరూపం కాల్పలేదని శ్రీ రెడ్డి పేర్కొన్నారు.

కాంగ్రెసు ప్రభుత్వ నూతన ఆర్థిక కార్యక్రమం కింద హరిజనులకు, గిరిజనులకు పేదలకు భూములను కేటాయించడం జరిగిందని. జనతాపార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆ పార్టీ ప్రభుత్వం వారిని భూముల నుంచి బలవంతంగా వెళ్ళగొట్టడం ప్రారంభించిందని శ్రీ రెడ్డి విమర్శించారు.

హరిజనులు, దుర్బల వర్గాలు మైనారిటీ వర్గాలవారి ప్రయోజనాలను కాంగ్రెసుపార్టీ కాపాడుతుందని ఆయన చెప్పారు.

ఆత్యయిక పరిస్థితి కాలంలో జరిగిన దురాగతాలకు తాము ఇదివరకే క్షమాపణలు చెప్పుకొన్నట్లు శ్రీ రెడ్డి తెలియచేశారు.

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. డి. తివారి తన స్వంత నియోజకవర్గం నుంచి పోటీ చేయడం అన్ని విధాల మంచిది అని శ్రీ బ్రహ్మానందరెడ్డి విలేకరులు అడిగిన ఒక ప్రశ్నకు జవాబు చెప్పారు.

వారు అడిగిన మరొక ప్రశ్నకు ఆయన జవాబుచెబుతూ మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ పార్టీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనడానికి ఇష్టపడినట్టు తెలియచేశారు.

ఇటీవలి లోక్‌సభ ఎన్నికల వరకాలు నుంచి కాంగ్రెసుపార్టీ ఒక గుణపాఠాన్ని నేర్చుకొన్నట్టు అయిన పర్యాంబూ అత్యయికపరిస్థితి కాలంలో జరిగిన పొరపాట్లు పునరావృతంకాకుండా తమ పార్టీ చూస్తుందని శ్రీ రెడ్డి చెప్పారు.

పార్టీ ఫిరాయింపులను అరికట్టే విషయంలో కాంగ్రెసు పార్టీ ముక్తకంఠంగా వున్నట్టు అయిన తెలిపారు. పార్టీ ఫిరాయింపులను నిరోధించడానికి నిర్దేశించిన రూలును ప్రవేశపెట్టే విషయాన్ని జనతా పార్టీ ఒక తీవ్ర సమస్యగా పరిగణిస్తుందా లేదా అన్న సంగతి తమకు తెలియదు అని అన్నారు. జనతా పార్టీ ఆ మాదిరి చట్టాన్ని తీసుకొని రావడం అంటూ జరిగితే జనతా పార్టీ తన ఎన్నికల ప్రణాళికలో దాని గురించి వాగ్దానం చేసిన రోజు నుంచి అది అమలులోకివచ్చేటట్టు చూడాలని అన్నారు.

ప్రతిపక్ష నాయకులతో ప్రభుత్వం చర్చలు

జూన్ 18వ తేదీన జరిగే సూచన

న్యూఢిల్లీ, జూన్ 3— పార్లమెంటు బడ్జెట్ సమావేశంలో చేపట్టే కొన్ని అసక్తికరమైన తర్యంపై జూన్ 18వ తేదీన ప్రతిపక్షంతో ప్రభుత్వం చర్చలు జరపవచ్చు.

పరస్పరింపులు అరవతేదీన జరపాలని తొలుత సంకల్పించారు, నాయకులు అసెంబ్లీ ఎన్నికలలో నిమగ్నమై వున్నందున, ఆ సంప్రతింపులు యిప్పుడు లండనులో ప్రధాన మంత్రుల సమావేశం తరువాత జరుగుతాయి.

పార్టీ ఫిరాయింపుల నిరోధంబిల్లు, లోక్‌పాల్, లోకాయుక్త బిల్లువంటి సమస్యలపై పార్లమెంటు ఉభయసభలలోని ప్రతిపక్ష నాయకులతో ప్రభుత్వం సంప్రతిస్తుందని భావిస్తున్నారు.

దరలను స్థిరంగా స్థిరీకరించడానికి ప్రముఖ పారిశ్రామికవేత్తలు తీసుకున్న నిర్ణయంవల్ల జనతా పార్టీ నాయకులు శ్రీ జగన్నాథరావు జోషీ హర్షం ప్రకటించినట్టు మద్రాసు వార్త.

దేవస్థానం ట్రస్టుబోర్డు సభ్యుల నియామకానికి కొత్త విధానం

—మంత్రి శ్రీ చొక్కారావు వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 3— దేవస్థానాల ట్రస్టు బోర్డులకు సభ్యుల నియామకం విషయంలో ఏ దేవాలయం అభివృద్ధికైనా ఇతోధికంగా కృషిచేసిన వారి సేవలను పరిగణనలోకి తీసుకొని అట్టివారికి ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని దేవాదాయ, ధర్మాదాయ సంస్థల శాఖను స్వీకరించిన రాష్ట్రమంత్రి శ్రీ జె. చొక్కారావు నేడు ఇక్కడ విలేకరులకు చెప్పారు.

దేవాలయ అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో మంచి రికార్డును సాధించిన వారిని ప్రోత్సహించడానికి ఈ కొత్త విధానం అమలుకు ఆసక్తితో ప్రయత్నం చేస్తానని ఆయన తెలిపారు.

దేవాలయ అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో మంచి రికార్డును సాధించిన వారిని ప్రోత్సహించడానికి ఈ కొత్త విధానం అమలుకు ఆసక్తితో ప్రయత్నం చేస్తానని ఆయన తెలిపారు.

ప్రముఖ వేద పండితులు కంఠస్వరాలను (గాత్రాలు) రికార్డు చేయడంజరుగుతుందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం అదికారులు గైకొంటున్న తర్యలు గురించి ఆయన ప్రస్తావించారు.

రెండు నిపుణుల కమిటీలు

భూసార పరిరక్షణ కార్యక్రమం, దుర్భిక్షనివారణ కార్యక్రమం, నన్నకారు రైతుల అభివృద్ధి పథకాల కార్యక్రమాల అమలువల్ల ఇతోధిక ఫలితాలు అందిరావడానికి గైకొనవలసిన తర్యలు గురించి లంగుమూడనలు చేయడానికి నిపుణులతో కూడిన రెండు కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ చొక్కారావు నేడు ప్రకటించారు.

ఆయన నేడు ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెలియచేశారు. రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌తోను, వ్యవసాయ శాఖ కార్యదర్శితోను సంప్రతించిన మీదట నిపుణులతో కూడిన ఈ కమిటీలను నియమించడం జరుగుతుందని అందుకు అవసరమయ్యే అన్ని తర్యలు గైకొంటామని ఆయన స్పష్టం చేశారు.

ఆర్థికంగా లాభదాయకంకాని, దేవాలయ భూముల అమ్మకానికి సంబంధించిన విషయాలను పరిశీలించడానికి త్వరలో ఒక ఉపసంఘాన్ని సమావేశపర్చి ఏర్పాటుచేస్తున్నట్టు మంత్రి శ్రీ చొక్కారావు తెలియచేశారు.

రాష్ట్రంలోని దేవాలయాలకు సుమారు 81 వేల ఎకరాల మాగాణి భూమి 241, 419 ఎకరాల మెట్టభూమివున్నట్టు ఆయన పేర్కొన్నారు.

తిరుమల తిరుపతి దేవస్థానం సహాయ సహకారాలతో 'వేదరక్షణ' పేరిట ఒక పథకాన్ని అమలు చేయడం జరుగుతుంది. స్వరయుక్తంగా వేద పారాయణ చేసే సంప్రదాయాన్ని ఎరిపిస్తిందడమే ఈ పథకం లక్ష్యం.

ఈ పథకంకింద స్థానిక దేవాలయంలో నిత్యం వేదాలను స్వరయుక్తంగా గానం చేసే ఒక పురోహితుడి (ఎందితుడు) నెలకు 300 రూపాయలు క్రమవంతితనానికి నెలకు రెండువందల రూపాయలు గౌరవవృత్తి రూపంలోను ఇవ్వడం జరుగుతుంది.

ఆంగ్లభాషాజ్ఞానంవల్ల కదలలేని స్థితిలో వుండి, తన ఇంటివద్దనే వేదపారాయణ చేసే ప్రతి వేదపండితునికి నెలకు వంద రూపాయలచొప్పున పెన్షన్ రూపంలో చెల్లించడం జరుగుతుంది. అని మంత్రి శ్రీ చొక్కారావు వివరించారు.

ప్రముఖ వేద పండితులు కంఠస్వరాలను (గాత్రాలు) రికార్డు చేయడంజరుగుతుంది. ఈ పథకం కింద ఇప్పటికే ఇరవై మంది వేదపండితులు ఇందులో పాల్గొనడానికి ఇష్టపడినట్టు తెలియచేశారు.

పత్రికా విలేకరులతో ఆంధ్రజ్యోతి ఎడిటర్ సమావేశం

ఆంధ్రజ్యోతి పత్రికా విలేకరులతో ఆదివారం ఉదయం 10 గంటలకు ఎడిటర్ శ్రీ కె. రామచంద్రమూర్తి సమావేశం అవుతారు. ఆసక్తి గల విలేకరులు ఈ సమావేశానికి హాజరుకావలసిందిగా కోరడమైనది.

గోవా అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో టి విడి అనే చోట క్యూలో నిలబడిన ఓటర్లు

దేశంలోని నదీజలాల వినియోగానికి 15 వేల కోట్లతో బృహత్ పథకం

ప్రభుత్వ పరిశీలనలో వున్నట్టు ప్రధాని వెల్లడి

అంతర్జాతీయ జూన్ 3— దేశంలోని అన్నినదుల నీటిని జరిగేటట్టు, విద్యుత్ ఉత్పత్తికి వినియోగించడానికి, పనామ పంపకానికి, నీటి రవాణా మార్గాల అభివృద్ధికి 15 వేల కోట్ల రూపాయలు వ్యయం అయ్యే బృహత్ పథకం ప్రభుత్వం పరిశీలనలో వుందని ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు చెప్పారు.

ఇక్కడి మహిళా సంఘ సభలో ప్రసంగిస్తూ ఉత్తర-దక్షిణ భాగాలకు వంతెనందించి జరుగుతున్న ప్రచారంపట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు ఇది మొత్తంలోను దురదృష్టకరం కూడాను అట్టిదని చెప్పి, దక్షిణాది ప్రజలపై హిందీని బలవంతంగా రుద్దడం జరగదని శ్రీ దేశాయ్ హామీ యిచ్చారు.

అటువంటి భావాలను ప్రచారంచేసే వారిని నమ్మవద్దని ప్రజలను ఆయన కోరారు. ప్రభుత్వ కార్యాలయాలలో రిజైండెరిమెంటుకు సంబంధించిన వాగ్దానం కూడా తప్పుడుగా ప్రచారం చేస్తున్నారని ప్రధాని అన్నారు.

1971 ఎన్నికలలో డి. ఎం. కె తోను, గత లోక్‌సభ ఎన్నికలలో ఎ ఐ ఎ. డి. ఎం. కె. తోను పొత్తు పెట్టుకొని "అవకాశవాది పాత్ర" నిర్వహించినందుకు కాంగ్రెసు పార్టీని ఆయన విమర్శించారు.

గత లోక్‌సభ ఎన్నికలలో జనతా పార్టీ డి. ఎం. కె. తో పొత్తు పెట్టుకొన్నదని ఆయన అంగీకరించారు. కాని, ప్రజలు ఆ పార్టీని (డి ఎం కె ను) ఎన్నికలలో తిరస్కరించినట్టు కనుగొన్న తరువాత, రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో స్వతంత్రంగా పోటీ చేయాలని జనతాపార్టీ నిర్ణయించిందని శ్రీ దేశాయ్ చెప్పారు.

ఎ. ఐ. ఎ. డి. ఎం. కె. తో వ్యతిరేకంగా కూడా పెద్దగా అరోపణలు వున్నాయి. అయితే, ఆ విషయాలు ఎన్నికల సభలలో తాను వెల్లడించలేకపోవడం లేదని ప్రధాని అన్నారు.

దేశాభివృద్ధి, రాష్ట్రాభివృద్ధికి స్వతంత్రమైన, అవిచ్ఛిన్నమైన పరిపాలనను జనతాపార్టీ సమర్థిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలలో సత్సంబంధాలు ఏర్పాటు చేసుకొంటుందని కూడా ఆయన చెప్పారు.

ఎండ తీవ్రంగా వున్నప్పటికీ దాదాపు 20 వేల మంది ప్రజలు ఇక్కడి నెహ్రూ స్టేడియంలో జరిగిన సభకు హాజరయ్యారు.

శ్రీ దేశాయ్ తిరుచ్చి నుంచి కారులో నేడు ఉదయం ఇక్కడకు వచ్చారు. ఆయనవెంట కేంద్ర ఇంధనశాఖా మంత్రి శ్రీ పి. రామచంద్రన్ కూడా వున్నారు.

పూర్వపు కాంగ్రెసు ప్రభుత్వం అమలు పరించిన దుందుడు తర్యలను ప్రస్తావించి, తమిళనాడులో రాష్ట్రపతిపాలన కాలంలో అప్పటి గవర్నర్ తోడ్పాటుతో తిరిగి అధికారంలోకి రాగలమని కాంగ్రెసు భావించిందని, కాని, గత లోక్‌సభ ఎన్నికలలో ఓడిపోవడంతో ఆ పార్టీ (కాంగ్రెసు) ఉత్తర దక్షిణ ప్రాంతాలమధ్య విభేదాలను సృష్టించడం ప్రారంభించిందని, యిప్పుడుకూడా ఆ ప్రచారాన్ని కొనసాగిస్తున్నదని ప్రధాని అన్నారు.

అది దేశశక్తియుత మైనదిగాని, కాంగ్రెసుపట్ల సిరియైనదిగాని కాదని శ్రీ దేశాయ్ అన్నారు.

కేరళలో 'రాజీవ్ స్మారకదినం'

త్రివేండం, జూన్ 3— ఈ రోజును "రాజీవ్‌స్మారక దినం"గా పరిగణించాలని మార్క్సిస్టు పార్టీ నాయకత్వంలోని ఎల్ డి ఎఫ్. ఐ చేసిన విజ్ఞప్తి సమునరించి కేరళలోని వివిధ విద్యా సంస్థల విద్యార్థులు తరగతులను బహిష్కరించి, ప్రదర్శనలు జరిపారు.

కోకా పోటీలలో ఆంధ్రజట్లు క్వార్టర్ ఫైనల్స్‌కు చేరిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఎలూరు, జూన్ 3— ఇక్కడ జరుగుతున్న ఆరవ అఖిల భారత జూనియర్ కోకో పోటీలలో నేడు మూడవరోజు ఎంపాయ్, మహారాష్ట్ర, విదర్భ, ఆంధ్ర కర్నాటక, పశ్చిమ బెంగాల్‌లకు చెందిన బాల, బాలికల జట్లు క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నాయి.

ఢిల్లీ, తెలంగాణా బాలికల జట్లు కొల్హాపూర్, కేరళ బాలుర జట్లు కూడా క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నాయి.

పరిశీలన వివరాలు: బాలికల విభాగంలో మధ్యభారత్‌పై తెలంగాణా 4-1 పాయింట్లతోను, కర్నాటకపై మహారాష్ట్ర 4-2 స్కోర్లతోను, మధ్యప్రదేశ్‌పై విదర్భ అదనపు ఇన్నింగ్సులో ఒక పాయింటు తోను గెలుపొందాయి.

రాజస్థాన్, చండీగఢ్ జట్లమధ్య పోటీ పరిశీలించబడింది. బాలురలో ఉత్తరప్రదేశ్‌పై మహారాష్ట్ర జట్టు 28-4 పాయింట్లతో గెలుపొందింది.

ఉదయం జరిగిన పోటీలలో బాలుర విభాగంలో చండీగఢ్‌పై కర్నాటక, తమిళనాడుపై కొల్హాపూర్ తెలంగాణాపై ఆంధ్ర ఢిల్లీపై పశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్‌పై మధ్యప్రదేశ్ జట్లు విజయాన్ని సాధించాయి. కేరళ, రాజస్థాన్ జట్లమధ్య పోటీ పరిశీలించబడింది.

బాలికల విభాగంలో మధ్యప్రదేశ్‌పై ఆంధ్రజట్టు విజయం సాధించింది.

మధ్యప్రదేశ్‌లో పోలీస్ కాల్పులు: 8 మంది మృతి

భోపాల్, జూన్ 3— దుర్గ్‌జిల్లాలోని బిలాయ్ ఉక్కు కర్మాగారానికి చెందిన ఇద్దరు రాజ్‌హరా గనుల వద్ద ఉద్రిక్తులైన కార్మికులపై నేడు పోలీసులు కాల్పులు జరపడంతో, ఎనిమిది మంది వ్యక్తులు మృతి చెందారు.

తొలుత కార్మికులు నిర్వహించిన ముగ్గురు పోలీసులను రక్షించడానికిగాను పోలీసులు రెండవసారి నేటి మధ్యాహ్నం కాల్పులు జరిపారు.

నక్సలైట్ వాయిదు శ్రీ నియోగిని అరెస్టు చేయడంవల్ల విరసనగా కార్మికులు పోలీసులపై రాళ్లు దువ్వగా వేలువిడుగుమన మూడున్నర గంటలకు పోలీసులు మొదటి పారి కాల్పులు జరిపారు.

రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన వివేదికలు అస్పష్టంగా వున్నాయని, మిగిలిన వివరాలు ఇంకా చేరలేదని పోలీసు అధికార ప్రతినిధి చెప్పారు. పోలీసు ఐ జి. శ్రీ హెచ్. ఎం. జోషీ హుటాహుటిన ఆ ప్రాంతానికి వెళ్ళారు. అదనపు పోలీసు దళాలను ఆ ప్రాంతానికి తరలించారు.

రాష్ట్ర దువ్విన పరిణామం అనేక మంది పోలీసులతోపాటు పౌరులు కార్మికులు కూడా గాయపడ్డారు.

17న కౌన్సిల్ సమావేశాలు ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 3— శాసనమండలి 28వ సమావేశాన్ని ఈ నెల 17వ తేదీ ఉదయం 10 గంటలకు రాష్ట్ర గవర్నర్ శ్రీమతి కాంతా ముఖర్జీ ఏర్పాటు చేశారు.

ఇంటర్మీడియెట్ సప్లిమెంటరీ పరీక్షలకు ఫీజు చెల్లింపు గడువు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 3— సప్లిమెంటరీ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు జూన్ 25వ తేదీలోగా పరీక్ష ఫీజు చెల్లించాలని బోర్డు కార్యదర్శి శ్రీమతి ఎ. వనదాక్షి నేడొక ప్రకటనలో పేర్కొన్నారు.

ఆలస్యపు రెండవ తేదీ వరకు అయిదు రూపాయలు, ఎనిమిదవ తేదీ వరకు పది రూపాయలు, 18వ తేదీ వరకు 25 రూపాయలు 28వ తేదీ వరకు 50 రూపాయల అపరాధ రుసుంతో ఫీజు చెల్లించవచ్చు.

కేంద్ర బడ్జెట్‌లో దీర్ఘకాలిక ఆర్థిక విధానం వెల్లడి

—శ్రీ మధులిమాయే ప్రకటన

అలహాబాద్, జూన్ 3— ఈ నెలలో లోక్‌సభకు సమర్పించే కేంద్ర బడ్జెట్‌లో జనతా పార్టీ ప్రభుత్వం దీర్ఘకాలిక ఆర్థిక విధానాన్ని తెలియజేస్తుందని పార్లమెంటు సభ్యులు, రాష్ట్ర జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ మధులిమాయే చెప్పారు.

నేడిక్కడ ఎత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దరల అదుపుకు జనతా ప్రభుత్వం స్వల్పకాలిక, దీర్ఘకాలిక తర్యలను గైకొంటుందని ఆయన అన్నారు.

వ్యవసాయ ఉత్పత్తులు ప్రత్యేకంగా ఆహార ధాన్యాలు, పప్పులు, నూనెగింజలు, చెరకు వంటి ఉత్పత్తి పెరుగుచుండినప్పుడే పరకు పెరుగుదల సమస్య కాస్తంగా పరిష్కారం అవుతుందని ఆయన అన్నారు. కడచిన 15 సంవత్సరాల కాలంలో పప్పు ధాన్యాల ఉత్పత్తి పూర్తిగా క్షీణించిందని; కాగా జనాభా సుమారు 60 శాతం పెరిగిందని ఆయన చెప్పారు.

గత సంవత్సరం 60 వేల టన్నుల వేరుశనగ గింజలను ఎగుమతి చేయడం వల్ల దేశంలో నూనె గింజల కొరత ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు.

డాక్టర్ లోహియా మృతిపై దర్యాప్తుకు ఆదేశం

శ్రీ రాజ్‌నారాయణ్ ప్రకటన

పతిహారి, (బిహార్) జూన్ 3— సోషలిస్టుపార్టీ నాయకులు డాక్టర్ రామమనోహర్ లోహియా మరణంపై తమళాభాలకాలుల ద్వారా దర్యాప్తు జరపడానికి ఉత్తర్వులు జారీచేసినట్టు కేంద్ర ఆరోగ్య, పౌరుల సంక్షేమశాఖల మంత్రి శ్రీ రాజ్‌నారాయణ్ వెల్లడించారు.

నే దీర్ఘకాల ఎన్నికలవరకూ ప్రసంగిస్తూ, ఆయన పేర్కొంటూ ప్రకటించారు. డాక్టర్ లోహియా మరణానికి సంబంధించిన కొన్ని కాగితాలను తన మంత్రిత్వ శాఖలోని ఒక అధికారి అంతరించారని అవసరమైతే కేంద్ర మంత్రివర్గం అమోదించిన దంతో ఒక న్యాయవిచారణ సంఘాన్ని ఏర్పాటు చేయగలమని ఆయన చెప్పారు.

"శ్రీ వి. గోపాలరావు కాంగ్రెస్‌కు రాజీనామా చేయలేదు"

శ్రీ గోవర్ధనరెడ్డి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 4— మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ కమిటి ప్రధాన కార్యదర్శి శ్రీ వి. గోపాలరావు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయలేదని శాసనసభ్యుడు శ్రీ వి. గోవర్ధనరెడ్డి ఇక్కడ తెలియజేశారు.

శ్రీ రెడ్డి మొన్న ఇక్కడి ఒక పత్రికా ప్రకటన చేస్తూ, శాసనసభ్యుడు శ్రీ వి. హెచ్. శ్రీనివాసరావు గత 30 రోజుల కొంతమంది వర్గంచేతలో పనిచేసి తాను కాంగ్రెస్‌పార్టీకి రాజీనామా చేసినట్టు చేసిన ప్రకటన పత్రికలలో విభ్రాంతి కలిగించిందని శ్రీ గోపాలరావు ఒక ప్రకటన చేసినట్టు చెప్పారు.

బ్యాంకు డిపాజిట్లపై వడ్డీరేట్ల వ్యవస్థలో మార్పులు

రిజర్వుబ్యాంకు ప్రకటించిన విధానం ఎట్ మదురై—రామనాథ్ వాణిజ్య మండలి వార్షిక ప్రకటించినట్టు మదురై వార్త.

తమిళనాడులో జనతా గెలిస్తే సమస్యల పరిష్కారం

కేంద్ర మంత్రి శ్రీ మధు దండావతే ప్రకటన

వెల్లూరు, జూన్ 3— రాష్ట్రంలో జనతాపార్టీ అధికారంలోకి వచ్చినట్లయితే దీనిని సౌభ్రాతృత్వం కలిగిన కేంద్రం, రాష్ట్రాల మధ్య సుహృద్భావ సంబంధాలు పుంటాయని కేంద్ర రైల్వేశాఖామంత్రి శ్రీ మధు దండావతే చెప్పారు.

ఉత్తర అర్కాట్ జిల్లాలో పెద్దు ప్రాంతాలలో జరిగిన ఎన్నికల సభలలో ప్రసంగిస్తూ అయిన ఈ విషయం చెప్పారు. జనతా పార్టీని గనుక అధికారంలోకి పంపిస్తే దీర్ఘకాలంగా అపరిష్కృతంగా వున్న తమిళనాడు సమస్యలు, అధికారంలోకి వచ్చిన పెంపన్ ఎంత పెరుగుగా. తొందరగా అభివృద్ధి పరిస్థితిని ఎత్తివేసిందో, అదే వేగంతో పరిష్కరిస్తుందని శ్రీ దండావతే చెప్పారు.

ప్రాంతీయ పార్టీలు అధికారంలో వుండడం వల్లనే తమిళనాడు సమస్యలు పరిష్కారం కాకుండా వుండి పోయాయన్నారు.

అభివృద్ధి పథకం కింద ఇప్పటికే పూర్తి చేస్తామని, 2 వ హార్బర్లు, అలంపాలెం వద్ద పూర్తి గల వన్నకాలు పైపులను పూర్తి కావస్తున్నవని, ప్రస్తుతం ఈ పథకాలు పూర్తి చేసినట్లయితే అది ఏమేరకు పరిపాలనాపరంగా పరిష్కారం చూపిస్తుందో అయిన అన్నారు.

పల్లె ప్రాంతాలలో వ్యాధి నిరోధక టీకాలు ఇచ్చినప్పుడు ఒక్కొక్కసారి అదేమి గంటలకాలు ప్రయాణం చేయవలసిన స్థితిలో డాక్టర్లు లేనప్పటికీ, మరణ గణం మాత్రం ఓటు స్తుందో అనుమానాస్పదమేనని డాక్టర్ లక్ష్మణరావు చెప్పారు.

అందువల్లనే విశాఖపట్నం గుంటూరు వంటి పెద్ద ఆసుపత్రులలో దీర్ఘ వ్యాధిన 24 గంటల లోపలి వ్యాధి నిరోధకటీకాలు చేయవలసిన అయిన చెప్పారు

పరిశీలకులైన అధికారి, సరియైనవైన వాతావరణంలో పనిచేయవలసినవారు. మానవుని వ్యాధి ప్రతిఘటన శక్తిని పెంపొందించుటకు పోషణనిచ్చేనని అయిన చెప్పారు. వ్యాధులను నివారణ చేయడానికి ఉప్పుల కొంటి మందులు తయారుచేయడం కంటె, పెద్దపెద్ద ఆసుపత్రులు కట్టించడం కంటె వ్యాధి నివారణపట్ల, ప్రజలలో శక్తిని పెంపొందించడం పట్ల శ్రద్ధచూపాలని అయిన కోరారు.

ఆంధ్రప్రదేశ్‌లో వ్యాధిగ్రస్తుల సంఖ్య ఇతర రాష్ట్రాలలో పోలిస్తే ఎక్కువని, ఏ ఇతర రాష్ట్రాలకంటె ఆంధ్రప్రదేశ్‌లో వాడగింతలు ఎందులు ఎక్కువగా అమ్ముతున్నాయని డాక్టర్ లక్ష్మణరావు తెలిపారు.

[illegible] మందులకు [illegible] మందులను అయిన ప్రస్తావిస్తూ, వైద్యశాఖ బోర్డులో కొటి మానవుని బాధలన్నిటి పాపు భూతి తెలిపి అలాంటి కొరవడినందని వైద్య శాస్త్రం ఈవిషయంలో పురోగమించవలసిన్నదని అయిన విమర్శించారు

వ్యాధి నివారణకు ఎక్కువ ఖర్చు పెట్టగలిగితే మనుషుల బాధలను తగ్గించగలమని, రోగి బాధ నివారణను డబ్బులో ముడిపెట్టకూడదని వైద్యరంగంలోని తన సహోద్యోగులకు అయిన విజ్ఞప్తి చేశారు.

ద్రావిడ బ్రాహ్మణ మహాసభ: శ్రీ రావాడ వివరణ

హైదరాబాద్, జూన్ 3— కొనసీమ ద్రావిడ బ్రాహ్మణుల అఖిల భారత మహాసభ మే 19వ తేదీన హైదరాబాదు చిక్కడపల్లిలో శ్రీ రావాడ సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఆ సభలో మాట్లాడుతూ రావాడ మాధవ సుబ్బారావు తొలి సమ్రాట్ ద్రావిడ బ్రాహ్మణులకు చెందిన ఎటువంటి తెలివిగల రాజరిక నాధారం వల్ల పైచదువులకు దోపిడీకి పోతున్నారని, నారికి కూడా పెద్దాట్టు కలలాలు. జలహీన వర్గాలకు ఇస్తున్న సౌకర్యాలనుకలుగజేస్తే చక్కగా ఎటువంటి పైకి రాగలరని అన్నారు. "ఆంధ్రజ్యోతి" 17-5-77 తేదీ సంచికలో ప్రచురించినట్లు తమ కులాన్ని అవసరమైతే కేంద్ర మంత్రివర్గం అమోదించడంతో ఒక న్యాయవిచారణ సంఘాన్ని ఏర్పాటు చేయగలమని అయిన చెప్పారు. అలాగే ఆర్థికపరమైన సహాయాలు చేర్చవలసినవి అయిన చెప్పినట్లు శ్రీ రావాడ సత్యనారాయణ తెలియజేస్తున్నారు

ప్రతిపక్ష నాయకులతో పాక్ ప్రధాని చర్చలు ప్రారంభం

న్యూఢిల్లీ, జూన్ 3— పాకిస్థాన్‌లో నిర్బంధకాలంగా వున్న రాజకీయ సంక్షోభాన్ని అంతం చేసే ప్రయత్నంగా నేటి మధ్యాహ్నం ప్రముఖులు ప్రతిపక్ష పాకిస్థాన్ నేషనల్ అలయన్స్ ప్రతినిధులతో రావల్పిండిలో చర్చలు ప్రారంభమైనాయి

ప్రముఖ్య ప్రతిపక్షపార్టీకి ప్రధాని జుల్ఫికర్ నాయకత్వం వహిస్తున్న పీపుల్స్ పాకిస్థాన్ తెలియచేసింది.

చర్చలు ప్రధానమంత్రి నివాసనివేదికలో జరుగుతున్నాయి పాకిస్థాన్ నేషనల్ అలయన్స్ అధ్యక్షుడు బోలాన్ ఖాన్ మరియు తమ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహిస్తున్నారు.

నేడు చర్చలు రెండు గంటలపాటు జరిగాయి

రెండు రోజుల

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్
[50] ఫారం S. T. U.
స్కీము నెం. 467/77

(ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల రూల్సు 1964 యొక్క 315 వ రూలు)

పటిష్ఠవంతమైన, యుక్తమైన, లాభసాటియైన సక్రమమైన పద్ధతులలో తమ వ్యయీకృతమైన రోడ్డు రవాణా సర్వీసు కలుగజేసే ప్రయోజనం దృష్ట్యా ప్రజా ప్రయోజనానికు అవసరమైనట్లుగా ఈ క్రింది షెడ్యూలు I లో తెలియజేయబడిన ఏరియా/రూటులకు సంబంధించిన రోడ్డు ట్రాన్స్‌పోర్టు సర్వీసును ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ నడిపి నిర్వహించాలని రాష్ట్ర రవాణా సంస్థ అభిప్రాయపడుతున్నది.

షెడ్యూలు II క్రింద తెలియజేయబడినట్లుగా ఇందు నిమిత్తం రాష్ట్ర రవాణా సంస్థ ఒక పథకాన్ని తయారుచేసినది. ప్రజలకు తెలియజేసేందుకు వీలుగా 1939 మోటారు వాహనాల చట్టం సెక్షన్ 68-ఎ లో కోరినట్లుగా ఈ పథకాన్ని ఈ క్రింద తెలియపర్చడమైనది.

షెడ్యూల్ I

1. సంకల్పించిన స్కీముకు సంబంధించిన ఏరియా లేక రూటు.
   ఎ) కావలి – బుచ్చిరెడ్డిపాలెం
   బి) కావలి – జొన్నవాడ
   సి) కావలి – ఇసకపల్లి

షెడ్యూలు II

1. రూటు (బయలుదేరు కేంద్రం మరియు చెర్మినస్ మధ్యగల ముఖ్యమైన స్టేషన్లు మరియు రూటు పొడవుతో రూట్లు యొక్క పేరు)
   ఎ) కావలి – బుచ్చిరెడ్డిపాలెం (వయా) అల్లూరు (59 కి. మీ.)
   బి) కావలి – జొన్నవాడ (వయా) అల్లూరు. రాజుపాలెం. ఎల్లయ్యపాలెం. బుచ్చి & తురిమెర్ల (61 కి. మీ.)
   సి) కావలి – ఇసకపల్లి (వయా) అల్లూరు (56 కి. మీ.)
2. ఏరియా (బయలుదేరు కేంద్రాలు మరియు చెర్మినస్. మధ్యగల ముఖ్యమైన స్టేషన్లు మరియు రూటు పొడవుతో రూట్లు యొక్క పేరు)
3. పట్టణ సర్వీసా లేక మొఫసిల్ సర్వీసా లేక రెండూనా.
4. పూర్తిగా లేదా పాక్షికంగానైనా లేదా ఇతరత్రా ఇతర వ్యక్తులు కాని మినహాయింపులతో రాష్ట్ర రవాణా సంస్థ ఒక్కొక్క రూటులో నడపదలచిన గరిష్ఠ మరియు కనిష్ఠ వాహనాల సంఖ్య.

మొఫసిల్ సర్వీస్–స్టేజి కారేజి.

(ఎ) గరిష్ఠ సంఖ్య.
(బి) కనిష్ఠ సంఖ్య.
(సి) టైపు
(డి) సీటింగ్ కెపాసిటీ

	(ఎ)	(బి)	(సి)
గరిష్ఠ సంఖ్య:	6	4	6
కనిష్ఠ సంఖ్య:	3	2	3

5. పూర్తిగా లేదా పాక్షికంగా గాని లేదా ఇతరత్రా ఇతర వ్యక్తులుగాని మినహాయింపులతో రాష్ట్ర రవాణా సంస్థ ప్రతి రూటులో నడపదలచిన గరిష్ఠ మరియు కనిష్ఠ ట్రిప్పుల సంఖ్య.

దిగువ తెలియపర్చబడిన నోటులో పేర్కొనబడినది మినహా ఉద్దేశింపబడిన రూటులో పూర్తిగా లేదా పాక్షికంగా ఓవర్ లాపింగ్ అయిన రూట్లలో స్టేజి కారేజి సర్వీస్లు కలిగివున్న అట్టి ఇతర వ్యక్తులతో కలుపుకొని ఉద్దేశింపబడిన రూటులో స్టేజి కారేజి సర్వీస్లు కలిగివున్న ఇతర వ్యక్తుల పూర్తి మినహాయింపుతో దిగువ తెలియపర్చబడిన సంఖ్యలు నడుపుటకు ఉద్దేశింపబడినది.

6
3
సెలూన్
33–60 సీటింగ్ కెపాసిటీ

6. ప్రత్యేక సందర్భాలలో వసతిహర్షు డానికి వీలుగాను సర్వీసు నిర్వహణలో రిజర్వులో ఉంచ వలసిన మొత్తం వాహనాల సంఖ్య.

దిగువ తెలియపర్చబడిన నోటులో పేర్కొనబడినది మినహా ఉద్దేశింపబడిన రూటులో పూర్తిగా లేదా పాక్షికంగా ఓవర్ లాపింగ్ అయిన రూట్లలో స్టేజి కారేజి సర్వీస్లు కలిగివున్న అట్టి ఇతర వ్యక్తులతో కలుపుకొని ఉద్దేశింపబడిన రూటులో స్టేజి కారేజి సర్వీస్లు కలిగివున్న ఇతర వ్యక్తుల పూర్తి మినహాయింపుతో దిగువ తెలియపర్చబడిన రౌండ్ ట్రిప్పులు నడుపుటకు సంకల్పించబడినది.

	(ఎ)	(బి)	(సి)
గరిష్ఠ సంఖ్య:	6	4	6
కనిష్ఠ సంఖ్య:	3	2	3

7. వాహనాలకు హౌసింగ్, నిర్వహణ, మరియు మరమ్మతులకు చేయబడిన ఏర్పాట్లు.

ప్రస్తుతంవున్న మరియు ఉద్దేశింపబడిన ఎమ్.ఎస్.ఆర్.టి.సి. డిపోలు హౌసింగ్ నిర్వహణ మరియు వాహనాల మరమ్మత్తు పొడర్యాలను సమకూరుస్తాయి

8. ప్రయాణికుల పొడర్యానికి, పొలభ్యానికి చేయబడిన ఏర్పాట్లు.

ముఖ్యమైన బ్రాంచీ కేంద్రాల వద్ద బస్ స్టేషనులు మరియు దార్కిక్కన పెట్టెలు నిర్మించాలని సంకల్పించబడినది. దీనికి అవసరంగా పనిచేసే కాలంలో ముఖ్యమైన ప్రదేశాలలో మంచినీటి పొడర్యాల ఏర్పాటుచేయడానికి సంకల్పించబడినది.

9. రూటులో సర్వీసులకు సంబంధించిన టైంటేబుల్స్ ప్రచురణను ప్రదర్శించుట సంకల్పించిన స్థాయిలు మరియు పోస్టులకు చేయబడిన ఏర్పాట్లు.

బస్ స్టేషన్లు నిర్మించాలని సంకల్పించిన అన్ని ప్రధాన బ్రాంచీ కేంద్రాల వద్ద టైము టేబుల్ బోర్డులు ప్రదర్శించబడతాయి.

10. ప్రయాణికుల అవసరంగా రూట్ గ్రిడ్ నీటుకు పెళ్ళడానికి అవసరం తిందాలని సంకల్పించబడిందా

ప్రయాణికులకు మరియు వారి వ్యక్తిగత లగేజికి అవసరంగా లార్జ్ పత్రికల వార్తిన్ను, వస్తువులు సంబంధాని వార్తిన్ను మరియు పోస్టులమీదుగా సంచులు అమ్మకం చేయబడతాయి.

11. రాష్ట్ర రవాణా సంస్థ సమర్పించాలని అభిలషించే ఏ ఇతర సమాచారమైనా.

—

(సం) ఆర్. ప్రభాకరరావు.
జాయింట్ మేనేజరు,
ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్
రాష్ట్ర రవాణా సంస్థ.

ముషీరాబాద్
హైదరాబాదు–20
తే. 7–6–1977

నోటు: ప్రతిపాదించిన రూటులో 8 కిలోమీటర్ల మించకుండా దాటిపోవునటి అట్టి రూటు లేదా రూట్లలో ప్రస్తుతం స్టేజి క్యారేజి సర్వీస్లు కలిగివున్నవారికి ఈ స్కీము వర్తించదు

ఉత్తర, దక్షిణ దేశాల ఆర్థిక మహాసభ సమాప్తి

—ఫలితాలపై తీవ్ర అసంతృప్తి

పారిస్, జూన్ 4 — ఉత్తరాది, దక్షిణాది దేశాల ఆర్థిక సహకార మహాసభ నేటి తెల్లవారుజామున ముగిసింది. 40 గంటలపాటు ఎతబాటిగా జరిగిన చివరి సమావేశంలో 9 దేశాల సంయుక్త ప్రకటనను ఆమోదించారు. ఈ సంయుక్త ప్రకటనలో చెప్పుకోదగిన అంశాలు లేవు.

ఈ మహాసభలో పారిశ్రామిక ప్రజాస్వామ్య దేశాలు, మూడో ఎగుమతి దేశాలు, ఇరువర్గ వర్తమాన దేశాలు మొత్తం 27 దేశాలు పాల్గొన్నాయి

పారిశ్రామిక దేశాలకు ఇంధనం సరఫరా, వర్తమాన దేశాలకు ఋణ సహాయం కేటాయింపులో సంయుక్త ప్రకటనలో ఒప్పందాలు కుదిరినందుకు పారిశ్రామిక దేశాలు, వర్తమాన దేశాలు కూడా సంతృప్తిని ప్రకటించాయి.

సహకారంలో పాల్గొన్న దేశాలమంత్రులు పరిధులో అభివృద్ధి సంయుక్త ప్రకటనలోని ప్రతిపాదనను అతికష్టంగా సరి కిలించి తుది ఆమోద ముద్రవేశారు.

మహాసభలో అంగీకారం కుదరని అంశాలు 21 కాగా, ఇందనం, ముడి పదార్థాలు, అభివృద్ధి సహాయం వివరాలలో 20 అంశాలలో మటుకు అంగీకారం కుదిరింది.

మహాసభ సహ అధ్యక్షులు, కెనడా ప్రతినిధి శ్రీ ఆలన మెక్‌ఈచిన్ విలేకరులతో ప్రసంగిస్తూ ఇందనం సరఫరాలో ఒక ఒప్పందం కుదురుతుందన్న గట్టి విశ్వాసంతో వున్నామని. ఈ మహాసభ ఫలితంలో పారిశ్రామిక దేశాల ప్రజలు కనీస చెందిన ఆశ్చర్యం లేదని పేర్కొన్నారు.

జి.వి.రాజా ఫుట్‌బాల్ పోటీలలో గోవా జట్టు క్వార్టర్ ఫైనల్స్ చేరిక

త్రిచూర్, జూన్ 4—కేరళ రోడ్డు రవాణా సంస్థ జట్టుపై 3–1 గోల్స్ తేడాతో విజయం సాధించిన సెహ్రా స్పోర్ట్స్ క్లబ్ (గోవా) జట్టు జి.వి. రాజా స్మారక అఖిల భారత ఫుట్‌బాల్ క్వార్టర్ ఫైనల్సుకు చేరుకున్నది. గోవా జట్టు క్వార్టర్ ఫైనల్స్‌లో ఇండియన్ నేవీతో విద్రోహాదళం జట్టుతో ఆడుతుంది.

క్రీడాకారులకు కలకత్తా స్పోర్ట్స్ జర్నలిస్టుల క్లబ్ అవార్డులు

కలకత్తా, జూన్ 4—వివిధ క్రీడలలో నైపుణ్యతను ప్రదర్శించిన పలువురు క్రీడాకారులకు "1976 ఉత్తమ క్రీడాకారుల అవార్డు"లను నిన్న కలకత్తా స్పోర్ట్స్ జర్నలిస్టుల క్లబ్ ఇక్కడి ప్రకటించింది

సలామన్‌సింగ్ (క్రికెట్), లతీఫుద్దీన్ (ఫుట్‌బాల్), తరంత్ బోస్ (హాకీ), బుస్ కిస్తివాల్ (వాలీబాల్), మిసీ బాలానాథ్ (స్విమ్మింగ్), ప్రకాశ్ హాల్దార్ (కబడ్డీ), సోమెన్ గంగూలీ (టేబుల్ టెన్నిస్), మిస్. సావిత్రి హూరీ (అథ్లెట్) లకు ఈ అవార్డులను ప్రదానం చేయనున్నట్లు క్లబ్ నిన్న ఒక ప్రకటన చేసింది.

వరల్డ్ కప్ హాకీ పోటీలకు భారత క్రీడాకారుల ఎన్నిక

బొంబాయి, జూన్ 4— వచ్చే సంవత్సరం మార్చిలో అర్జెంటీనాలో జరిగేవున్న ప్రపంచ కప్ హాకీ పోటీలలో పాల్గొనే భారత జట్టుకు 25 మంది క్రీడాకారులను భారత హాకీ సమాఖ్య ఎన్నిక చేసింది. అదుగుడు ఆడనపు ఆటగాళ్ళను కూడా సమాఖ్య నిర్ణయించింది. వీరందరికీ ఈ మాసంలో బెంగుళూరులో శిక్షణ ఇస్తారు. అక్కడి వారు ప్రదర్శించిన నైపుణ్యత ప్రాతిపదికపై తుది జట్టును ఎన్నిక చేస్తారు. గత్యంలో కొలంబోపూర్‌లో జరిగిన పోటీలలో ప్రపంచ కప్‌ను భారత జట్టు గెలుచుకున్న సమయం పాఠకులకు గుర్తుండే వుండాలి.

ఆకాశవాణి

సోమవారం, జూన్ 6

విజయవాడ

ఉ॥ 8.30 మంగళ్యాది ఆలాపన: గానం. ఉ॥ 11.45 చిత్రతరంగిణి. సా॥ 7.15 పంటపిచుకలు–11వ వార్షికోత్సవం: రూపకం సమర్పణ: వైజాసుందరరావు. 8.00 యువవాణి. 9.15 మధుపర్కం. 9.30 ఎం. ఎస్. బాలసుబ్రహ్మణ్యశర్మ: గానం: అతెళ్ళ మరిశెట్టిసత్యశర్మ: వయోలిన్ మరుళ్ళపాడి శ్రీరామమూర్తి: మృదంగం.

హైదరాబాద్–ఎ

ఉ॥ 7.11 లలిత సంగీతం: ఆర్. హనుమంతరావు. 7.30 చిత్రసీమ. సా॥ 1.30 సి. ఇందిరామణి: గానం. సా॥ 8.45 సి. మధుగా బాబాజి: మృదంగం.

విశాఖపట్టణం

ఉ॥ 8.30 ఎం. ఎల్. వి. ఎస్. మహాలక్ష్మి: గానం. 9.05 సినిమా పాటలు. మ॥ 12.00 మధురసంగీత. 1.15 హిందీ సినిమా పాటలు. 1.30 మధురిమ. సా॥ 7.15 శ్రీకాకుళం జిల్లాలో వార్తావళి రకాలు. నాదుమళ్ళ వెంకటం: సి. శంకరరావు. 8.00 డొంకరాయి కనకదుర్గా అర్బన్ అభివృద్ధి సహకార సంస్థ కార్యక్రమం. 8.30 శ. వీరభద్రరావు: మృదంగం.

కడప

ఉ॥ 7.30 వి. అనసూయాదేవి: వీణ. 8.30 చిత్రమంజరి. మ॥ 12.05 రాజేశ్వరి ఎద్దనాథన్: వీణ. 1.00 చిత్రలహరి. సా॥ 6.10 అభిరుచి. 7.15 ఆకాశాన సాగు. నా అనుభవం. ఒరిసాపాడు బైజుపురి ఎరి ఉయుం. 8.00 స్వీయకవిత. అబ్దుల్ బాదర్. యువశక్తి దేశాలి రక్త. డా॥ ఎస్. శ్రీదేవి: యువవాణి–క్రీడలు: పి. రామచంద్రుడు.

మద్రాసు–ఎ

ఉ॥ 7.00 ఈనాటి సంకీర్తనాలు: వీణ. 8.00 టి. రుక్మిణి: గానం. మ॥ 12.02 ఎం. డి. మణి. నాదస్వరం: టి. ఎం. తవరాజన్: తవిల్. 1.00 టి. వి. రత్నం: ఎ. ఎల్. రాఘవన్. 1.30 మధురిమ: గానం. 2.30 కె. సి. మధ్యాహ్నం: గానం. సా॥ 8.40 తెలుగులో లలిత సంగీత ప్రసంగం. 9.10 టి. వి. రత్నం: గానం: ఎ. కాళహస్తి: నాదస్వరం: టి. కె. వేణుగోపాల్: వయోలిన్: కోయంబత్తూరు ఎస్. రామస్వామి: మృదంగం.

మరి మూడు కేసులలో సంజయ్ గాంధీకి యాంటిసిపేటరీ బెయిల్

ఢిల్లీ హైకోర్టు మంజూరు

న్యూఢిల్లీ, జూన్ 4— శ్రీ సంజయ్ గాంధీపై హైకోర్టులో వి. వి. సి. దాఖలు చేసిన మూడు కేసులలో ఆయనకు యాంటిసిపేటరీ బెయిల్ మంజూరు అయ్యింది.

శ్రీ గాంధీకి సంబంధించిన కేసు కాలాకు కొన్ని వస్త్రపుల కొనుగోలు అక్రమణగల కేసుపై గత శనివారం శ్రీ సంజయ్‌కి ఒక యాంటిసిపేటరీ బెయిల్ మంజూరైంది.

ఇవాళ శ్రీ సంజయ్ యాంటిసిపేటరీ బెయిల్ కోసం దరఖాస్తు చేసిన మూడు కేసులలో వ్యక్తిగతంగా అయన పేరు ప్రస్తావన లేదు. అయితే ఆ మూడు కేసులలో వున్న మూడు కంపెనీలలో అయన డైరెక్టరు గనుక, ఆ కేసు కాగా వేమోనని అయన భయపడుతున్నారు. అరోపణలన్ని మూడుకంపెనీలు మెస్సర్స్ మారుతి టెక్నికల్ సర్వీసెస్ ప్రైవేటు లిమిటెడ్, మెస్సర్స్ మారుతి హెవీ వెహికల్స్ ప్రైవేట్ లిమిటెడ్, మెస్సర్స్ మారుతి లిమిటెడ్.

ఉద్యోగులకు స్వచ్ఛందంగా రిటైర్ అయ్యే అవకాశం

కేంద్ర ప్రభుత్వం నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 4— అమోదించిన 20 సంవత్సరాల సర్వీసు పూర్తయిన తరువాత స్వచ్ఛందంగా రిటైర్ అయ్యే అవకాశం తమ ఉద్యోగులకు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిశ్చయించింది.

దామాషా ప్రకారం ఈ ఉద్యోగులు పెన్షన్ పొందే అర్హత కలిగివుంటారు. కాగా ముందుగా అనుమతి సంపాదించిన తరువాత మాత్రమే రిటైర్ కావడానికి అనుమతించడం జరుగుతుంది.

పరిపాలన సంస్కరణల కమిషన్ చేసిన సిఫారసులను పరిశీలించిన అనంతరం కేంద్ర మంత్రివర్గం ఆమోదించినది.

ప్రజా గృహనిర్మాణ పథకం కింద ఇప్పటి కట్టడానికి ప్రస్తుత సంవత్సరానికి 4.31 కోట్ల రూపాయలను కర్ణాటక ప్రభుత్వం మంజూరు చేసినట్లు బెంగుళూరు వార్త.

రైల్వే సమ్మెలో బర్తరఫ్ అయిన ఉద్యోగుల పునర్నియామకం హర్షి

మద్రాసు జూన్ 4— 1974 రైల్వే సమ్మెలో ఉద్యోగాలు కోల్పోయిన రైల్వే ఉద్యోగుల పునర్నియామకం కార్యప్రణాళికను వారాల "రికార్డింగ్"లో పూర్తి అయినందుకు రైల్వేశాఖ మంత్రి శ్రీ మధు దండావతే తన సంతృప్తిని వ్యక్తం చేశారు.

ఇక్కడకు సమీపంలో వున్న పెరంబూరులోని రైలుపెట్టెల తయారీ కర్మాగారం పిల్చారిని ఉద్దేశించి శ్రీ దండావతే మాట్లాడుతూ ప్రసంగిస్తూ, కార్మిక సంఘాలు ఎంత ఎక్కువగా పెరుగుతుంటే, అంతగా ఉత్పత్తి పెరుగుదల జరుగుతుందని, ఆ మేరకు దేశ ఆర్థికపరిస్థితి అభివృద్ధిచెందుతుందని అన్నారు.

"కార్మిక సంఘాలకు కార్మికులకొక్కరు వ్యక్తంచేసే హక్కుఉన్నది. అయితే అదే సమయంలో వాటి పరిధి అవి కర్తవ్యం చేసే విధంగా మీరు వాటికి తెలియజెప్పాలి" అని శ్రీ దండావతే ఉద్యోగులను కోరారు.

ప్రభుత్వం కార్మికులు, కార్మిక సంఘాలు సహకరించగలిగితే వారు తమ పూర్తి సహకారాన్ని అందజేయగలరని మంత్రి అన్నారు.

కార్మిక సంఘాలలో ప్రస్తుతం వున్న సమస్యలు, కర్మాగారంలోని కార్మికుల సామర్థ్యం ఇవన్నీ కూడా ఇదే విధంగా కొనసాగగలవన్న ఆశాభావాన్ని మంత్రి వ్యక్తం చేశారు.

రైల్వే అధికారులకు సలహా

ఉద్యోగుల సమస్యలను, ప్రజల కష్టాలను గురించి పరిశీలించేటప్పుడు సహకార ధోరణిని అనుసరించవలసిందిగా రైల్వే అధికారులకు శ్రీ దండావతే తెలియజెప్పారు. ఉద్యోగుల సమస్యలను సత్వరం పరిష్కరించడానికి కృషి చేయాలని అయన వారిని కోరారు.

శ్రీ దండావతే మొన్న ఇక్కడి డివిజన్ రైల్వే కార్మికుల సమావేశంలో ప్రసంగించారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి 10 వ హైదరాబాద్ రాక

హైదరాబాద్, జూన్ 4— కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ఈ నెల పదవ తేదీన ఇక్కడకు వస్తున్నట్లు హోంశాఖ మంత్రి శ్రీ ఆర్. వీరారెడ్డి తెలియజేశారు. అయన ఇక్కడ ఒకరోజు వుంటారు.

తమిళనాడులో మూడు రోజులపాటు ఎన్నికల ప్రచారం చేయడానికి అయన వచ్చే ఎదిన చేసిన విజ్ఞప్తిని లేదనుకుంటారు. పదవ తేదీ ఉదయం అయన ఇక్కడకు వస్తారు.

విశాఖపట్టణం పోర్టుట్రస్టు టెండరు నోటీసు

బావిలేని ఇంకిపోయిన ఇండస్ట్రియల్ ఏరియాలోని ఇ. ఓ. సి. ఎక్స్‌టెన్షన్ కాంపౌండ్ గోడ నిర్మించుట కొరకు రిజిస్టర్ చేసిన సంస్థలు మాత్రమే పాల్గొనగలిగిన టెండరు అమ్మకపు కరంపూర్తి నుండి 14.6.77 తేదీ మధ్యాహ్నం 2.00 వరకు కోరబడుతున్నవి. (స్టేజీ నెం. 1 అంచు. 66 000/–) టెండర్లు తెరిచే అదేరోజు మ॥ గం. 2.00 లకు తెరవబడును. టెండర్లు 14.6.77 తేదీ వరకు చెల్లుబాటు అయ్యేలాగున ఎక్కడ గండలో ఆమోదించబడును. పై తెలిపిన సమయము అర్హతా లేక టెండర్లు ఏ కారణం లేకుండా తిరస్కరించుటకు గాను ఇదివరకే అర్హత పొందిన కంపెనీలు మాత్రమే పాల్గొనగలరు. పూర్తి వివరములకు పోర్టు ట్రస్టు అధికారి (అడ్మినిస్ట్రేషన్) వారికి వ్రాయండి. టెండర్ ఫారంలు పోర్టు ట్రస్టు ఆఫీసు నుండి రూ. 10/–లకు పొందగలరు. టెండర్ ఫారంలు పోర్టు ట్రస్టు (అడ్మినిస్ట్రేషన్) వారికి వ్రాసి పొందవలెను. పోస్టులు ద్వారా పంపబడును టెండర్ డాక్యుమెంట్లు మరియు పోస్టు ఖర్చులు ప్రతిది వ్రాసి పొందిన రొమ్ము పట్టి పరిస్థితులలోనూ వాపసు ఇవ్వబడదు.

పై వాటికి సంబంధించి కలుగజేసిన ఏ కారణము చూపకనే ఎవరికైనా టెండరు ఎత్తివేయు ఇవ్వ వికారించు అధికారము చీఫ్ ఇంజనీరు, కళాసంబంధం పోర్టుట్రస్టు, వారు రిజర్వుచేసుకొని వున్నారు.

చీఫ్ ఇంజనీర్

ఉచితము! ఉచితము!

తెల్లమచ్చలు

అన్నిరకాల మచ్చలను, ఎదురురంగును మా ప్రత్యేక మందు అయిదు రోజులలో మాయమైనవి త్వరలోనే దద్దురు మామూలు రంగు పొందును. ప్రచారమునిమిత్తం ఒక సీసాయందు ఉచితంగా పంపబడును. వెంటనే వ్రాయండి. వివరాలకు:
BHARAT AYURVEDASHRAM
P. O. Katri Sarai (Gaya)

పరీక్షిత ప్రకటనలు

పుస్తకములు

వేదమత పద్య రత్నాకరము
2500 పద్యములకు తాత్పర్యం
వెల రూ. 20/– పోస్టేజి అదనం
బాలసరస్వతి బుక్ డిపో,
మద్రాసు–1. ఫోన్ : 23868

వైద్యము

వైద్యులు ప్రభుత్వం గుర్తించిన
H.L.M.S, H.M.B.S, H. M. D.S, B. M. D, & R. M. P. లు పొందుటకు రు. 3/– ఎం. ఓ. చేయండి
జ్యోతి జ్యోస్యశ్రీ, వత్తైనవల్లి–522409

ఎడ్యుకేషనల్

ది దాసర్లి కాలేజీ అఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్, బాపట్ల

సీనియర్ ఇంటరు మరియు సీనియర్ డిగ్రీ క్లాసులను 13.6.77 సోమవారం ఉదయం గం 10.00 లకు పున ప్రారంభించబడును.

ప్రిన్సిపాల్

కొంపల్సు ఉచితం

ప్రసిద్ధి చెందిన మా అట్టపెట్టెలు & కాటన్ కార్టెన్లు, బెడ్‌షీట్లు పగ్గెరాలకు కమిషన్ పద్ధతిపై రిటైలు సేల్సుల ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను. వ్రాయండి THIAGU COTTAGE INDUSTRIALS BHAVANI-638301, Tamilnadu

EDUCATIONAL

మాంటిసోరి విద్యాసంస్థ
పున్నమ్మతోట, విజయవాడ–10
పునఃప్రారంభము 6–6–77
(మంచి పరిజ్ఞానము పొందినవారిని అధ్యాపకులు:– ప్రెప్‌కి. 7 వ తరగతి 10 వ తరగతి (S.S.C), డీయెడ, జూనియర్, తరగతులకు, వీణ, భరతనాట్యము, గాత్ర సంగీతము – హైపు టైపింగ్, కుట్టుపని–తరగతులకు శిక్షణ:– ఉత్తమ ఉపాధ్యాయులచే అధ్యక్షురాలు, కార్యదర్శులతో పనితీ గృహము వివరములు విద్యాసంస్థలో తమగోవలెను.
కరస్పాండెంటు.

నిరుద్యోగముతో బాధపడుచున్నారా?

నెలకు 250/– నుండి 1000/–వరకు సంపాదించుకొనవచ్చును.
6 దినములలో మంచి రేడియో ఇంటి వద్ద తండి రేడియో, బ్రాడ్కాస్టర్, చేపరిపార్టరు, యాంప్లిఫయర్సు, మరియు స్టీరియో సిస్టమ్స్ రిపేరింగ్‌లో అత్యుత్తమ శిక్షణ.
వివరములకు:
మారుతి రేడియో హౌస్
కిన్ లైన్: అరండల్ పేట,
గుంటూరు—522 002

ప్రకటన

తక్కువ రిజిస్ట్రేషన్ మరియుంటలి
మహిళా కళాశాల
శ్రీరామపురం, పీమవరంనకు హయ్యర్ ఎడ్యుకేషన్, A. P., హైదరాబాద్ ఆంధ్రా యూనివర్సిటీ వారి లేఖద్వారా వచ్చిన కళాశాల కరస్పాండెంటుగా శ్రీమతి వి. కృష్ణకుమారిని నియమించారని పదవి కరస్పాండెంటు మీద్దులో మంచెన లీలావతమ్మగారికిగాని మరి ఎవ్వరికిగాని నట్టి పదవిలేదు. శ్రీమతి మంచెన లీలావతమ్మగారు తాను పనిచు కళాశాలకు కరస్పాండెంటులనని చేయుచున్న ప్రకటన నమ్మవద్దని కుందుమూలముగా తెలియ జేయబడినది.

ఇట్లు,
కళాశాల కార్యవర్గము.

కోర్టు నోటీసు

నెల్లూరు సివిల్ కోర్టులో
E. P. 32/76
తదుపరి OS. 78/74
గౌరి ఫైనాన్స్‌కార్పొరేషన్ తదుపరి DHR (Regd.) (వాది)
Vs
2. B బుల్లయ్య S/o రామయ్య పాకిస్. నెల్లూరు నవాబుపేట బంగ్లాలోని— (ప్రతివాది)

2 వ ప్రతివాదికి పేరం నోటీసు

పై సందర్భ ప్రతివాది తులూమాస్ట్రీర్తిని పేరం చేయు నిమిత్తం వాది పేరమునకు కోరియున్నాడు. అందు నిమిత్తము 2 వ ప్రతివాదికి యేమైన అభ్యంతరమున్న పక్షాన తే 20–7–1977 ది నాడు 10.30 గంటలకు పైకోర్టువారి ముందు హాజరై తెలుపుకోవలసిన లేనిపక్షాన ఎప్పుడూగా తీర్పు జరుపబడును M. గోపాలాచారి
నెల్లూరు B.A-B.L.
13.6.77 (వాది) డిక్రీహోల్డరు అడ్వకేటు

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్
[50] ఫారం S. T. U.
స్కీము నెం. 468/77

(ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల రూల్సు 1964 యొక్క 315 వ రూలు)

పటిష్ఠవంతమైన, యుక్తమైన, లాభసాటియైన సక్రమమైన పద్ధతులలో తమ వ్యయీకృతమైన రోడ్డు రవాణా సర్వీసు కలుగజేసే ప్రయోజనం దృష్ట్యా ప్రజాప్రయోజనానికు అవసరమైనట్లుగా ఈ క్రింది షెడ్యూలు I లో తెలియజేయబడిన ఏరియా రూటులకు సంబంధించిన రోడ్డు ట్రాన్స్‌పోర్టు సర్వీసును ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ నడిపి నిర్వహించాలని రాష్ట్ర రవాణా సంస్థ అభిప్రాయపడుతున్నది.

షెడ్యూలు II క్రింద తెలియజేయబడినట్లుగా ఇందు నిమిత్తం రాష్ట్ర రవాణా సంస్థ ఒక పథకాన్ని తయారు చేసింది. ప్రజలకు తెలియజేసేందుకు వీలుగా 1939 మోటారు వాహనాల చట్టం సెక్షన్ 68 ఎ లో కోరినట్లుగా ఈ పథకాన్ని ఈ క్రింద తెలియపర్చడమైనది.

షెడ్యూలు I

1. సంకల్పించిన స్కీముకు సంబంధించిన ఏరియా లేక రూటు
   ఎ) గూడూరు–దుగరాజపట్నం
   బి) గూడూరు–పల్లం
   సి) పల్లం–వీమునివారిపాలెం

షెడ్యూలు II

1. రూటు (బయలుదేరు కేంద్రం మరియు చెర్మినస్ మధ్యగల ముఖ్యమైన స్టేషన్లు మరియు రూటు పొడవు)
   ఎ) గూడూరు–దుగరాజపట్నం (వయా) నాయుడుపేట, చిట్టమూరు మరియు చుట్టూం (41 కి.మీ.)
   బి) గూడూరు–పల్లం (వయా) నాయుడుపేట (56 కి. మీ.)
   సి) పల్లం–వీమునివారిపాలెం (వయా) పాయిదుపేట, మాకూరుపేట మరియు ఇంది (72 కి.మీ.)
2. ఏరియా (బయలుదేరు కేంద్రాలు మరియు చెర్మినస్. మధ్యగల ముఖ్యమైన స్టేషన్లు మరియు రూటు పొడవుతో రూట్లు యొక్క పేరు.)
3. పట్టణ సర్వీసా లేక మొఫసిల్ సర్వీసా లేక రెండూనా.
4. పూర్తిగా లేదా పాక్షికంగా గాని లేదా ఇతరత్రా ఇతర వ్యక్తులు గాని మినహాయింపులతో రాష్ట్ర రవాణా సంస్థ ఒక్కొక్క రూటులో నడపదలచిన గరిష్ఠ మరియు కనిష్ఠ వాహనాల సంఖ్య.
   (ఎ) గరిష్ఠ సంఖ్య
   (బి) కనిష్ఠ సంఖ్య
   (సి) టైపు
   (డి) కెపాసిటీ

మొఫసిల్ సర్వీస్—స్టేజి కారేజి

దిగువ తెలియపర్చబడిన నోటులో పేర్కొనబడినది మినహా ఉద్దేశింపబడిన రూటులో పూర్తిగా లేదా పాక్షికంగా ఓవర్ లాపింగ్ అయిన రూట్లలో స్టేజి కారేజి సర్వీస్లు కలిగివున్న అట్టి ఇతర వ్యక్తులతో కలుపుకొని ఉద్దేశింపబడిన రూటులో స్టేజి కారేజి సర్వీస్లు కలిగివున్న ఇతర వ్యక్తుల పూర్తి మినహాయింపులతో దిగువ తెలియపర్చబడిన సంఖ్యలు నడుపుటకు ఉద్దేశింపబడినది.

2
1
సెలూన్
33–60 సీటింగ్ కెపాసిటీ.

గరిష్ఠ సంఖ్య:	2	2	4
కనిష్ఠ సంఖ్య:	1	1	2

5. పూర్తిగా లేదా పాక్షికంగా గాని లేదా ఇతరత్రా ఇతర వ్యక్తులుగాని మినహాయింపులతో రాష్ట్ర రవాణా సంస్థ ప్రతిరూటులో నడపదలచిన గరిష్ఠ మరియు కనిష్ఠ ట్రిప్పుల సంఖ్య.

దిగువ తెలియపర్చబడిన నోటులో పేర్కొనబడినది మినహా ఉద్దేశింపబడినరూటులో పూర్తిగా లేదా పాక్షికంగా ఓవర్ లాపింగ్ అయిన రూట్లలో స్టేజి కారేజి సర్వీస్లు కలిగివున్న అట్టి ఇతర వ్యక్తులతో కలుపుకొని ఉద్దేశింపబడిన రూటులో స్టేజి కారేజి సర్వీస్లు కలిగివున్న ఇతర వ్యక్తుల పూర్తి మినహాయింపులతో దిగువ తెలియపర్చబడిన రౌండ్ ట్రిప్పులు నడుపుటకు సంకల్పించబడినది

	(ఎ)	(బి)	(సి)
గరిష్ఠ సంఖ్య:	2	2	4
కనిష్ఠ సంఖ్య:	1	1	2

6. ప్రత్యేక సందర్భాలలో వసతిహర్షుడానికి వీలుగాను సర్వీసు నిర్వహణలో రిజర్వులో ఉంచ వలసిన వాహనాల సంఖ్య.

ప్రాంతంలో షెడ్యూలు సర్వీసులలో నిర్వహించుటకు కావలసిన మొత్తం సంఖ్యలో 12½% రిజర్వుగా ఉంచబడును.

7. వాహనాలకు హౌసింగ్, నిర్వహణ, మరియు మరమ్మతులకు చేయబడిన ఏర్పాట్లు.

ప్రస్తుతంవున్న మరియు ఉద్దేశింపబడిన ఎమ్.ఎస్.ఆర్.టి.సి. డిపోలు హౌసింగ్ నిర్వహణ మరియు వాహనాలమరమ్మత్తు పొడర్యాలను సమకూరుస్తాయి.

8. ప్రయాణికుల పొడర్యానికి పొలభ్యానికి చేయబడిన ఏర్పాట్లు.

ముఖ్యమైన బ

శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటీ, తిరుపతి

టెండరు నోటీసు

శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటీ ఆవరణలో దిగువ తెలియపరచబడిన పని చేయుట కొరకు సీలువేసిన టెండర్లు డూప్లికేటులో అనుభవము గల సివిల్ కంట్రాక్టర్ల నుండి కోరబడుచున్నవి.

పనియొక్క పేరు	ఎస్టిమేటు మొత్తం	టెండరు డాక్యుమెంట్ల అరీదు (వాపసు ఇవ్వబడినది)	చెల్లించవలసిన సివిల్ టెండరు డిపాజిట్	పని పూర్తి చేయు కాలము
శరణలోని భవనములకు వాటర్ వాషింగ్ మరియు కలరీ వాషింగ్ వేయుటకు	రు. 44,640-/	రు. 10/-	రు. 670/-	రెండు నెలలు

టెండరు పెడ్యూళ్ళు మరియు ఇతర వివరములు కొరకు రు 10/-లకు రిజిస్ట్రార్, ఎస్. వి. యూనివర్శిటీ తిరుపతి వారిపేర తీసుకున్న డిమాండ్ డ్రాఫ్టు ద్వారా లేక ఆంధ్రా బ్యాంక్ లిమిటెడ్ చలానాద్వారా గాని చెల్లించి రిజిస్ట్రార్ వారి కార్యాలయము నుండి కార్యాలయము పనిచేయు ఏ దినమునైనా పనిచేయు గంటలలో పొందవచ్చును.

టెండర్లు, రిజిస్ట్రార్, ఎస్. వి. యూనివర్శిటీ వారికి 28-6-77 తేదీ సా॥ గం॥ 4-00లకు వాటికి లేదా అలా పొగాని చేరువట్లు పంపాలి.

తిరిగి అదే రోజు సా॥ గం. 4-05 లకు తెరువబడును.

టెండర్లు పొందుటలో జరిగే పోస్టులు జాప్యములకు యూనివర్శిటి బాధ్యత వహించదు.

ఏ కారణము చూపకుండానే ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను తిరస్కరించు అధికారము రిజిస్ట్రార్ రిజర్వు చేసికొనివున్నారు.

(సం) యం. జె. కేశవమూర్తి,
రిజిస్ట్రార్.

ఆత్యయిక పరిస్థితి అంతమైనా చిత్రహింసా కాండ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

వరంగల్లు, జూన్ 4— ఆత్యవసర పరిస్థితి తొలగించిన రెండు వారాల తరువాత మాడా పరంగల్లు పోలీసుల హింసాకాండ ఇంకా విర్యమ్మంగానే కొనసాగుతున్నదని వరంగల్లు తాలూకా పైడిపల్లికి చెందిన శ్రీ కమునూరి పాపయ్య అనే భవం తెలియచేస్తున్నది.

రిక్షా తొక్కుకుంటూ జీవయాత్రగా జీవిస్తున్న శ్రీ కమునూరి పాపయ్య హనుమకొండ పోలీస్ స్టేషనులో గత నెల 18 నుండి 28 వ తేదీ వరకు తనను అన్యాయంగా చట్టవిరుద్ధంగా చిత్రహింసలకు గురి చేసిన సంఘటన వివరాలను "ఆంధ్రజ్యోతి" ప్రతినిధికి వివరించాడు.

వరంగల్లు తాలూకా మొగిలిచర్ల శివారు రెడ్డిపాలెంలో తాను తన అత్తవారి ఇంట వున్నప్పుడు గత నెల 18వ తేదీ మధ్యాహ్నం ఆత్మకూరు పోలీసుసబ్ ఇన్స్పెక్టరు శ్రీ రంజన్‌సింగ్ హవన్‌పర్తి సబ్ ఇన్స్పెక్టరు శ్రీ పోరాజు మరొక కానిస్టేబుల్ అలోరిక్షాలో రెడ్డిపాలెంలోని తన అత్తవారింటికి వచ్చారని, కానిస్టేబుల్ తనను చూపుతూ "వీడేపాపిగాడు వార్" అనడంతో వారు తనను నానా చిత్రహింసలకు గురి చేశారని, రెడ్డిపాలెం గ్రామానికి చెందిన అనేకులు ఈ సంఘటనను ప్రత్యక్షంగా చూశారని కూడా శ్రీ పాపయ్య తెలిపాడు.

తరువాత రెండు చేతులకు బేడీలను బిగించి, అలోరిక్షా తొట్టిలో పడివేసి ఇనుప గొలుసును ఇనుప కడ్డీకి కట్టివేసి రెడ్డిపాలెంలోని దున్నిన చెరకులోకి తీసుకు వెళ్ళి "మీ అన్న వారి గాడు ఎక్కడున్నాడో మీ అన్నను మాకు చూపిస్తే కన్ను ఎరిలిపెడతామురా" అని అంటూ అముగ్గురు విపరీతంగా కొట్టారని శ్రీ పాపయ్య తెలియచేశాడు.

అక్కడకు మైదూరానవున్న గొర్రెకుంట గ్రామం బయటగల మామిడితోటలోకి తీసుకు వెళ్ళిన కానిస్టేబుల్ బూతులు తిడుతూ లాఠీతో ఇష్టంవచ్చినట్లు బాదాడని శ్రీ పాపయ్య చెప్పడంపాడు.

"మీ అన్న అత్త ఇలుచూసితే నిన్ను వదిలిపెడతారా" అనగా తాను వారితోపాటు అదే అలోరిక్షాలో గొర్రెకుంట గ్రామంలోకి వెళ్ళి తన అన్న అత్తగారి ఇల్లుచూపానని, పోలీసులు చూస్తుండిగానే తన అన్న పాపయ్య అత్తగారి ఇంటి నుంచి బయటకు వచ్చి శరవేగంతో పరుగెత్తుతూ పారిపోయాడని శ్రీ పాపయ్య వివరించాడు.

అక్కడి నుంచి తనను అదే అలోరిక్షాలో హనుమకొండ పోలీస్ హెడ్ క్వార్టర్స్‌కు తీసుకువచ్చి పోలీస్ క్లబ్ కిటికీ చువ్వలకు తన చేతులకు వేసిన బేడీల గొలుసుతో కట్టి వేశారని, అప్పటికి సాయంత్రం నాలుగు గంటల సమయం అయినదని శ్రీ పాపయ్య తెలిపాడు.

పోలీసు క్లబ్ నుంచి బయటకు తీసుకు వచ్చి లారీలో కానిస్టేబుల్ హవన్‌పర్తి పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్ళారని. స్టేషను అవరణలో చెట్టుకు బేడీలు వేసి వున్న తనను కట్టివేసి కాళ్ళకుకూడా బేడీలు వేశారని శ్రీ పాపయ్య తెలియజేశాడు.

14వ తేదీ ఉదయం పదిగంటల సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ వీరారెడ్డి హవన్‌పర్తి పోలీస్ స్టేషనుకు వచ్చాడని, తనచెల్లెలు అన్నమ్మ, భార్య పాపమ్మ, తమ్ముడు ప్రభాకరి సర్టిఫికేట్లు తీసుకొని పోలీస్ స్టేషనుకు రాగా తెలయ్య అనే కానిస్టేబుల్ తన చెల్లెలను బూతులు తిట్టాడని అనుకు అన్నాడు.

మధ్యాహ్నం చెట్టుకు కట్టివున్న తన చేతులకు, కాళ్ళకువున్న బేడీలను తీసివేసి పోలీసు స్టేషన్‌లోకి తీసుకువెళ్ళి గదిలో నేల మీద బోర్లపడుకోపెట్టి నుదికొండ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వీరారెడ్డి సమక్షంలో సబ్ ఇన్‌స్పెక్టరు. శ్రీ బోరాజులోపాటు మరి ఇద్దరు కానిస్టేబుల్సు ఒకరి తరువాతఒకరు తన పాదాలమీద బూటుతో తొక్కారని. లాఠీతో కొట్టారని. 14నుంచి 28వ తేదీవరకు అనేక రకాలుగా చిత్రహింసలకు గురిచేశారని శ్రీ పాపయ్య వివరించాడు,

తనను హవన్‌పర్తి పోలీస్ స్టేషన్‌లో రెండు వారాలపాటుచిత్రహింసలకు గురిచేసిన తరువాత 27వ తేదీన జిల్లా పోలీసు ఉన్నతాధికారులలో ఒకరైన శ్రీ భాస్కర రెడ్డి హవన్‌పర్తి పోలీస్ స్టేషనుకు వచ్చాడని, ఆయన రాగానే పెద్ద అధికారి అయిన కనీసం తనకు వ్యాయం చేకూర్చుకాడనే ఆశతో ఆయనతో తన గోడు చెప్పుకున్నా ప్రయోజనం లేకపోయిందని శ్రీ పాపయ్య చెప్పడంపాడు.

28వ తేదీ రాత్రి దాదాపు ఎనిమిదిగంటల సమయంలో దాదాపు స్టేషన్‌లో విడుదల చేశారని శ్రీ పాపయ్య వివరించాడు.

తను కాయకష్టంచేసి జీవించే రిక్షా కార్మికుడనని. తన మీద ఎటువంటి పోలీసు కేసులు, అభియోగాలు లేవని. తన అన్న సారయ్యమీద పోలీసులు మోపిన అభియోగాలతో తనకు ఎటువంటి సంబంధం లేదని, అన్యాయంగా తనను బేడీలు వేసి తీసుకు వెళ్ళడం జరిగినందువల్ల. హవన్‌పర్తి పోలీస్ స్టేషన్‌లో ఆరురోజులపాటు పుండ్లపండ్లతన ఎడుపుపుండుకలిసిపోయినదని, కాళ్ళకు తన వ్యగ్రామం పైడిపల్లిలో, అత్తగారి ఊరు రెడ్డిపాలెంలో తలెత్తుకు తిరగలేనని. ఈ గ్రామాలలోవుండే పోలీసులు తిరిగి తనను చిత్రహింసలకు గురిచేస్తారనే భయంవున్నదని, తనకు భద్రత లేనందున వున్న రెండు గేదెలను అమ్ముకొని మరేదైనా ఉపాధికిపోయి కష్టంచేసుకొని బ్రతుకుతానని శ్రీ పాపయ్య విషాదవదనంతో చెప్పాడు.

శ్రీ పాపయ్య భార్య శ్రీమతి పాప 28వ తేదీన తన భర్త హవన్‌పర్తి పోలీసు స్టేషన్‌లో దాదాపు ఎడం రోజులుగా అన్యాయంగా పోలీసుల చిత్రహింసలకు గురవుతున్నాడని. తన భర్తను విడుదలచేయవలసి కోరుతూ వరంగల్లు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కపిల్‌కుమార్‌కు జిల్లా కలెక్టర్ శ్రీ వ్యాసజీత్‌కు పరిస్థితి పెడకోవడంవల్ల శ్రీ పాపయ్య అదే రోజున విడుదలచేశారని తెలుస్తున్నది

పచ్చే 6న ముఖ్యమంత్రి విజయవాడ రాక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జూన్ 4— ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఈ నెల ఆరవ తేదీన ఇక్కడకు వస్తున్నారు. రాజమండ్రి నుంచి రాత్రి ఎనిమిది గంటలకు వచ్చి పోలీస్ కంట్రోల్‌రూమ్‌కు. ట్రాఫిక్ పోస్టులకు ప్రారంభోత్సవం చేస్తారు.

పెంటనే రైలులో బయలుదేరి వెల్లూడు వెళతారు. ఎనిమిదవ తేదీన తిరిగి విజయవాడ వస్తారు. స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారు.

చీరాలలో గుర్తు తెలియని శవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చీరాల, జూన్ 4— స్థానిక పోలీసులు 40 ఏళ్ళ వయస్సుగల గుర్తు తెలియని పురుష శవం ఇటీవల పడపుంది.

పర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎ. ఆర్. జె. రెడ్డి పర్యవేక్షణలో సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎ. రాజ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. శవాన్ని శవ పరీక్షకు ప్రభుత్వ ఆసుపత్రికి పంపారు.

శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటీ, తిరుపతి

టెండరు నోటీసు

శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటీ ఆవరణలో దిగువ తెలియపరచబడిన పని చేయుటకొరకు అనుభవముగల సివిల్ కంట్రాక్టర్ల నుండి డూప్లికేటులో సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

పనియొక్క పేరు	ఎస్టిమేటు మొత్తము	టెండరు డాక్యుమెంట్లఅరీదు(వాపసు ఇవ్వబడినది)	చెల్లించవలసిన సివిల్ టెండరు డిపాజిట్	పని పూర్తి చేయు కాలము
రెడ్డిపాలెం అల్వార్ భవన నిర్మాణము	రు. 6,47,500/-	రు. 30/-	రు. 9,713/-	10 నెలలు

టెండరు పెడ్యూలు మరియు ఇతర వివరములు కొరకు రు 30/-లకు రిజిస్ట్రార్, ఎస్.వి యూనివర్శిటీ తిరుపతి వారిపేర తీసుకున్న డిమాండు డ్రాఫ్టు ద్వారా లేక ఆంధ్రా బ్యాంకు లిమిటెడ్ చలాను ద్వారా గాని చెల్లించి, రిజిస్ట్రార్ వారి కార్యాలయము నుండి కార్యాలయము పనిచేయు ఏ దినమునైనా పని గంటలలో పొందవచ్చును.

టెండరు రిజిస్ట్రార్, ఎస్ వి.యూనివర్శిటీ వారికి 27-6-1977 తేదీ సా॥గం 4-00 వాటికి లేదా అలా పొగాని చేరునట్లు పంపాలి.

తిరిగి అదే రోజు సా॥గం 4-05 లకు తెరువబడును.

టెండర్లు పొందుటలో జరిగే పోస్టులు జాప్యములకు యూనివర్శిటి బాధ్యత వహించదు

ఏ కారణము చూపకుండానే ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను తిరస్కరించు అధికారము రిజిస్ట్రార్ రిజర్వు చేసికొనివున్నారు

(సం) యం. జె. కేశవమూర్తి,
రిజిస్ట్రార్

విశాఖకు అంచనాల సంఘం సభ్యులు రాక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, జూన్ 4 — రాష్ట్రప్రభుత్వానికి చెందిన అంచనాల సంఘసభ్యులు మొన్న ఉదయం ఇక్కడకు వచ్చి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు చెందిన కార్యాలయాలను సందర్శించారు.

అంచనాల సంఘ చైర్మన్ శ్రీ కాజ రామనాథం. మరి 20 మంది శాసనసభ్యులతో కూడిన సభ్యులు మొన్న ఉదయం ఆంధ్రప్రదేశ్ మత్స్య పారిశ్రామిక కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మాణంలోవున్న శీతల గిడ్డంగులను చూశారు.

అనంతరం ఆ బృందం సింహాచలం వెళ్ళి శ్రీ వరాహ లక్ష్మీనారాయణ స్వామికి అర్చనలు జరిపారు.

పలాసలో నిరాహార దీక్ష విరమణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పలాస, జూన్ 4— ఇక్కడ నుంచి జీడిపిక్కలు, మిడిసరకు ఇతరరాష్ట్రాలకు ఎగుమతికి విరోధించి 12 వేల మంది కార్మికులకు జీవనోపాధిని కల్పించవలసినవి కోరుతూ కార్మికవర్గం తరపున అమరణ నిరాహారదీక్షను కొనసాగిస్తున్న శ్రీ ఇప్పిలి సింహాచలం ఇటీవలకార్మికులు, ఫ్యాక్టరీల యాజమాన్యం మధ్య జరిగిన ఒప్పందంతో విరమించుకున్నారు.

సుమారు 60 ఫ్యాక్టరీల యజమానులు ప్రస్తుతంవున్న జీడి పిక్కలను ఇక్కడే తయారుచేయడానికి, లేదా బస్తాకు ఎనిమిది రూపాయలను కార్మిక సంఘానికి ఇవ్వడానికి అంగీకరించారు.

కోదాడలో అయిదు ఇళ్ళు దగ్ధం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నల్గొండ, జూన్ 4— మొన్న నల్గొండ జిల్లా కోదాడలో అయిదు గుడిసెలు అగ్ని ప్రమాదంలో కాలిపోయాయి.

దగ్గరలో వున్న పరిగడ్డి వాములు కూడా విపరీతంగా అంటుకున్నది.

రాత్యాంగం 42వ సవరణ నల్లాన్ని ఎంత త్వరగా రద్దు చేస్తే, దేశానికి అంత శ్రేయస్కరమని ప్రముఖ న్యాయశాస్త్రవేత్త శ్రీ ఎన్. పాల్కీవాలా పెర్కొన్నట్లు బెంగుళూరు వార్త.

విద్యార్థిపై విశాఖ పోలీసుల హింసాకాండ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, జూన్ 4— విశాఖ జిల్లా జనతాపార్టీ కన్వీనరు శ్రీ ఎన్. ఎస్. ఎన్. రెడ్డి ఈ కింది విధంగా తెలియ చేశారు:

"విశాఖపట్నంలోని వి. వి. కె జూనియర్ కాలేజీలో ఇంటర్‌మీడియెట్ విద్యార్థి కర్రి భవాని శంకర్ అత్యయిక స్థితి కాలంలో సత్యాగ్రహం చేసి నెల రోజులు జైలు శిక్షను అనుభవించి విడుదలయాడు.

విడుదలైన కొద్దిరోజులకే పోలీసువారు అర్. ఎస్. ఎస్. కార్యకర్త అని ఎదహా రేండ్ల భవాని శంకర్‌ను అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌లో బంధించారు. అజ్ఞాతవాసంలో వున్న వ్యక్తులు ఎక్కడ వున్నారో తెలపమని, కరవ్రాలను పంచుతున్న వారి ఇళ్ళను చూపమని అడిగారు.

అలా చూపనందుకు మొదటి రోజున విశాఖపట్నం వైజల్ ట్రాంచి ఇన్‌స్పెక్టరు లాఠీతో కాళ్ళమీద కొట్టడం వలన కాళ్ళు వాచిపోయి అతని రక్తం గూడు కట్టినది.

మరల రెండవ రోజున జీపుమీద తీసుకువెళ్ళి ఊరంతా తిప్పి అరెస్టువారెంటు గల ఆర్. ఎస్. ఎస్. జనసంఘం కార్యకర్తలు అచూకీని చెప్పమన్నారు. అలా చెప్పనందున వీపుమీద బెత్తంతో విరిగేంగా కొట్టారు. వీపు అంతా తట్లు తేరి మళ్ళలు ఏడినాయి.

మూడవరోజున మరల లాఠీతో కొట్టి కాళ్ళతో తన్ని, చెంపలమీద కొట్టి విపరీతంగా చిత్రహింసలకు చేశారు.

నాలుగవరోజున అతనిని హైదరాబాదు జైలుకు డిటెన్యూగా పంపారు. అక్కడి నాలుగు నెలలు వుంచిన తరువాత విశాఖ సెంట్రల్ జైలుకు తీసుకొనివచ్చి ఇక్కడి నుమారు పది నెలలపాటు వుంచారు.

ఇన్ని చిత్రహింసలు చేసినప్పటికి ఈ బాలుడు తనను విడుదల చేయమని ఎటువంటి హామీపత్రాన్ని ప్రభుత్వానికి వ్రాసి ఇవ్వలేదు.

తల్లికి జబ్బుగా వున్నదని. చూడడానికి అనుమతింపమని కోరినప్పటికి. ఇంటర్ మీడియేట్ పరీక్షలను వ్రాయడానికి పోలీస్ పరికాట్టుతో అనుమతింపమని కోరినప్పటికి 14నెలల జైలు జీవితంలో ఒక్కరోజున కూడా పెరోల్ ఇవ్వలేదు.

ఈ బాలుని నేంద్రంలో జనతా పార్టీ వచ్చినపిదప మాత్రమే మార్చిలో విడుదల చేశారు.

ఈ చిన్నారి పసిబాలుని చిత్రహింసలకు పెట్టిన పోలీసు అధికారులపై దర్యాప్తు జరిపింది తగు చర్య తీసికొనవలెనని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ చరణ్ సింగ్‌కు ఈ వివరాలను పంపడం జరిగింది."

వేతన సమస్యపై విశాఖ రేవు కార్మికులచే సమ్మె నోటీసు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, జూన్ 4— అఖిలభారత రేవు కార్మికుల సమాఖ్య అదేశానుసారం విశాఖపట్నం రేవు కార్మికుల సంఘం పోర్ట్ ట్రస్టు అధికారులకు విన్న 14 రోజుల సమ్మె నోటీసును ఇచ్చింది.

దేశంలోని వివిధ రేవులలోపనిచేస్తున్న రెండు లక్షలమంది కార్మికులకు వేతనాల సవరణ సాధించడం కోసం విశాఖ రేవు కార్మికులకు సంబంధించిన 34 స్థానిక సమస్యల సాధన కోసం సమ్మె చేయనున్నట్లు నోటీసులో పేర్కొన్నారు. ఈ విషయాన్ని విశాఖపట్నం రేవు కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి. అఖిలభారత రేవు కార్మికుల సమాఖ్య కోశాధికారి శ్రీ ధర్మారావు విన్న ప్రకటించారు.

1975 జనవరిలో జరిగిన సమ్మె వారి స్వీకారం సందర్భంగా రేవు కార్మికులకు 50 రూపాయల తాత్కాలికభృతి మంజూరు చేయడానికి అప్పటి నౌకా, రవాణా శాఖ మంత్రి అంగీకరించారని శ్రీలోకర్ అధ్యక్షతనగల కమిటి పరిశీలించిన రేవు కార్మికుల వేతన వ్యవస్థను సవరించవలసిన హామీఇచ్చారని శ్రీ ధర్మారావు చెప్పారు.

ఆ కమిటి వేతనాల విషయంలో రేవు కార్మికుల సమాఖ్యతో సంప్రతింపులు జరుపుతుందని అప్పటి మంత్రి హామీ ఇచ్చినట్లు కూడా ఆయన చెప్పారు.

1977 జనవరిలో కమిటి తన నివేదికను సమర్పించిందని ఆయన తెలుపుతూ మంత్రి హామీ మేరకు 1974 జనవరి మొదటి తేదీ నుంచి వేతన వ్యవస్థను సవరించాలని సమాఖ్య కోరుతున్నదని ఆయన అన్నారు.

కేంద్ర మంత్రిత్వ శాఖకు సమర్పించిన వివిధ విభాగాలలోని అంశాలతోపాటు విశాఖ రేవు కార్మిక సంఘం ఈ క్రింది అంశాలనుకూడా కోరుతున్నట్లు శ్రీ ధర్మారావు తెలియజేశారు.

గత రెండు ఆర్థిక సంవత్సరాలకు పదిశాతం చొప్పున బోనస్ చెల్లించాలి. నిర్బంధ డిపాజిట్ పథకంక్రింద ఉద్యోగి శాతాలో సమఆయిన మొత్తానికి సమానమైన డబ్బును తిరిగి చెల్లించనవసరంలేని అడ్వాన్సుగా ఇవ్వాలి. ఈ సొమ్మును ఉద్యోగికి చివరిగా తిరిగి ఇచ్చే మొత్తంలో జమగించుకోవాలి.

గత ఏడాది బోనస్ తిరస్కరించబడిన విశాఖపట్నంలోని భారత అపార సంస్థ ఉద్యోగులకు తమసంఘం సుదీర్ఘ ఇస్తుందని కూడా శ్రీ ధర్మారావు ప్రకటించారు.

హుజూరాబాద్ లయన్స్ క్లబ్‌కు కార్యవర్గం ఎన్నిక

హుజూరాబాద్, జూన్ 4— స్థానిక లయన్స్ క్లబ్ సభ్యులు క్లబ్ తాత్కాలిక అధ్యక్షులు శ్రీ వి. లక్ష్మీకాంతరావు అధ్యక్షతన ఇటీవల సమావేశమై ఈ కింది మూడు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు:

అధ్యక్షుడు: డాక్టరు పి. మోహన్‌రెడ్డి. ఉపాధ్యక్షులు: సర్వశ్రీ జి. జూపారెడ్డి. డాక్టరు సత్యనారాయణరావు. కె. ఎం. కృష్ణారెడ్డి. కార్యదర్శి: జె. ఉదుమలరెడ్డి. సంయుక్త కార్యదర్శి: శ్రీ ఎన్. కృష్ణమూర్తి. కోశాధికారి: శ్రీ పవాడి. లింగారెడ్డి. లయన్ టేమర్: శ్రీ కె. రామచంద్రారెడ్డి. ట్విస్టర్: శ్రీ కె. మధుసూదన్ రెడ్డి.

విశాఖ రేవు నుంచి 7.53 లక్షల టన్నుల కాకిరాయి ఎగుమతి

విశాఖపట్నం, జూన్ 4—విశాఖపట్నం పోర్టర్ హార్బర్ నుంచి కడచిన నెలలో జపాన్‌కు 7.53 లక్షల టన్నుల కాకిరాయి ఎగుమతి చేయడం జరిగింది. ఒక్కనెలలో ఇంత పెద్ద మొత్తంలో కాకిరాయి ఎగుమతి మొన్నెన్నడూ జరగలేదు.

ఇంతకుముందు బైలాదిల్లా కాకిరాయిని విశాఖపట్నం రేవు ద్వారా జపాన్‌కు గత ఏప్రిల్‌లో 6.75 లక్షల టన్నుల ఎగుమతి చేసి రికార్డు నెలకొల్పారు.

నూరు కోట్ల రూపాయల పెట్టుబడితో నిర్మించిన ఈ పోర్టర్ హార్బర్ కడచిన జూలై నుంచి పనిచేస్తున్నది. అప్పటి నుంచి ఇప్పటివరకు ఈ పోర్టర్ హార్బర్ నుంచి 43.5 లక్షల టన్నుల కాకిరాయి ఎగుమతి జరిగింది.

కొయ్యూరు సమితిలో సగ్గుబియ్యం పరిశ్రమ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, జూన్ 4 — 15 వేల రూపాయల మూలధనంతో గిరిజన ప్రాంతమయిన కొయ్యూరు పంచాయతీ సమితిలో ఒక సగ్గుబియ్యం పరిశ్రమను నెలకొల్పనున్నట్టు గిరిజనాభివృద్ధి ఏజెన్సీ ప్రాజెక్టు ఆఫీసరు శ్రీ టి. గోపాలరావు కొయ్యూరు సమితి సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

50 వేల రూపాయల వ్యయంతో నాలుగు మైనర్ జిరిగేషన్ పథకాలను సమితిలో ప్రారంభించనున్నట్టు. అదికాక పాఠాల. రామవరప్రాలెం. గిన్నెర్తి గ్రామాలలో మూడు ఆశ్రమ పాఠశాలలను కూడా నెలకొల్పనున్నట్టు ఆయన తెలియజేశారు.

బ్లాక్ డెవలప్‌మెంటు అధికారి శ్రీ ఎస్. రాంశింగ్ సమితిలో నిర్వహించబోయే కార్యక్రమాలను వివరించారు

నిత్యధరలు

ఎండి, బంగారం ధరలు

బొంబాయి, జూన్ 4—

బంగారం	674.00
వెండి	1,146.00

ధాన్యం—బియ్యం

విజయవాడ, జూన్ 4—

అక్కుపట్ట	ధాన్యం క్వింటాలు	88.00
మసూరి	"	102.00
మసూరి	బియ్యం	182.00
అక్కుపట్ట	"	165.00

అపరాలు

విజయవాడ, జూన్ 4—

పండుశనగ	క్వింటాలు	295.00
మినుములు		280.00
పెసలు		215.00
పెసరపప్పు		170.00

మిర్చి

విజయవాడ	1వ రకం	725.00
	రెండవ రకం	650.00
గుంటూరు	ఒకటవ రకం	735.00
	2వ రకం	660.00

ధనియాలు

విజయవాడ	675.00
గుంటూరు	662.00

పెరుసెనగ నూనె

విజయవాడ, జూన్ 4—

విజయవాడ	950.00
పందాల	925.00
ఆదోని	932.00

బెల్లం

అడవిపల్లిగూడెం	ఒకటవ రకం	140.00
	రెండవ రకం	120.00
	మూడవరకం	105.00

కొబ్బరికాయలు

	కొత్తవి	పాతవి
విజయవాడ	700.00	850.00

రాష్ట్రంలో నివేశన స్థలాల సేకరణకు 5 కోట్లు రూపాయలు

బడ్జెటులో కేటాయించనున్నట్టు ఆర్థికమంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గిద్దలూరు, జూన్ 4— ఈ సంవత్సరం బడ్జెట్‌లో 5 కోట్ల రూపాయలు నివేశన స్థలాల సేకరణకు కేటాయించనున్నట్టు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీ పి. రంగారెడ్డి ఇక్కడి గిద్దలూరులో జరిగిన సభలో వెల్లడించారు.

గత రెండు సంవత్సరాల వ్యవధిలో ఎడు లక్షల నివేశన స్థల పట్టాలను పంచి పెట్టడం జరిగిందని. అంతకు ముందు రెండు లక్షల నివేశన స్థల పట్టాలను జారీ చేయడం జరిగిందని ఇదేకాకుండా ఎనిమిది లక్షల నివేశన స్థల పట్టాలను రాష్ట్రవ్యాప్తంగా జారీ చేయనున్నట్టు ఆయన పేర్కొన్నారు.

ప్రకాశంజిల్లాలో నివేశనస్థలాలను సేకరించుటకుగాను 19 లక్షల రూపాయలు గత సంవత్సరం వ్యయపరచినట్టు అదికాక ఇంకా 49 లక్షల రూపాయలు వ్యయపరచనున్నట్టు ఆయన తెలియచేశారు.

కుం. మన నివేశనం చూపుచుండా 3500 రూపాయలలోపు ఆదాయం వుంటూ గృహనిర్మాణానికి ఆర్థికసహాయం పొందని ప్రతి కుటుంబానికి నివేశనస్థలాలను రాష్ట్రప్రభుత్వం మంజూరు చేయగలదని అందువల్ల బీదలు గృహనిర్మాణాన్ని చేపట్టుటకు ముందుకు రావాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

నివేశన స్థల పట్టాలు మంజూరు చేసిన ఒక్కొక్కరికి 200 రూపాయలు ఉచితంగా ప్రభుత్వం ఇస్తుందని. అందుకోసం ప్రతి తల్లాకు లక్ష రూపాయలు మంజూరు చేయడం జరిగిందని ఆయన వెల్లడించారు.

అయ గ్రామాలకు చెందిన 317 మందికి నివేశన స్థల పట్టాలను మంత్రి అందచేశారు.

సభకు డి ఆర్.ఓ. శ్రీ టి. నారాయణ అధ్యక్షతవహించారు. ఆర్. డి. ఓ. శ్రీ ఎం.ఎ. అజీజ్ స్వాగతం చెప్పారు. తాసిల్దారు శ్రీ వి. సత్యనారాయణ వందన సమర్పణ చేశారు.

కొమరోలులో మంత్రి 83 నివేశన స్థల పట్టాలను అందచేశారు.

మార్కాపురంలో చైర్మన్ శ్రీ టి. ఆంజనేయరెడ్డి మంత్రికి స్వాగతం చెప్పారు.

పేదల సమస్యలు పరిష్కరించాలి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, జూన్ 4— అఖిలభారత రేవు కార్మికుల సమాఖ్య అదేశానుసారం విశాఖపట్నం రేవు కార్మికుల సంఘం పోర్ట్ ట్రస్టు అధికారులకు విన్న 14 రోజుల సమ్మె నోటీసును ఇచ్చింది.

దేశంలోని వివిధ రేవులలోపనిచేస్తున్న రెండు లక్షలమంది కార్మికులకు వేతనాల సవరణ సాధించడం కోసం విశాఖ రేవు కార్మికులకు సంబంధించిన 34 స్థానిక సమస్యల సాధన కోసం సమ్మె చేయనున్నట్టు నోటీసులో పేర్కొన్నారు. ఈ విషయాన్ని విశాఖపట్నం రేవు కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి. అఖిలభారత రేవు కార్మికుల సమాఖ్య కోశాధికారి శ్రీ ధర్మారావు విన్న ప్రకటించారు.

ఉబ్బస నివారిణి హైదరాబాద్ చేసమందు

సర్వ ఉబ్బస రోగులకు 7-6-77 ఉదయం 6-30 గంటల నుండి 8-6-77 సాయంకాలము 8 గంటల వరకు క్రింద కనపరచిన పెంటర్ల యందు వ్యక్తిగతకార్తి ప్రవేశ దినములందు హైదరాబాదు చేస మందు ప్రతి సంవత్సరము ప్రకారం ఇవ్వబడును.

ఉబ్బసము, ఆస్త్మా ఇన్సోఫిలియా బ్రాంకియల్ ఆస్మా తుమ్ముల మరియు అన్ని రకముల ఆస్త్మా ఈ మందు క్రమ్మంగుగా పనిచేయును. కావలసినవారు వా అన్ పైంటులను కలసి మందు పుచ్చుకొనవచ్చును.

చేసమందు జరీదు రూ. 12.00 ఆదనపు మందు దీర్ఘవ్యాధిగ్రస్తులకు మరియు ఎక్కువ బాధపడువారు మాత్రం తీసుకొనవలెను. ఆదనపు మందు జరీదు రూ. 12.00.

మందు ఇవ్వబడు స్థలములు :—

1. విశాఖపట్టణము—హోటల్ ఆనంద్, జగదంబ థియేటర్,
2. కాకినాడ—ద్వారకా అండ్‌హోం, మెయిన్‌రోడ్డు—రాజారావు మహేంద్రరావు వీధి.
3. అమలాపురం—రాజా డీలక్స్ లాడ్జి, బస్సుస్టాండు ఎదుట.
4. రాజమండ్రి—శాంతివిలాస్, మెయిన్‌రోడ్డు—రాజమండ్రి,
5. నర్సాపురం—శ్రీ దుర్గా లాడ్జి, బస్సుస్టాండు ఎదుట.
6. తాడేపల్లిగూడెం—శాంతివిలాస్, రైల్వేస్టేషన్ ఎదుట.
7. గుడివాడ—హోటల్ మంజులా—బస్సుస్టాండు ఎదుట.
8. మచిలీపట్టణం—అప్సరా లాడ్జి, బస్సుస్టాండు ఎదుట.
9. భీమవరం—తిరుమల గెస్టు హౌస్, బస్సుస్టాండు ఎదుట.
10. గుంటూరు—న్యూశాంతివిలాస్, నాక్ సినిమా ఎదుట రైల్వే స్టేషన్ రోడ్డు. ఫోన్ నెం. 21886.
11. విజయవాడ—హోటల్ నవయుగ, ఆర్.టి.సి. బస్సుస్టాండు ఎదుట, ఫోన్ నెం. 77677.
12. తెనాలి—న్యూసెంట్రల్ కేఫ్ పైన నవీన లాడ్జి, బస్సుస్టాండు, మార్కెట్ పేట—తెనాలి. ఫోన్ నెం. 485
13. నరసరావుపేట—వెంకటేశ్వరలాడ్జి, తాలూకా ఆఫీసు ఎదుట.
14. మాచర్ల—అశోకా లాడ్జి రైల్వే స్టేషన్ ఎదుట.
15. ఒంగోలు—హోటల్ అజితాస్, రత్నమహాలు ఎదుట, సంతపేట, ఫోన్ నెం. 771
16. చీరాల—శంకర్ లాడ్జి, రైల్వే స్టేషన్ రో

హలో! పండలు మెండుగా వున్నాయి!
జంటగా ఊటీ వెళ్లి హాయిగా...కుష్టిగా...
జాలిగా...సరదాగా ఉండాలంటే.....

మహేష్ ఎంటర్‌ప్రైజెస్
జయచిత్ర నటించిన.....
ప్రేమించి పెళ్ళిచేసుకో

జూన్ కె.మహేంద్ర దర్శకత్వం వేదాంతం రాఘవయ్య ✦ జగపతిరిలీజ్

అందరిని అలరించే సినీ వార పత్రిక జ్యోతిచిత్ర వారంవారం చదవండి

మీరు మీ మార్కెటింగ్, కొలం చూడుచుంది,
కాని ఛాంపియన్ బనియన్‌ల
కొన్నారా చూడు!
తయారీదారులు:
ఛాంపియన్ నిట్టింగ్ కంపెనీ
తిరుపూరు – 638 602 (తమిళనాడు)
ఆంధ్రప్రదేశ్‌కు డీలర్లు:
ప్రభాకర సెల్స్ సైన్స్,
పత్రిక 133 విజయవాడ-1
CHAMPION
నటరత్న చేబ్రోల్, చిత్తూరు.
(చిత్తూరు జిల్లాకు మాత్రమే)
ARUNA

నెమ్మదా : మీరు శీఘ్రంగా కదలండి
బంగేనన్ స్పోర్ట్స్ ఫైనాన్స్ డిపాజిట్ ప్లాను
క్రింద అన్ని పెట్టుబడులపై 15% నుంచి
18% వడ్డీ చెల్లించగలము. కనీసం రు 1000
& 500/- వంతునన్ని రెట్లయినా చెల్లించగలం
For full particulars please contact:
SUGESAN FINANCE INVESTMENT
5-9-250-257, ABID ROAD, HYDERABAD - 500 001. PHONE: 220501. GRAMS: SUGESANS
HEAD OFFICE: 22, NORTH BEACH ROAD, MADRAS - 600 001.
PHONES: 22495/22466/22467. TELEX: 041/480. GRAMS: SUGESANS.
BRANCH: MARSHALL HOUSE, 8TH FLOOR ROOM NOS. 861 to 865, 25, STRAND ROAD, (33/1, NETAJI SUBASH ROAD) CALCUTTA - 700 001. GRAMS: SUGCLEARCO.
BRANCH: UNITY HOUSE, OPP. GRAMMAR SCHOOL FLAT NO. 2-IInd FLOOR. GRAMS: SUGESANS
SUNDAY IS A WORKING DAY.
Kiran-S-1313

జూన్ 9 న వస్తున్నాడు
పచ్చినెత్తురుతో గీసే కత్తుల రత్నయ్య!!
S.D.లాల్ దర్శకత్వంలో తయారైన మోడరన్ థియేటర్స్ 102 వ చిత్రం!....
మొనగాళ్లకు మొనగాడు
భాయ్ ఎస్.ఎస్.లాల్
సిద్ధార్థ రిలీజ్ PHONE: 76403
DEVI

ఆకాలగోపాలాన్ని అలరించే అత్యుత్తమ చిత్రం!.....
A Picture for Both Children and Adults
సత్యజిత్ రే
అపరాజితుడు
అదవిరాముడు

తమిళనాడులో 25 వారాల రజితోత్సవం విజయవంతంగా జరుపుకొని ఆంధ్రదేశానికి అతి త్వరలో వస్తుంది!
జయప్రద...మురళీమోహన్
గుమ్మడి...అల్లురామలింగయ్య
పండరీబాయి.....నిర్మల
సినీ భారత్
NINI BHARATH
భక్తకన్నప్ప
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: A.C.త్రిలోకచందర్ M.A.
అన్నపూర్ణ విడుదల
ANNAPURNA

జూన్ 9 విడుదల! ఉదయం ఆటతో
ధర్మేంద్ర, జితేంద్ర అన్నదమ్ములుగా నటించిన చిత్రం!
న్యాయం... అందరికీ ఒక్కటే!
దెబ్బకు దెబ్బ! నెత్తురుకు నెత్తురు! చేతులకు చేతులు! ప్రాణానికి ప్రాణం! ఈరాజు నా తల్లి బదులు తల్లికావాలి! నా తల్లిగా మహాకాళిని పంపండి!
ధరమ్ వీర్
సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్
దర్శకత్వం: మన్‌మోహన్ దేశాయి
లారీస్ శ్రీకాంత్ ఈస్ట్‌మన్ కలర్

ఓలయ వాడ ప్రేక్షకులకు ముఖ్య గమనిక: విజయవాడ-ఉర్వశి 70 ఎం. ఎం. ఎ/సి లో ధరమ్‌వీర్ చిత్రం మొదటి 4 రోజులు ప్రతి రోజు 4 ఆటలు, 7 వ తేదీ నుండి ప్రతిరోజు మొదటి వారానికి టీకర్సు క్లాసుకు అడ్వాన్సు బుకింగు ఉదయం గం. 10-00 నుండి గం. 12-00 వరకు కలదు.

నూతన సినీ నటీనటులకు
మంచి అవకాశము
క్రొత్త తరహాలో నిర్మించబడు తెలుగు సాంఘిక చిత్రములో "హీరో", "విలన్" క్యారక్టరలకు మంచి పర్సనాలిటీ బాయిస్ కలిగియుండి 25 సంవత్సరములు లోపు వయస్సు కలిగియుండిన వారి నుండి మరియు ఇతర పురుష క్యారక్టరలకు దరఖాస్తులు కోరబడుచున్నవి.
ఇదే చిత్రములో 'హీరోయిన్' చైల్డ్ హీరోయిన్ క్యారక్టరులకు మంచి ముఖ వర్చస్సు వరలా మైన టాక్ కల్గియుండి, 25 సంవత్సరములు లోపు వయస్సు కల్గియుండిన వారినుంచి మరియు ఇతర స్త్రీ క్యారక్టరలకు దరఖాస్తులు కోరబడుచున్నవి.
దరఖాస్తుతో ఒక కాబ్డ్ సైజ్ ఫొటో తన వద్దకి 20-6-1977 లోపు అభిలాష కల్గిన వారు ఈ క్రింది అడ్రసుతో సంప్రదించండి.
బాక్స్ నెం. 1102,
C/O ఆంధ్రజ్యోతి, విజయవాడ-10.

డి.వి.యస్ ప్రొడక్షన్స్ వారి
జీవితనౌక
ఈస్ట్‌మన్ కలర్
అవమానం-మర్యాద అవమానం
సాక్షాత్తూ ఈశ్రీకృష్ణ పరమాత్ముని అవమానించటం చూశారు ఇది మహాపరాధం—
నిజమేనండి ఇంకా నయం నన్ను సత్యభామ ఆవరించివుంటే ఎడం-కావితో ఇంకా ఏ నష్టం జరిగేదో
దర్శకత్వం: కె.విశ్వనాథ్ B.Sc.
నిర్మాత: డి.వి.యస్.రాజు
సంగీతం: కె.వి.మహదేవన్

భువన
ఏజంట్లు కావలెను
భువన డిస్క్ నాగలి
భువన 20 అంగుళాల వెడల్పు 8 అంగుళాలు లోతు దున్నును. రేగడి భూమినికూడ ఇది దున్నడమేగాక కలుపు మొక్కలను సమూలముగ పెల్లగించును. మీ వ్యవసాయ పద్ధతులకు తగిన నాగలి.
డిపాజిట్లు కట్టుగల ఏజంట్లనుంచి దరఖాస్తులు కోరుతున్నాము
: వివరాలకు :
భువన ఎగ్రో – సర్వీస్ కార్పొరేషన్
43/A ఆలందూర్ రోడ్, మద్రాసు-600 015.
S R. Advt

జూన్ 18 విడుదల! ఉదయం ఆటతో
దాసరి నారాయణరావు
బాబ్ ఇ బాబ్ ఆర్ట్ పిక్చర్స్
ఓ మనిషీ! తిరిగి చూడు!!!
నిర్మాత: దిడ్డి త్రిపురారావు
సంగీతం: రమేష్ నాయుడు కెమెరా: కె.ఎస్.మణి
ఎడిటింగ్: కె.బాలు ✦ పూర్ణా రిలీజ్.....
NAVRANG